


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 6 ఫిబ్రవరి 2026 | 17 పేజీలు


### కాంగ్రెస్‌ను దెబ్బతీయాలని


# బిజెపి బీఆర్ఎస్ కుమ్మక్కై రాజకీయాలు



- పదేళ్లలో బిఆర్ఎస్, 12 ఏళ్లలో బిజెపి చేసింది ఏమిటో చెప్పాలి
- రెండేళ్లలో నేను చేసింది చెప్తాను
- నిరుద్యోగులకు 70,000 ఉద్యోగాలు భర్తీ చేసాం
- వరంగల్ కరీంనగర్ జంట నగరాల అభివృద్ధికి కృషి చేస్తా
- కాళేశ్వరం కేసీఆర్ కు ఏటీఎం గా మారింది
- పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులకు జాతీయ హోదా కల్పించని మోడీ
- ప్రధాని ఎందుకు సిబిఐ విచారణ చేపట్టడం లేదు
- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2లో

సూర్య చొప్పదండి



### జగిత్యాలలో ఎన్నికల ప్రచారం....

# అంతా గంధరగోళం

- స్వతంత్ర అభ్యర్థులకు ప్రచారం చేస్తున్న మాజీ మంత్రి
- కాంగ్రెస్ అభ్యర్థులకు ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యే
- అయోమయంలో కాంగ్రెస్ బిఆర్ఎస్ కార్యకర్తలు

సూర్య జగిత్యాల ప్రతినిధి

మున్సిపల్ ఎన్నికలు జగిత్యాల నియోజకవర్గంలో ఆసక్తిగా మారుతున్నాయి. ఎవరు ఏ పార్టీలో ఉన్నారో ఎవరు ఏ పార్టీ అభ్యర్థికి ప్రచారం చేసున్నారో తెలియని పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ మంత్రి జీవన్ రెడ్డికి పార్టీ అధిష్టానం జగిత్యాల పట్టణంలోని 50 వార్డులకు గాను 15 మాత్రమే కేటాయించింది. మిగతా 35 వార్డుల టికెట్లు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ కు ఇవ్వగా ఆ టికెట్లను ఎమ్మెల్యే తన అనుచర వర్గానికి కేటాయించారు. దీంతో ఆగ్రహంతో





రగిలిపోయిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీలో ఉన్నారు. అయితే ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ నేను బిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని ఇటీవల ప్రకటించడంతో ప్రజలు, ఇరు పార్టీల కార్యకర్తలు విస్మయానికి గురయ్యారు. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి స్వతంత్ర అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేస్తే బిఆర్ఎస్ ఎమ్మెల్యేనని ప్రకటించుకున్న డా. సంజయ్ కుమార్ కాంగ్రెస్ అభ్యర్థులకు (మిగతా 2లో)

# మున్సిపల్ ఛైర్మన్ పీఠాన్ని బీజేపీకి అప్పగించండి

- జమ్మికుంట రూపురేఖలు మార్చే బాధ్యత నాది....
- కేంద్ర మంత్రి బండి సంజయ్

2లో

సూర్య జమ్మికుంట



### కాంగ్రెస్ మోసాలకు

# మున్సిపల్ ఎన్నికతో బుద్ధి చెప్పాలి

- సిరిసిల్లలో ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి సర్కార్‌పై నిప్పులు చెరిగిన కేటీఆర్

సూర్య రాజన్న సిరిసిల్ల.

అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చి, ప్రజలను వంచిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ మున్సిపల్ ఎన్నికల్లోనే బుద్ధి చెప్పాలని స్థానిక ఎమ్మెల్యే, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు.సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం సిరిసిల్ల పట్టణంలోని జ్యోతి నగర్, బి వై నగర్ జండా చౌరస్తా, వెంకంపేట, కొత్త బస్టాండ్ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఆయన కార్నర్ మీటింగ్ నిర్వహించి ప్రసంగించారు. ఈ సందర్భంగా కేటీఆర్ ఆయా వార్డుల అభ్యర్థులను ప్రజలకు పరిచయం చేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం మాట్లాడుతూ ఇప్పుడు గనుక ఓటుతో హెచ్చరిక (మిగతా 2లో)





### డిసిసి అధ్యక్షుడి

# ఫోటో లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు

- సీఎం సభ వేళ కాంగ్రెస్‌లో ఫ్లెక్సీల రగడ

సూర్య కరీంనగర్

8లో



# కాంగ్రెస్‌ను దెబ్బతీయాలని బిజెపి బిఆర్ఎస్ కుమ్మక్కై రాజకీయాలు

**సూర్య చొప్పదండి**



కాంగ్రెస్ ను దెబ్బతీయాలని బిజెపి బిఆర్ఎస్ కుమ్మక్కై రాజకీయాలు చేస్తున్నాయని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ మేరకు కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అధ్యక్షతన ఏర్పాటుచేసిన ప్రజా పాలన ప్రగతి బాట బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ ఏర్పాటు చేస్తామని సోనియాగాంధీ మాట ఇచ్చి మాట తప్పకుండా తెలంగాణను ఇచ్చారని అన్నారు.పదేళ్లు అధికారాన్ని బిఆర్ఎస్ పార్టీకి కట్టబెట్టిన వేల కోట్లు సంపాదించుకున్నారు తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని అన్నారు. పదేళ్ల తర్వాత ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంటే ఇప్పుడు వాళ్లు విషం చుమ్ముతున్నారని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో పేదలకు ఇందిరమ్మ ఇళ్లను ఇచ్చామన్నారు. రైతులకు ఉచిత కరెంటు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందని తెలిపారు. రాజీవ్‌ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 10 లక్షల వరకు పేదలకు ఉచిత వైద్యాన్ని అందిస్తున్న ఘనత కాంగ్రెస్కు దక్కుతుందన్నారు. సన్న బియ్యం ఆర్టీసీలో మహిళలకు ఉచిత సౌకర్యాన్ని కల్పించామన్నారు. నిన్న ఢిల్లీ నుంచి వచ్చిన పెద్దమనిషి పాలమూ రుకు వచ్చారని బండి సంజయ్ కిషన్ రెడ్డి డీకే అరుణ సమావేశానికి హాజరయ్యారని పాలమూ రు రంగారెడ్డిలకు జాతీయ హోదా ఎందుకు కల్పించలేదని వాళ్ళు అడగలేదని అన్నారు.కాంగ్రెస్ కార్యకర్తలు మున్సిపల్ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా బిజెపిని గెలవనీయరని డంకపతంగా చెప్పారు బిజెపి జాతీయ అధ్యక్షులు ఆ ప్రస్తావాన్ని ఎందుకు ప్రస్తావించలేదని ప్రశ్నించారు.మెట్రో రైలు రెండో దశ గురించి కాళేశ్వరం విచారణపై మాట్లాడక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. మూసి ప్రక్షాళన నిధులు ఉసెత్తలేదని ఏ మొహం పెట్టుకొని బిజెపి జాతీయ నాయకులు రాష్ట్రానికి వస్తున్నారని అన్నారు. పార్లమెంటు ఎన్నికలలో బిఆర్ఎస్ అవయదానం చేసి బిజెపిని ఎనిమిది స్థానాల్లో గెలిపించిందని అన్నారు. అసెంబ్లీ సాక్షిగా తీర్మానం చేసి కాళేశ్వరం పై సిబిఐ విచారణ చేయాలని కేంద్రానికి పంపిస్తే ఆరు నెలలైనా ఎందుకు చర్యలు తీసుకోలేదు చెప్పాలని డిమాండ్ చేశారు.కాళేశ్వరం కేసీఆర్ కు ఏటీఎంగా మారిందని ప్రధాని ఎందుకు సిబిఐ విచారణ చేపట్టలేదని పేర్కొన్నారు. ఫార్ములా ఈ రేస్ కేసులో ఐఏఎస్ పై విచారణకు కోరుతూ లేఖ రాస్తే ఇప్పటివరకు కూడా కేంద్రం స్పందించకపోవడం వెనక ఆంతర్యమేంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీని దెబ్బతీసేందుకు బిజెపి బిఆర్ఎస్ కుమ్మక్కై రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు .రెండేళ్లలో ఏం చేశారని బిజెపి తమల్ని ప్రశ్నిస్తుందని అన్నారు.10 ఏళ్లలో టిఆర్ఎస్ ఏం చేసిందో 12 సంవత్సరాలలో మోడీ ప్రభుత్వం ఏం చేసిందో చర్చించుకుందాం రండి అని సవాల్ విసిరారు.రెండేళ్లలో రాష్ట్రంలో తాను చేసిన అభివృద్ధి చెబితే గుండెలు పగులుతాయని అన్నారు. నిరుద్యోగులకు 70 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని అన్నారు.100 నియోజకవర్గాలలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూలను నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్ డైట్ చార్జీలు పెంచామని పేర్కొన్నారు చొప్పదండి నియోజకవర్గం లోని గంగాధరలో డిగ్రీ కాలేజీ మంజూరు చేశామని తెలిపారు. రైతులకు 25 లక్షల 35 వేల మందికి రెండు లక్షల రుణమాఫీ చేశామన్నారు తొమ్మిది రోజుల్లో 9,000 కోట్లు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్కు దక్కుతుందని పేర్కొన్నారు. కేవలం రైతుల కోసం రెండేళ్లలో లక్ష కోట్లు ఖర్చు చేశామని తెలిపారు సన్నవాడ్లు క్వింటాలుకు 500 బోనస్ అందించామని నాడు వరివేస్తే ఉరి అంటే నేడు రైతులు పండించిన ప్రతి గింజను తమ ప్రభుత్వం కొనుగోలు చేసి అన్నదాతకు అండగా నిలిచిందని పేర్కొన్నారు.ఆడబిడ్డలు కట్టుకునే చీరల్లో కూడా గత ప్రభుత్వం కమిషన్లు తీసుకున్నారని అన్నారు.తమ ప్రభుత్వం ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని అందించి రెండు ఏళ్లలో 9000 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు.రెండేళ్లలో 27 కోట్లు మహిళలకు రుణాలు అందించి వ్యాపార రంగంలో వారిని ప్రోత్సహించామని తెలిపారు. ఆడబిడ్డలను ఆర్టీసీ బస్సులకు యజమానులను చేశామని పేర్కొన్నారు రాష్ట్రాన్ని దోచుకుని అప్పుల పాలు చేసి ఫామ్ హౌస్ లో కెసిఆర్ పడుకున్నారని అన్నారు. ఆయన సడ్డకుని కొడుకు ఇసుకనే కాదు మిడ్ మానేరు ఇండ్లను కూడా వదలలేదని తెలిపారు 2027 లో గోదావరి పుష్కరాలు వస్తున్నాయని బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న ఆలయాలు అన్నింటిని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.అవసరం ఉన్న చోట అభివృద్ధి చేసి పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.మేడారం సమ్మక్క సారలమ్మ దర్శనానికి కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావు రాలేదని పేదల దేవుళ్ళను మొక్కే అందుకు వారికి నా మూషిగా ఉంటుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్వన్ గా తీర్చిదిద్దుతానని అన్నారు. కరీంనగర్ కు ఔటర్ రింగ్ రోడ్డు నిర్మించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు బండి సంజయ్ రంకలేయడం కాదని కాళేశ్వరంపై సిబిఐ విచారణ చేసి కేసీఆర్ను బొక్కల వేయాలని అన్నారు.ఢిల్లీ నుంచి కరీంనగర్ మున్సిపల్ అభివృద్ధికి ఏం నిధులు తెచ్చారు బండి సంజయ్ తెలుపాలని అన్నారు. ఎవరు ఏమి ఇచ్చిన ఇవ్వకపోయినా తెలంగాణ అభివృద్ధి ఆగదని అన్నారు.రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి బాటిల్ వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ చేనేత జౌళి శాఖ కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీపాదరావు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సాంఘిక సంక్షేమ గిరిజన శాఖ మంత్రి వడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ మానకొండూర్ శాసనసభ్యులు కవంపల్లి సత్యనారాయణ పెద్దపల్లి శాసనసభ్యులు విజయ రమణారావు గ్రంథాలయ సంస్థ చైర్మన్ కరీంనగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిశాల జగపతిరావు కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ పలువురు ఉమ్మడిజిల్లా కాంగ్రెస్ నాయకులు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని బీజేపీకి అప్పగించండి

**సూర్య జమ్మికుంట**



రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో మున్సిపాలిటీలకు కాంగ్రెస్ ప్రభుత్దవం ఇచ్చింది గాడిద గుడ్డేనని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఎద్దేవా చేశారు. పొరపాటున కాంగ్రెస్ ను గెలిపిస్తే ఇంటి పన్ను, నల్లా పన్ను, వ్యాపార పన్నుల పెంపు ఖాయమని చెప్పారు. ఖజానా కోసం రోడ్డు మీద నడవాలంటే కూడా ట్యాక్స్ వేసే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద నయాపైసా లేదని, బీజేపీకి మున్సిపాలిటీలను అప్పగిస్తే పన్నుల్లేకుండా ఢిల్లీ నుండి నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తామని భరోసా ఇచ్చారు.మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు జమ్మికుంట పట్టణంలో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, ఎన్నికల ఇంఛార్జ్ ఎర్రం మహేశ్ సహా స్థానిక నేతలంతా సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ ఏళ్ల తరబడి కాంగ్రెస్, బీఆర్ఎస్ లను గెలిపిస్తే అభివృద్ధి చేయలేదని మహిళలకు రూ.2500లు, తులం బంగారం, స్కూటీ ఇయ్యలేదని విమర్శించారు. జమ్మికుంట మున్సిపాలిటీలో బీజేపీ గెలవకపోయినా పెద్ద ఎత్తున కేంద్రం నుండి నిధులు తీసుకొచ్చిన. 14, 15వ ఆర్థిక సంఘం ద్వారా 8 కోట్ల 23 లక్షలు... అమ్రుత్ ద్వారా 33 కోట్లు... స్వనిధి ద్వారా 4వేల 587 మందికి 8 కోట్ల 45 లక్షలు ఇచ్చినం. ఖేలో ఇండియా ద్వారా సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణం కోసం 6 కోట్ల 50 లక్షలు మంజూరు చేయించిన. ప్రభుత్వ స్కూళ్లలో టెన్త్ చదివే పిల్లలందరికీ ఉచితంగా సైకిళ్లు ఇచ్చిన. పరీక్ష ఫీజు చెల్లించిట్లు బండి సంజయ్ తెలిపారు.సీఎస్సార్, ఎంపీ లాడ్స్ నిధులతో కోట్ల రూపాయలు తీసుకొచ్చి జమ్మికుంట ఆసుపత్రికి రెండు కోట్లతో మెడికల్ ఎక్విప్ మెంట్స్ అమర్చినట్లు తెలిపారు బీజేపీకి చైర్మన్ పీఠం అప్పగించండి జమ్మికుంటలోని నాయిని చెరువు ను రిజర్వాయర్ చేసి బోటింగ్ ఏర్పాటు చేస్తానని జమ్మికుంట రైల్వే స్టేషన్ ను కరీంనగర్ మాదిరిగా అదునీకరిస్తానని లోతట్టు ప్రాంతాల లో(హౌసింగ్ బోర్డ్, అంబేద్కర్ కాలనీ, కృష్ణ కాలనీ ఏరియాలో) మురికి నీరు కాల్వ ప్రాబ్లం లేకుండా ముందస్తు ప్రణాళికతో అభివృద్ధి చేస్తా. జమ్మికుంటను సుందర పట్టణంగా తీర్చిదిద్దుతాఅని హామీ ఇచ్చారు. బీజేపీ అభ్యర్థులు గుణవంతులు, నిజాయితీపరులని వాళ్ళ అభ్యర్థులు ధనవంతులు, అవినీతిపరులు. ప్రజల కోసం మేమంతా జైలుకు పోయినం.... వాళ్లు కబ్జాలు చేసి జైలుకు పోయారని అన్నారు మంచి పాలన కోసం ఒక్కసారి బీజేపీకి అవకాశం ఇవ్వాలని మీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటా. జమ్మికుంటను అన్ని విధాలా అభివృద్ధి పరుస్తానని హామీ ఇచ్చారు ఈ సమావేశంలో స్థానిక బిజెపి నాయకులతో పాటు 30 వార్డులలో పోటీ చేస్తున్న అభ్యర్థులతో అవినీతి పాల్పడకుండా నిజాయితీతో పని చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు.

# జగిత్యాలలో ఎన్నికల ప్రచారం....అంతా గంధరగోళం

(మొదటి పేజీ తరువాయి)

ప్రచారం చేస్తున్నారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి గురువారం జగిత్యాల పట్టణంలోని 33వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి నీలం లత పెద్దలుని ఆపిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. పట్టణంలోని 2వ వార్డు 10వ వార్డు 11వ వార్డు 14వ వార్డు 16వ వార్డు 27వ వార్డు 38వ వార్డు లలో ఎయిర్ కండిషనర్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీలో దొంగలు పడి గుర్తు ఎత్తుకుపోయారు అందుకే ఆపిల్ , ఎయిర్ కండిషనర్ గుర్తులు పట్టుకొని వచ్చాం అని ఓటర్లకు వివరిస్తూ ప్రచారం చేస్తున్నారు. ఇక తాను బిఆర్ఎస్ ఎమ్మెల్యేనని ప్రకటించిన డా. సంజయ్ కుమార్ జగిత్యాల పట్టణంలోని 1, 2, 14, 36వ వార్డులలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు కుసరి అనిల్, బద్దం లత జగన్ మోహన్ రెడ్డి, బాలే లత శంకర్, కోరే జయ గంగమల్లు లకు మద్దతుగా ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వంతో కలిసి పని చేసే అభ్యర్థులనే కౌన్సిలర్లుగా గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ మంత్రి జీవన్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించడమే లక్ష్యంగా స్వతంత్ర అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేయడం, ప్రతిపక్ష బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ప్రచారం చేయడం చూసి ఓటర్లు అయోమయానికి గురవుతున్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా జగిత్యాల రాజకీయాల్లో వింత పరిస్థితులు నెలకొని ఎవరు ఏ పార్టీలో ఉన్నారో, తాము ఎవరికి మద్దతు తెలపాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు.



# కాంగ్రెస్ మోసాలకు మున్సిపల్ ఎన్నికతో బుద్ధి చెప్పాలి

(మొదటి పేజీ తరువాయి)

జారీ చేయకుంటే, మరో మూడేళ్ల వరకు ప్రజలను పట్టించుకునే నాథుడే ఉండడని వెల్లడించారు. మున్సిపల్ ఎన్నికల తర్వాత రైతుబంధు వేస్తామంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను కేటీఆర్ తీవ్రంగా ఖండించారు.రైతుబంధు వేయడానికి మున్సిపల్ ఎన్నికలకు సంబంధం ఏంటని, ముఖ్యమంత్రికి ఎన్నికలు ఎలా అడ్డు వస్తున్నాయని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికే ఎన్ని పంట కాలాలు గడిచినా రైతుల ఖాతాల్లో పైసా వేయలేదని, కేవలం ఎన్నికల వరకు ఆశ చూపించి మరోసారి మోసం చేయడానికే ఈ డ్రామాలు ఆడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ఒక్క మంచి పని కూడా చేయలేదని కేటీఆర్ విమర్శించారు. హామీలను అమలు చేయకపోగా తమ నాయకుడు కేసీఆర్ను బూతులు తిట్టడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నాడని కేటీఆర్ ఆరోపించారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలను పక్కన పెట్టేశారని మండిపడ్డారు. చేతిలో అధికారం ఉంది, అవకాశం ఉంది.. ప్రజలకు మేలు చేయడం మానేసి నిరంతరం కేసీఆర్ గారిని తిట్టడమే పనిగా పెట్టుకున్నాడని తీవ్రంగా విమర్శించారు. చేతనైతే ఇచ్చిన హామీలు అమలు చేయాలి కానీ, అబద్ధాలతో కాలక్షేపం చేయడం సరికాదని ధ్వజమెత్తారు.

**- జిల్లాల రద్దు కుట్ర**

కేసీఆర్ ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన చిన్న జిల్లాలను రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతోందని కేటీఆర్ ఆరోపించారు. జిల్లా కేంద్రాలను ఎత్తివేస్తామని చెబుతున్న పార్టీకి ఓటు వేస్తే అది మనకే నష్టమని, ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాలని కోరారు.

సిరిసిల్ల పట్టణంలోని నేత కార్మికుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బతుకమ్మ చీరల పథకాన్ని రద్దు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి మున్సిపల్ ఎన్నికల్లో ఓటు ద్వారా బతుకు లేకుండా చేయాలని ప్రజలను కోరారు. ఈ పోరాటం 10 ఏళ్ల అభివృద్ధికి, రెండేళ్ల విధ్వంసానికి మధ్య జరుగుతున్నదన్న ఆయన,మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి అయితేనే సంక్షేమ పథకాలు తిరిగి వస్తాయన్నారు. ఆ మార్పుకు ఈ మున్సిపల్ ఎన్నికలే పునాది కావాలని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించడానికి ఇదే సరైన సమయమని, ఈ ఎన్నికల్లో ఆ పార్టీకి ఓటుతో 'సురుకు' పెట్టకపోతే మోసాలు కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి తో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ మంచే శ్రీనివాస్ ఆయా వార్డుల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

www.suryaa.com

రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 6 ఫిబ్రవరి 2026



# ఎన్నికల నియమావళికి అనుగుణంగా విధులు నిర్వర్తించాలి

**- ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళికి అనుగుణంగా అధికారులు, సిబ్బంది విధులు నిర్వర్తించాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ సూచించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గీతానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జోనల్ ఆఫీసర్స్, ఆర్ఓలు, ఏఆర్ఓలు, పీఓలు, ఏపీఓలకు శిక్షణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ హాజరై మాట్లాడారు. ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా.. నిజాయితీగా ఎంతో జాగరూకతతో నిర్వర్తించాలని ఆదేశించారు. నియమ, నిబంధనల స్పష్టమైన అవగాహన ఉండాలని, ఎస్ ఈ సీ హ్యాండ్ బుక్ వెంట ఉండాలని సూచించారు. ఎస్ ఈసీ మార్గదర్శకాల మేరకు సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని వివరించారు. సిరిసిల్లలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం గీతానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎన్నికల అధికారులు, సిబ్బంది ఎన్నికల సామగ్రితో వారికి కేటాయించిన వాహనాల్లోనే వెళ్లాలని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రంలో ఎన్నికల రోజున అన్ని ఏర్పాట్లను సరి చూసుకోవాలని సూచించారు. ఓటర్లు 18 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి తీసుకువెళ్ళి ఓటు హక్కు వినియోగించుకోవచ్చని వెల్లడించారు. పోలింగ్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్ అనుమతి లేదని స్పష్టం చేశారు. బ్యాలెట్ పేపర్ అకౌంట్, బ్యాలెట్ బాక్స్ లు చెక్ చేసుకొని తీసుకువెళ్లాలని ఆదేశించారు.గుర్తింపు కార్డు ఉన్న పోలింగ్ ఏజెంట్స్, ఎన్నికల అధికారులు మినహా ఎవరికీ అనుమతి లేదని తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత సామగ్రి అంతా సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సినారే కళామందిర్ లో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కేంద్రానికి తరలించి అప్పగించాలని వివరించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ నెల 7, 8 తేదీల్లో సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కార్యాలయాల్లో ఫెసిలిటేషన్ కేంద్రాలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో అధికారులు, సిబ్బందికి కనీస వసతులు, భోజనం ఇతర సదుపాయాలు కల్పించాలని మున్సిపల్ అధికారులను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదేశించారు. శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీఓ వెంకటేశ్వర్లు, ట్రైనింగ్ నోడల్ అధికారి శ్రీనివాసాచారి, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, తహసీల్దార్ మహేష్ కుమార్ ఉన్నారు.

## కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం కనగర్తి గ్రామంలో గురువారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఎల్లారెడ్డిపేటలోని అశ్విని హాస్పిటల్ ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామస్తులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. కంటి సమస్యలు తీవ్రంగా ఉన్న కొంతమందికి శస్త్రచికిత్సలు అవసరమని వైద్యులు నిర్ధారించి, అవి ఎల్లారెడ్డిపేట అశ్విని హాస్పిటల్లో ఉచితంగా నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం కంటి ఆరోగ్యం పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్యాల స్వామిదాసు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా న్యాయవాది హత్యకు నిరసనగా విధుల బహిష్కరణ

**- నిందితులను కఠినంగా శిక్షించాలి**

**- వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం**

**సూర్య,వేములవాడ**



రంగారెడ్డి జిల్లా చేవెళ్ల కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న మహిళా న్యాయవాది స్వప్నను తన సోదరుడే హత్య చేయడం దారుణమని వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం అన్నారు. గురువారం హత్యకు నిరసనగా కోర్టు ప్రధాన ద్వారం ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి నినాదాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సదానందం మాట్లాడుతూ న్యాయవాదిగా స్వప్న ప్రాక్టీస్ చేస్తూ ఎదుగుతున్న సమయంలో ఇలాంటి సంఘటన జరగడం దారుణమని, నిందితులను కఠినంగా శిక్షించి వారి తరఫున ఏ న్యాయవాది వకాలత్ వెయ్యొద్దని న్యాయవాదులను కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణరెడ్డి, మహిళ రిప్రజెంటివ్ జక్కుల పద్మ, సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

## వార్డు అభివృద్ధికి కమలం గుర్తుకే ఓటెయ్యండి

**- 24 వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి రాపల్లి శ్రీధర్**

**సూర్య వేములవాడ**



మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 24వ వార్డు బీజేపీ అభ్యర్థి రాపల్లి శ్రీధర్ గురువారం వార్డులోని పలు కాలనీల్లో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులోని మౌలిక వసతుల కల్పనే తన ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. గత కొన్నేళ్లుగా వార్డులో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అధ్వాన్నంగా తయారయ్యాయని, తాను గెలిచిన వెంటనే రహదారుల నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన మినరల్ వాటర్ అందేలా ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. గతంలో లయన్స్ క్లబ్, వంటి సేవా సంస్థ ద్వారా ప్రజలకు చేరువయ్యానని, ఇప్పుడు వార్డు సేవకుడిగా మీ ఇంటి కొడుకులా పనిచేసే అవకాశం ఇవ్వాలని కోరారు. బీజేపీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ వెళ్తూ, కమలం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## వాహన దారులు సరియైన ధ్రువ పత్రాలు కల్గి ఉండాలి

**- చందుర్తి ఎస్సై రమేష్**

**సూర్య చందుర్తి**




వాహన దారులు సరియైన ధ్రువపత్రాలతో వాహనాలు నడపాలని ఎస్సై రమేష్ అన్నారు. చందుర్తి మండలంలోని మూడపెల్లి వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు ద్విచక్ర వాహల తనకి ఎస్ఐ జిల్లెల రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ..డ్రంక్ అండ్ డ్రైవ్ త్రిబుల్ రైడింగ్ చేయ్యరాదని చేసినచో కేసు నమోదు చేసి జైలుకి తరలిస్తామని వాహనదారులతో అన్నారు. ఓవర్ స్పీడ్‌తో చాలా ప్రమాదాలు సంభవిస్థాయన్నారు. ఎస్ఐతో పాటు పోలీసు సిబ్బంది ఉన్నారు.

## ఈ చిన్నారులను ఆదుకోండి...

**సూర్య వీర్నపల్లి**



విధి ఆడిన వింత నాటకంలో ఇద్దరు చిన్నారులు అనాథలయ్యారు. వీర్నపల్లి మండలం కంచర్ల గ్రామానికి చెందిన దేవోళ్ల హనుమంతు ఉపాధి కోసం బహ్రెయిన్ వెళ్లి గతేడాది సెప్టెంబర్‌లో గుండెపోటుతో మరణించాడు. భర్త మృతిని తట్టుకోలేక భార్య పద్మ (సుమలత) నవంబర్‌లో ఆత్మహత్యకు పాల్పడింది. తల్లిదండ్రుల నీడ కోల్పోయిన ఇందు, లాస్యలు ఇప్పుడు దిక్కులేని వారై బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. వీరిని ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## పలు సబ్ స్టేషన్‌లో విద్యుత్ అంతరాయం

**సూర్య బోయినపల్లి**

నేడు శుక్రవారం రోజున 33 కేవి వట్టేముల ఫీడర్ మరమ్మత్తులు ఉన్నందున బోయినపల్లి మండలంలోని మల్కాపూర్, కోరేం, స్థంభం పల్లీ విద్యుత్ సబ్ స్టేషన్‌లో పరిధిలో గల గ్రామాలకు మల్కపూర్, తడగొండ, అనంతపల్లీ, నల్లగోండ, తిప్పయిపల్లి, కోరెం, బూరుగుపల్లి, దుండ్రపల్లి,స్థంభంపల్లీ, గుండన్నపల్లి గల గ్రామాల్లో ఉదయం 10 గంటల నుండి మధ్యహ్నాం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపవేయడం జరుగుతుంది. వినియోగదారులు సహకరించగలరు విద్యుత్ శాఖ ఏఈ ప్రశాంత్ తెలిపారు.

## బిఆర్ఎస్ ఇంటింటా ప్రచారం

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పట్టణంలోని 21వ వార్డులో బిఆర్ఎస్ ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు.సిరిసిల్ల పట్టణంలోని 21వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి ఎలుక వెంకన్న వారి అనుచరులతో భారీ సంఖ్యలో గడపగడపకు వెళ్లి తమకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.వారు మాట్లాడుతూ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తామని,వార్డు ప్రజలందరికీ నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు.

## బీఆర్ఎస్ అభ్యర్థి అనూష-మహేష్ విశేష స్పందన

**- ఎన్నికల ప్రచారంలో వార్డు ప్రజల ఆదరణ**

**సూర్య, వేములవాడ**



వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ 10వ వార్డు అభ్యర్థిగా మట్నట్టల అనూష మహేష్ ఇంటింటా ప్రచారం చేస్తూ ప్రజల నుంచి విశేష స్పందన పొందుతున్నారు. ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి స్పష్టమైన హామీలు ఇస్తూ ముందుకు సాగుతున్న ఆయన ప్రచారం వార్డులో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.డ్రైనేజీ, పారిశుధ్యం, స్ట్రీట్ లైట్లు, తదితర సమస్యలు గెలిచిన వెంటనే సత్వర పరిష్కారం చేస్తానని తెలిపారు.మొదటి పని గా లైట్స్, డ్రైనేజీ పారిశుధ్య పనులను సత్వరమే చేస్తానని హామీ ఇచ్చారు.రోడ్లు, తాగునీరు, పెన్షన్ కోసం తోడ్పడుతాననీ, మౌలిక వసతుల అభివృద్ధితో పాటు పేదలు, మహిళలు, యువత సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని మొట్టాల అనూష మహేష్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న ప్రజాహిత కార్యక్రమాలను వివరించిన ఆయన, పార్టీ కార్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని, అభ్యర్థికి మద్దతు తెలిపారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
జగిత్యాల
శుక్రవారం 6 ఫిబ్రవరి 2026


# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను చిత్తుచిత్తుగా ఓడిస్తాం

## - 2029లో బిఆర్ఎస్‌దే అధికారం - ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలి - ఎమ్మెల్సీ ఎల్. రమణ

**సూర్య జగిత్యాల**

త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలలో జగిత్యాల, రాయికల్‌లలో బిఆర్ఎస్ జండా ఎగరవేస్తామని, 2029 అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్.రమణ అన్నారు. గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎల్ రమణ మాట్లాడుతూ స్వార్థపూరిత రాజకీయాలతో జగిత్యాల కలుషితం అయిందన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఎమ్మెల్యే పదవికి తక్షణమే రాజీనామా చెయ్యాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీలో ఉన్నా అంటే సుప్రీం కోర్టుకి వెళతామని,మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను చిత్తుచిత్తుగా ఓడిస్తామన్నారు. 2029లో అధికారం బీఆర్ఎస్ దేనని, సీఎం రేవంత్ రెడ్డి బాష మాదిరిగానే, నాయకుల బాష ఉందని, స్వార్థ రాజకీయాల కోసం జీవన్ రెడ్డి,సంజయ్ కుమార్‌లు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారన్నారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ 2014లో ఓడిపోయినా కేసిఆర్ సంజయ్ కుమార్‌ని ఎంతో ప్రోత్సహించారని గుర్తు చేశారు. రాహుల్ గాంధీ సిద్ధాంతలను సైతం కాంగ్రెస్ పార్టీ విస్మరిస్తోందన్నారు. అభివృద్ధి కోసం పార్టీని వీడిన అని చెప్తున్నా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ దొంగ



మాటలు,కపట నాటకాలు అడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.పదవికి రాజీనామా చేసి ప్రజా క్షేత్రంలో తెల్చుకుందాం రావాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు సవాల్ విసిరారు ఎమ్మెల్సీ ఎల్ రమణ. గులాబి సైన్యం చిత్తుచిత్తుగా ఓడిస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను విస్మరించిందని కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత మాటలను ప్రజలు గ్రహిస్తున్నారనీ అన్నారు. ఈ కార్యక్రమంలోబి బీఆర్ఎస్ నాయకులు దావ సురేష్, పట్టణ అధ్యక్షులు అయిల్నేని వెంకటేశ్వర్ రావు, అయిల్నేని సాగర్ రావు, బిఆర్ఎస్ యువ నాయకులు ఎల్ కార్తికేయ,వొళ్ళెం మల్లేశం,వొళ్ళాల గంగాధర్, పడిగేల గంగారెడ్డి, దయ్యాల మలారెడ్డి,వనమాల నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

## - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ - మెట్‌పల్లి చెక్‌పోస్ట్‌ను సందర్శన

**సూర్య మెట్‌పల్లి**

జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని,ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్‌ను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా సందర్శించి, అక్కడ జరుగుతున్న వాహన తనిఖీలను పరిశీలించారు. చెక్‌పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలనే లక్ష్యంతో జిల్లా వ్యాప్తంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు ముమ్మరంగా కొనసాగుతున్నాయని అక్రమ నగదు, మద్యం, ఉచిత పంపిణీలు, ఇతర ప్రలోభాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతున్నదని తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో అనుమానాస్పద వాహనాలు, అక్రమ నగదు, మద్యం తదితర నిషేధిత వస్తువుల రవాణాపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని అన్నారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.సరైన ఆధారాలు లేకుండా భారీ మొత్తంలో నగదు తీసుకెళ్తే సీజ్ చేయడం జరుగుతుందని, అత్యవసర అవసరాల కోసం నగదు తీసుకెళ్తే తగిన బిల్లులు, సంబంధిత పత్రాలు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా అన్ని కీలక ప్రాంతాల్లో చెక్‌పో స్టులు ఏర్పాటు చేసి నిరంతర వాహ న తనిఖీలు కొనసాగుతాయని, శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ పూర్తిగా సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రజలు శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించేందుకు పోలీస్ శాఖకు సహకరించా లని కోరారు. ఆయన వెంట డీఎస్పీ రాములు, సీఐ అనిల్ కుమార్, ఎస్ఐ కిరణ్ కుమార్, చెక్‌పోస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఈవీఎం గోదాము తనిఖీ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు గురువారం రోజున జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ దరూర్ క్యాంప్‌లో గల ఈవీఎంలను భద్రపరిచిన గోదామును తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతినెల ఈవీఎంలను తనిఖీ చేయడం జరుగుతుందని గోడౌన్‌లోని యంత్రాల భద్రత, సిసి కెమెరాల పనితీరు, సాంకేతికపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించడం జరిగిందని తెలిపారు.గోదాము వద్ద ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రత ఉండాలని, నిత్యం అప్రమత్తతతో పర్యవేక్షించాలని సిబ్బందికి సూచించారు. ఈ పర్యవేక్షణలో అదనపు కలెక్టర్ బిఎస్ లత, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కలెక్టరేట్ ఏవో హకీమ్, జగిత్యాల అర్బన్ ఎమ్మార్వో రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## - సర్పంచ్ కాశవేని కుమార్

**సూర్య పెగడపల్లి**



అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలు, ఆహారం సేవలను సద్వినియోగం చేసు కోవాలని సర్పంచ్ కాశవేని కుమార్ పేర్కొన్నారు. మండలంలోని రాంభద్రుని పల్లి గ్రామంలో గురువారం అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలు, పిల్లలు బాలింతలకు పౌష్టిక ఆహార అందజేస్తుందన్నారు. ఈ పౌష్టికాహారం వలన పిల్లల అభివృద్ధికి ఎంతో తోడ్పడుతుందని, పోషక విలువలతో కూడిన ఆహారాన్ని ప్రతి ఒక్కరు తీసుకోవాలన్నారు.హాలో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పౌష్టిక ఆహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎద్దు క్రిష్ణ, వార్డ్ సభ్యులు కార్యదర్శి హేమంత్, అంగన్వాడి టీచర్ పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించండి

## - ధర్మపురిలో మంత్రి అడ్లూరి ఎన్నికల ప్రచారం

**సూర్య ధర్మపురి**




ఈ నెల 11న జరగనున్న మునిసిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ధర్మపురి పట్టణ కేంద్రంలోని 4వ, 12వ వార్డులకు చెందిన బోయవాడలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో మంత్రి పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని, అభివృద్ధి పనులపై ప్రభుత్వ హామీ లను వివరించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపిస్తే పట్టణాభివృద్ధికి తోడ్పడుతుందని అన్నా రు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ వార్డు కౌన్సిలర్ అభ్యర్థులు కొమురెల్లి పవన్ కుమార్, చుక్క సంధ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# హామీలు నెరవేర్చకుంటే స్వతహాగా తప్పుకుంటా...

## - బాండ్ పేపర్ రాసిచ్చి.. వినూత్న ప్రచారం నిర్వహిస్తున్న గణేష్

**సూర్య మెట్‌పల్లి**





వార్డు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే ప్రజలు ఇచ్చిన పదవి నుండి శాశ్వతంగా తప్పుకుంటానని తన హామీలు బాండ్ పేపర్ పై రాసిచ్చి వినూత్నంగా ప్రచారం నిర్వహిస్తున్నాడు. పట్టణంలోని 26 వార్డు స్వతంత్ర అభ్యర్థి ఏశమేని గణేష్. ఈ మేరకు గురువారం 26 వార్డు లో ఒక చేత బాండ్ పేపర్ మరో చేత తన (ఉంగరం) గుర్తు కరపత్రం పట్టుకొని తనకు ఓటు వేస్తే వార్డును అభివృద్ధి చేసి చూయిస్తానని హామీ ఇస్తున్నాడు. తాను చేసే అభివృద్ధి అంశాలను బాండ్ పేపర్ పై రాసి ఓటర్ల కు ఇస్తున్నాడు. తనను 26 వ వార్డు కౌన్సిలర్ గా గెలిపించాలని గెలిచాక బాండ్ పేపర్‌పై రాసిచ్చిన హామీలు నెరవేర్చకుంటే స్వతహాగా తప్పుకుంటా అని హామీ ఇస్తున్నాడు. గణేష్ చేస్తున్న వినూత్న ప్రచారం చూసిన పలువు రు ఆశ్చర్యానికి గురవుతున్నారు.

# బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



మున్సిపల్ ఎన్నికలలో భాగంగా జగిత్యాల మున్సిపల్ 6వ వార్డు అభ్యర్థి కొలగాని లావణ్య, 7వ వార్డ్ అభ్యర్థి కారుపాక శ్రీనివాస్,8వ వార్డ్ అభ్యర్థి మామిడాల కవితకి మద్దతుగా గురువారం బిజె పి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా.బోగ శ్రావణి ప్రచారం చేశారు. వారితో పాటు రాజస్థాన్ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ జనరల్ సెక్రెటరీ జగ్వీర్ చబ్బ, పెద్దపల్లి మాజీ పార్లమెంట్ సభ్యులు బోర్లకుంట వెంకటేష్ నేత బిజెపి నాయకులు కొండా లక్ష్మణ్‌లు బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మేదరి అశోక్, జిల్లా కార్యదర్శి పాత రమేష్, కొలగని లచ్చన్న, కౌడు వెంకటి, స్థానిక వార్డ్ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# తాహసిల్దార్ కార్యాలయంలో ఆకస్మంగా తనిఖీ చేసిన ఆర్డిఓ పి మధుసూదన్ గౌడ్

**సూర్య మల్యాల**



మల్యాల తాహసిల్దార్ కార్యాలయంలో గురువారం రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ ఆర్డీవో పి. మదుసుదన్ గౌడ్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆర్ఓఆర్, పీడీసీ, పిఓబి, భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం గురించి తగు ఫైల్స్‌ను పరిశీలించారు. త్వరితగతిన అన్ని పనులను పూర్తి చేయాలని అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ వసంత, ఆర్ఐలు తిరుపతి, రాణి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

# పెద్దపల్లి


శుక్రవారం 6 ఫిబ్రవరి 2026



# పురపాలిక ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### - రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పురపాలక ఎన్నికలను షెడ్యూల్ ప్రకారం కట్టుదిట్టంగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ.రాణి కుముదిని కలెక్టర్‌లకు ఆదేశాలు జారీ చేశారు.మున్సిపల్ ఎన్నికలపై పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌తో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.పోలింగ్ కు అవసరమైన మేర బ్యాలెట్ బాక్సులు బ్యాలెట్ పత్రాలు సిద్ధం చేసుకోవాలని, పోలింగ్ బృందాలు, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని అన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద స్ట్రాంగ్ రూమ్ లలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. కౌంటింగ్ ముగిసిన తర్వాత మున్సిపాలిటీలలో చైర్ పర్సన్, కార్పొరేషన్లలో మేయర్ ఎన్నిక కోసం ఫారం 2 లను సిద్ధం చేసి, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఇతర ప్రజాప్రతినిధులకు ముందుగానే సమాచారం అందించాలని అన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, గోదావరిఖని ఏసీపి రమేష్,ఈ సెక్షన్ సూపర్డెంట్ విజయ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




# పిల్లల ఎదుగుదలను నిరంతరం మానిటర్ చేయాలి

### - కలెక్టర్ కోయ శ్రీహర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పిల్లల ఎదుగుదలను నిరంతరం మానిటర్ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం కలెక్టర్ సంక్షేమ శాఖ పని తీరుపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు నిబంధనల ప్రకారం పనిచేసేలా పర్యవేక్షించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అంగన్వాడి సూపర్వైజర్ లను ఆదేశించారు.జిల్లాలోని 90 అంగన్వాడీ కేంద్రాల మరమ్మత్తుల కోసం 2 లక్షల చొప్పున నిధులు మంజూరు చేసామని వాటిని సద్వినియోగం చేయాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో ఉన్న పిల్లల ఎదుగుదలను ప్రతి నెలా మానిటరింగ్ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.గర్భిణీలు, బాలింతలు అంగన్వాడి కేంద్రాలకు వచ్చి ఒక పూట భోజనం తీసుకునేలా చూడాలని అన్నారు.అంగన్వాడి కేంద్రాలకు వచ్చే పాలు, కోడిగుడ్లు, పప్పు దినుసులు, ఇతర ఆహార పదార్థాలు సరిగ్గా స్టోర్ చేయాలని అన్నారు. అంగన్వాడి కేంద్రం నుంచి అందించే ఆహార పదార్థాల నాణ్యతను రెగ్యులర్‌గా చెక్ చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో పాడైన ఆహార పదార్థాలు పిల్లలకు లేదా గర్భిణీ మహిళలకు ఇవ్వడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.అంగన్వాడీ టీచర్లు, సూపర్ వైజర్ల పనితీరు మెరుగు పరిచేలా సిడిపిఓ రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతివారం అంగన్వాడీ టీచర్ల సూపర్వైజర్ల పని తీరును పరిశీలిస్తానని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు, సిడిపిఓలు అలేఖ్య, పుష్ప, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అవగాహనే క్యాన్సర్‌కు అసలైన మందు

### - జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




క్యాన్సర్ వంటి మహమ్మారిని ప్రాథమిక దశలోనే గుర్తించి, సరైన జీవనశైలిని అలవర్చుకోవడం ద్వారా జయించవచ్చని పెద్దపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి కుంచాల సునీత పిలుపునిచ్చారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం పెద్దపల్లిలోని తెలంగాణ మైనారిటీ గురుకుల బాలికల జూనియర్ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ సూచించిన నివారణా చర్యలపై విద్యార్థులు సంపూర్ణ అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. నేర్చుకున్న అంశాలను విద్యార్థులు తమకే పరిమితం చేయకుండా, తమ కుటుంబ సభ్యులకు, చుట్టుపక్కల వారికి వివరించి సామాజిక మార్పుకు నాంది పలకాలి అని పేర్కొన్నారు. మహిళలు, బాలికలు ప్రతి నెలా స్వయంగా బ్రెస్ట్ స్క్రీనింగ్ చేసుకోవాలని, ఏవైనా అనుమానాస్పద లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని కోరారు. విద్యార్థినులకు అవసరమైన సానిటరీ నాప్కిన్లను నిరంతరం అందుబాటులో ఉంచాలని కళాశాల ప్రిన్సిపాల్‌కు ఈ సందర్భంగా సూచించారు. శారీరక వ్యాయామం, యోగ సాధనను నిత్య జీవితంలో భాగం చేసుకోవడం ద్వారా వ్యాధులకు దూరంగా ఉండవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కె. ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ క్యాన్సర్‌కు ప్రధాన కారణాలైన పొగాకు ఉత్పత్తులు, మద్యం సేవించడం మానుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డా.కె.రాజమౌళి,వైద్య అధికారులు డా.లక్ష్మీ భవాని, డా.సంయుక్త, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు ఎన్.శ్రీనివాస్, ఎం.బాలకృష్ణ, కె. సంకీర్తన, కళాశాల ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి, డిప్యూటీ మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్లు, ఎన్‌సీడీ కోఆర్డినేటర్లు మధుసూదన్,టి.రాజేష్, కె. రమేష్,అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల విధుల బహిష్కరణ

**సూర్య - సుల్తానాబాద్**



చేవెళ్ల బార్ అసోసియేషన్ సభ్యురాలు యువ మహిళా న్యాయవాది స్వప్నను దుండగులు అతి కిరాతకంగా హత్య చేసిన సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి అన్నారు. ఈ దారుణ హత్యకు నిరసనగా గురువారం న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు. న్యాయవాదులపై జరుగుతున్న దాడులకు హేయమైన చర్య అని, వారి రక్షణ కోసం ప్రభుత్వం వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొయిని భూమయ్య, న్యాయవాదులు భూసారపు బాల కిషన్ ప్రసాద్, మాదూరి ఆంజనేయులు, పడాల శ్రీరాములు,ఆకారపు సరోత్తం రెడ్డి, జోగుల రమేష్, చిలుక ఆనంద్, వంగళ యుగేందర్ రెడ్డి, వేముల స్నేహ తదితరులు పాల్గొన్నారు.

## 19వ డివిజన్ అల్లూరులో మారెల్లి సుశీల రాజిరెడ్డి జోరుగా ప్రచారం

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**



దుద్దిల్ల శ్రీధర్ బాబు, మఖాన్సింగ్ రాజ్ ఠాగూర్ ఆశీసులతో 19వ డివిజన్ అల్లూరులో కార్పొరేటర్ అభ్యర్థి మారెల్లి సుశీల రాజిరెడ్డి ప్రచారంలో దూసుకెళ్తున్నారు.తనదైన శైలిలో ప్రజల దగ్గరకు వెళ్తూ, డివిజన్‌లో తాను చేపట్టిన సేవా కార్యక్రమాలు, అలాగే చేసిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. గడప గడపకు వెళ్లి ప్రతి కుటుంబాన్ని పలకరిస్తూ ప్రజలతో మమేకమయ్యారు.డివిజన్ ప్రజలు కూడా మద్దతు ప్రకటిస్తూ, మీకే మరోసారి గెలిచే అర్హత ఉందని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం జరుగుతున్న రోడ్లు, పైప్‌లైన్లు, స్ట్రీట్ లైట్ల వంటి అభివృద్ధి పనులు కాంగ్రెస్ పార్టీ హయాంలోనే సాధ్యమయ్యాయని గుర్తు చేసుకున్నారు.

## ఢిల్లీలో ఒగ్గు డోలు ప్రదర్శనకు పెద్దపల్లి జిల్లా వాసులు

**సూర్య - పెద్దపల్లి రూరల్**



ఢిల్లీలోని జాతీయ నాటక విద్యాలయంలో ఒగ్గు డోలు ప్రదర్శనకు పెద్దపల్లి జిల్లా వాసులకు అరుదైన అవకాశం లభించింది. ఈ నెల 10 నుండి 14 వరకు బాల సంఘం కార్యక్రమంలో 18 సంవత్సరాల లోపు పిల్లలు వివిధ గ్రామా ల నుండి 20 మంది ప్రదర్శన ఇవ్వనున్నారు. టీం లీడర్ కుంట సదయ్య ఆద్వర్యంలో కో టీం లీడర్ లు కుంట సదయ్య, కుంట రమేష్,కుంట సదయ్యతో 20 బృందం ఒగ్గు ప్రదర్శనకు సిద్ధం అయ్యారు. వారిలో కుంట శివ, కుంట సాత్విక్, కుంట అశ్విత్, జంగిలి అశ్వంత్, ఒగ్గరి రిత్విక్ తేజ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి

### - రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని**

కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి ఎన్నో పథకాలను అమలు చేయడం జరుగుతుందని, రామగుండం నవనిర్మాణం ఇంకా శరవేగంగా జరగాలంటే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని స్థానిక శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ కోరారు. ఈ మేరకు గురువారం పట్టణంలోని 47, 48, 49 డివిజన్ లలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు దాసరి సాంబమూర్తి, రేణికంట్ల నిర్మలాదేవి, సాగి సంతోష్ కుమార్ గెలుపు కోసం ప్రజలతో కలిసి మార్కండేయ కాలనీలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ 2023 అసెంబ్లీ ఎన్నికల నుంచి రాష్ట్రంలో ఏ ఎన్నిక వచ్చినా ప్రజలు కాంగ్రెస్ పక్షానే నిలిచి, అఖండ మెజార్టీతో గెలిపించుకుంటున్నారని అన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని, ప్రభుత్వ పథకాలు అందుకుం టున్న ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలని ఆయన కోరారు.



# మహాశివరాత్రి మహోత్సవ కరపత్రం ఆవిష్కరణ

## - మృత్యుంజయ మహాదేవాలయంలో ఘనంగా వేడుకలు

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్.ఎం.డి కాలనీలోని శ్రీ మృత్యుంజయ మహాదేవాలయం-గిరిజా గోశాల ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహాశివరాత్రి మహోత్సవ కరపత్రాన్ని దేవాలయ ముఖ్య సలహాదారులు, గిరిజా గోశాల వ్యవస్థాపక చైర్మన్, శృంగేరి పీఠ ఆశీస్సులతో పేరుగాంచిన బ్రహ్మశ్రీ పురాణం మహేశ్వర శర్మ గారు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫిబ్రవరి 15, 2026 (ఆదివారం) మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 4 గంటలకు సుప్రభాతం, ప్రాతఃకాల



పూజలు, ఉదయం 5 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అభిషేకములు నిర్వహించబడతాయని తెలిపారు. సాయంత్రం 6 గంటలకు ప్రదోషకాల పూజలు, సర్వదర్శనం, 6:30 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు భస్మాభిషేకం నిర్వహించనున్నట్లు తెలిపారు. రాత్రి 10 గంటల నుండి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, లింగోద్భవ కాల నిశీ మహాపూజ, అర్ధరాత్రి 12 గంటలకు మహాహారతి, బిల్వదళ సమర్పణ భక్తులచే జరగనున్నట్లు వివరించారు. అలాగే ఫిబ్రవరి 18, 2026 (బుధవారం) ఉదయం 11 గంటల నుండి శ్రీ గిరిజా మృత్యుంజయ మహాదేవుల కళ్యాణ మహోత్సవం బ్రహ్మశ్రీ పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ, మధ్యాహ్నం 1:30 గంటల నుండి మహా అన్నప్రసాద వితరణ జరుగుతుందని పేర్కొన్నారు. ఈ మహోత్సవాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గిరిజా మృత్యుంజయ మహాదేవుని అనుగ్రహానికి పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

# సిరిసిల్లలో జోరుగా మున్సిపల్ ప్రచారం

## - ఓటరు దేవుళ్లను ప్రసన్నం చేసుకునే పనిలో అభ్యర్థులు

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంతో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ప్రధాన పార్టీల అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా సర్వశక్తులూ ఒడ్డుతున్నారు. ఇంటింటి ప్రచారంతో వీధులన్నీ సందడిగా మారాయి. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అభ్యర్థులు కాళ్లు వేళ్ల పడుతూ, తాము చేయబోయే అభివృద్ధిని వివరిస్తూ ముందుకు సాగుతున్నారు.

**- ప్రచారంలో దూసుకుపోతున్న మాజీ మున్సిపల్ చైర్మన్ జిందం కళా చక్రపాణి**

పట్టణంలోని 3వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి, మాజీ మున్సిపల్ చైర్మన్ జిందం కళా చక్రపాణి తన అనుచర గణంతో భారీ ఎత్తున ప్రచారం నిర్వహిస్తున్నారు. గత పదేళ్లలో కేటీఆర్ మార్గదర్శకత్వంలో సిరిసిల్లలో జరిగిన అభివృద్ధిని ఆమె ప్రజలకు వివరిస్తున్నారు. తనకు మరోసారి అవకాశం ఇస్తే వార్డులోని పెండింగ్ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రచారంలో ఆమెకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ప్రచారంలో భాగంగా ప్రతి ఓటరు తన ఓటు నీకేం అంటూ ఆశీర్వదిస్తున్నారని ఆమె వెల్లడించారు. మరోసారి వార్డులో సత్తా చాటుతానని జిందం కళా చక్రపాణి ధీమా వ్యక్తం చేశారు.

**- కాంగ్రెస్ ఎన్నికల కార్యాలయాల ప్రారంభం**

వార్డుల్లో పట్టు సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా ముందుకు వెళ్తోంది. ఇందులో భాగంగా 35వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి దుబాల వెంకటేశం ఎన్నికల కార్యాలయాన్ని పార్టీ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ తో కలిసి ప్రారంభించారు. ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలని వారు పిలుపునిచ్చారు. పట్టణంలోని 30వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దుంపేటి లాస్య కార్యాలయాన్ని కూడా కేకే మహేందర్ రెడ్డి ప్రారంభించి, ఆమెను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

**- బీజేపీ అభ్యర్థి హామీల వర్షం**

30వ వార్డులో బీజేపీ అభ్యర్థి కర్నే హరీష తన కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. తాను గెలిస్తే స్వంత ఖర్చులతో వార్డు ప్రజలకు మెరుగైన విద్యా, వైద్య వసతులు కల్పిస్తానని హామీ ఇచ్చారు. కమలం గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. విద్యావేత్తగా యువ నాయకురాలుగా ప్రజల కష్ట సుఖాల్లో కలిసి ఉంటానని వార్డు ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతానని ఆమె ప్రకటించారు.

# కలియుగ దైవం సైకత శిల్ప ప్రతిష్టారాధన

**- వాస్తూ పండితులు శ్రీ నంబీ వేణుగోపాలా చార్యచే ప్రారంభం**

**- నెల రోజుల పాటు భక్తులకు దర్శనమివ్వనున్న వెంకటేశ్వరా స్వామి**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి 20 అడుగుల సైకత ఇసుక శిల్ప ప్రతిష్టారాధన కార్యక్రమాన్ని గురువారం ప్రముఖ జ్యోతి, వాస్తు శాస్త్ర పండితులు శ్రీ నంబీ వేణుగోపాలా చార్య కౌశిక పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు నెల రోజుల పాటు దర్శనం కోసం అందుబాటులోకి తీసుకొచ్చారు. నేటి నుండి మార్చి 5 వరకు జగిత్యాల జిల్లా కేంద్రంలో నిఎగ్జిభిషన్ గ్రౌండ్ లో నెలకొల్పిన సైకత ఇసుక శిల్ప వెంకటేశ్వర స్వామి ఆరాధన కార్యక్రమాన్ని నిర్వాహకులు వేముల ఉమారాణి, కొండ్ర రమాదేవి ల ఆధ్వర్యంలో రూపాకల్పన చేయగా గురువారం నుండి భక్తులు దర్శనం చేసుకొనున్నారు. కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్.రమణ సైకత శిల్ప ప్రతిష్టఆరాధన ప్రారంభ పూజ కార్యక్రమంలో పాల్గొనగా ప్రముఖులు ఎల్. చంద్రశేఖర్, ఎన్నం కిషన్ రెడ్డి, చీటీ శ్రీనివాస్ రావు, సిరిసిల్ల వేణుగోపాల్, బెజ్జంకి సంపూర్ణ చారి, పాంపట్టి రవీందర్, గాజుల మహేష్, సత్యం, రేపల్లె హరికృష్ణ, ప్రసాద్, మహేష్, తదితరులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# ఊపిరితిత్తుల వ్యాధితో ఆటో డ్రైవర్ మృతి

**- ఆదుకున్న గ్రామస్తులు, బస్టాండ్ యూత్**

**సూర్య వీణవంక**



వీణవంక మండలం ఎలబాక గ్రామానికి చెందిన పిల్లి కుమార్ (19) అనే యువకుడు ఊపిరితిత్తుల సమస్యతో పోరాడుతూ 11 రోజుల క్రితం కన్నుమూయడం ఆ గ్రామంలో విషాదాన్ని నింపింది. ఆరు సంవత్సరాల క్రితమే తండ్రి శ్రీనివాస్‌ను కోల్పోయిన ఆ కుటుంబానికి కుమారే పెద్ద దిక్కుగా మారి, ఆటో నడుపుతూ తల్లికి చేదోడువాదోడుగా ఉండేవాడు. కుమారుని ప్రాణాలు కాపాడుకోవడానికి ఆ తల్లి తన శక్తికి మించి సుమారు 8 లక్షల రూపాయల వరకు ఖర్చు చేసింది. అయినప్పటికీ ఫలితం దక్కలేదు. ఈ దీన స్థితిని చూసి చలించిన ఎలబాక గ్రామ పెద్దలు, బస్టాండ్ యూత్ సభ్యులు, మిత్రులు మానవత్వంతో ముందుకు వచ్చారు. పిల్లి రవి యాదవ్ (సిఐటియు) గ్రూపులలో చేసిన విన్నపానికి స్పందించి, గూగుల్ పే, ఫోన్ పే ద్వారా విరాళాలు సేకరించారు. మొత్తంగా సేకరించిన రూ. 66,000 బాధిత కుటుంబానికి అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా తమను ఆదుకున్న గ్రామ పెద్దలకు, యువతకు, ప్రతి ఒక్క దాతకు ఆ కుటుంబ సభ్యులు రవి యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తండ్రీ, కొడుకులను కోల్పోయి వీధిన పడ్డ ఆ నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం కూడా ఆర్థికంగా ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

# కుమ్మర్లు రాజకీయ శక్తిగా ఎదగాలి

**- తెలంగాణ కుమ్మర సంఘం**

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 41వ డివిజన్ (భగత్‌నగర్, కట్టారాంపూర్) నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీమతి నాంపల్లి రేణుక--శ్రీనివాస్‌కు టికెట్ కేటాయించి కుమ్మర సామాజిక వర్గానికి రాజకీయ గుర్తింపు కల్పించినందుకు బీజేపీ జాతీయ కార్యవర్గానికి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు తెలంగాణ కుమ్మర సంఘం (880/2014) రాష్ట్ర శాఖ కృతజ్ఞతలు తెలిపింది. బీజేపీ టికెట్ కేటాయింపుకు సహకరించిన జిల్లా, రాష్ట్ర బీజేపీ ఎన్నికల కమిటీ సభ్యులు, పార్టీ అధిష్టానవర్గానికి ధన్యవాదాలు తెలియజేసింది. ఈ సందర్భంగా కరీంనగర్ పట్టణంలోని కుమ్మర కులబంధువులు ఐక్యతను ప్రదర్శించి నాంపల్లి రేణుక-శ్రీనివాస్ గెలుపుకోసం ఇంటింటా ప్రచారం, ర్యాలీల ద్వారా మద్దతు తెలపాలని కోరారు. వారి విజయం కుమ్మరుల గెలుపుగా భావించి, కుమ్మరుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కరీంనగర్ జిల్లా తెలంగాణ కుమ్మర సంఘం అధ్యక్షుడు నాంపల్లి శ్రీనివాస్, రాష్ట్ర కోశాధికారి నమిలకొండ ప్రభాకర్, రాష్ట్ర కార్యదర్శి నాంపల్లి శంకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ధరణేధర్, అలాగే రమేష్, రవి, శ్రీనివాస్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అంటే సంక్షేమానికి మారుపేరు

**- ప్రణవ్**

**- ఇంటి ఇంటికి ప్రచారం నిర్వహించిన ప్రణవ్**

**సూర్య జమ్మికుంట**

కాంగ్రెస్ అంటే సంక్షేమానికి మారుపేరని,ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమాన్ని ప్రజలకు చేరవేయడంలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడం ద్వారా మరింతగా గడప,గడపకు చేరవేస్తామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. గురువారం జమ్మికుంట పట్టణంలోని 22,19,04 వార్డులలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతుగా ఇంటి ఇంటి ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచార సమయంలో కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలను,వాటి ద్వారా ప్రజలకు ఎంత మేలు జరుగుతుందో ప్రజలకు వివరించారు. జమ్మికుంట,హుజూరాబాద్ మున్సిపాలిటీల అభివృద్ధి తన బాధ్యత అని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థులు పొన్నగంటి శారద మల్లయ్య దేశిని కోటి జూనుతుల కోనారెడ్డి జమ్మికుంట పట్టణ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆప్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష వైద్య శిబిరం

**సూర్య మల్యాల**



లయన్స్ క్లబ్ ఆఫ్ జగిత్యాల ఆధ్వర్యంలో మల్యాల మండల కేంద్రంలో గురువారం ఉచిత కంటి పరీక్ష వైద్య శిబిరం నిర్వహించారు మల్యాల మండల ప్రజలు పరిసర ప్రాంత ప్రజలు సుమారుగా 170 మంది పాల్గొన్నారు అందులో సుమారుగా 50 మందికి శస్త్ర చికిత్స అవసరం నిమిత్తం వారిని రేకుర్తి హాస్పిటల్ తరలించారు. కార్యక్రమంలో సర్పంచ్ బోట్ల జయ ప్రసాద్ చార్టెడ్ ప్రెసిడెంట్ శ్రీరాముల సుదర్శన్, ఐజవీజ తాటిపాముల వినోద్ కుమార్, లయన్స్ క్లబ్ ఆఫ్ జగిత్యాల అధ్యక్షులు వడ్లగట్ట శంకర్, కార్యదర్శి గుండేటి గంగాధర్, కోశాధికారి సామల్ల శ్రీహరి, కమ్మినేని మల్లేశం, చిరంజీవి అభిమాన సంఘం మండల అధ్యక్షులు దూడం రామాంజనేయులుఅంగడి ఆనందం, చిలుక రాజన్న, దోపాటి దేవదాస్ మల్యాల మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు బోడ గోవర్ధన్ మల్యాల పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు కుసుమ రాజు వారి మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు.

# సుతారి కార్మిక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక..

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండలంలో సీఐటీయూ అనుబంధ సుతారి కార్మిక సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గర్జనపల్లిలో జరిగిన ఈ సమావేశంలో సంఘం అధ్యక్షుడిగా అశోక్, ప్రధాన కార్యదర్శిగా లంక మైకల్, ఉపాధ్యక్షుడిగా ఈసంపల్లి రాజయ్య ఎన్నికయ్యారు. సుతారి కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యు లు తెలిపారు. సీఐటీయూ నాయకులు, సుతారి కార్మికులు పాల్గొన్నారు.



# ప్రచారంలో దూసుకుపోతున్న మారేపల్లి సుశీల

## - ప్రజల అభిమానమే ఆమె బలం

**సూర్య, హుజురాబాద్.**

ఇప్పటికి మూడుసార్లు కౌన్సిలర్‌గా విజయం సాధించి, ప్రజలకు నిరంతరం సేవలందిస్తూ నాలుగవసారి ప్రజలకు సేవ చేయడానికి ముందుకు వచ్చిన 16వ వార్డు బి ఆర్ ఎస్ అభ్యర్థి మారేపల్లి సుశీల ప్రజల అభిమానం తో ముందుకు సాగుతుంది. నిరంతరం ప్రజలకు సేవలు అందిస్తూ సింప్లిసిటీగా ఉంటూ ప్రజలకు సమస్యలు వస్తే తాను ఉన్నానంటూ ముందుకు వచ్చే మారేపల్లి సుశీలపట్ల 16వ వార్డు ఓటర్లు అభిమానంతో ఉంటారు. ఎల్లప్పుడూ ప్రజల సమస్యల సందర్భంగా ప్రజలతో మమేకమవుతూ , వార్డు ప్రజల బాధలు పంచుకుంటూ, తమ బాధలుగా భావించి పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయడం ఆమె నైజం. మూడుసార్లు ఇప్పటికే విజయం సాధించి నప్పటికీ ఒకింత



గర్వం కూడా ఉండకుండా అందరినీ కలుపుకుంటూ సమన్వయంతో ముందుకు సాగే మారేపల్లి సుశీల వ్యక్తిత్వాన్ని వారి పార్టీ వారే కాకుండా మిగతావారు కూడా హర్షిస్తారు. అధికార దర్పం అనేది చూపకుండా ప్రజల సమస్యలను పరిష్కరించడంలో కానీ అధికారుల వద్దకు వెళ్లి వార్డు ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఆమె ముందుంటుంది. ప్రభుత్వం నుండి నిధులు తీసుకొని వచ్చి వార్డు సమస్యలను పరిష్కరించడంలో ఆమె ముందు ఉండడంతో వార్డు ప్రజలను ఆకట్టుకుంటుంది. ఎంత ఎదిగిన ఒదిగి ఉండాలనే లక్షణం మారేపల్లి సుశీలకు ఉండడంతో ఆమెను వార్డు ప్రజలు అజాతశత్రువుగా భావిస్తారు. నాలుగవసారి ఆమె కౌన్సిలర్ గా సేవలందించడానికి పోటీకి దిగడంతో ఆమెకు మద్దతుగా స్వచ్ఛందంగా ప్రచారంలో పాల్గొంటున్నారు. ప్రజల అభిమానం ఉన్నంతకాలం తాను విజయం సాధిస్తూనే ఉంటానని ప్రజలకు సేవ చేస్తూ ఉంటానని ఆమె అంటున్నారు. ప్రజల అభిమానం చూడకుంటున్న మారేపల్లి సుశీల విజయం ఖాయమని రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు.

# అందుబాటులో ఉంటా.... ఆశీర్వదించండి...

## - 12వ వార్డు అభ్యర్థి వర్ధినేని రవీందర్ రావు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మున్సిపాలిటీలోని 12వ వార్డు అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వచ్చానని, అందరికి అందుబాటులో ఉంటూ ప్రజల సేవ చేస్తానని తనను ఆశీర్వదించాలని హుజురాబాద్ మున్సిపల్ 12వ వార్డు అభ్యర్థి వర్ధినేని రవీందర్ రావు అన్నారు. గురువారం ఆయన " సూర్య " తో మాట్లాడుతూ... గత కొంత కాలంగా ప్రకృతి ప్రేమికుడిగా ఉంటూ వందలాది మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడాలని, ఎంతో మంది నిరుపేద బాల, బాలికలకు వారు చదువుకోడానికి ఆర్థిక సహాయం అందించాలని అన్నారు. హుజురాబాద్ ప్రాంతంలో ఈ సామాజిక కార్యక్రమం జరిగిన తాను తన వంతు సహాయంగా చేతనైన సహాయం ఈ ప్రాంతంలో చేశానని అన్నారు. గతంలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో వేసవి కాలంలో నెలరోజుల పాటు సమ్మర్ క్యాంపు జరగగా పిల్లలకు అల్పాహారాన్ని తాను అందించి



నట్లు ఆయన తెలిపారు. తాను పదవులపై ఆశతో రాజకీయానికి రాలేదని, తాను ఇప్పటి వరకు సమాజ సేవ చేస్తూ ప్రజలకు చేదోడువాదోడుగా ఉన్నానని, కౌన్సిలర్ గా పోటీ చేసి ప్రజల మద్దతుతో విజయం సాధించి హుజురాబాద్ లోని తన వార్డును మున్సిపాలిటీలోనే ప్రత్యేకమైన వార్డుగా తయారు చేసే లక్ష్యంతో ముందుకు వస్తున్నానని అన్నారు. ఎన్నికల్లో అందరి మాదిరిగా వాగ్దానాలు కాకుండా తాను చేసేటివి మాత్రమే చెప్తున్నాను అని, హుజురాబాద్ ప్రాంతంలో అనేక సంఘాలకు తాను గౌరవ అధ్యక్షుడుగా ఉన్నానని, తన వద్దకు వచ్చిన నిరుపేదలకు సహాయం చేశానని ఆయన గుర్తు చేశారు. మెరుగైన సమాజం ఉండాలంటే అంకితభావంతో, నిజాయితీతో పని చేసే వ్యక్తులను గెలిపించాలని ఆయన కోరారు. తాను ఇప్పటి వరకు అనేక సేవా కార్యక్రమాలు చేశానని, ఆ స్ఫూర్తితో 12వ వార్డును మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. అందరిని కలుపుకొని పోయి వార్డు సమస్యలను ప్రాధాన్యత క్రమంగా పరిష్కరిస్తానని ప్రజల ఆశీర్వాదం తనకు కావాలని ఆయన కోరారు.

# రెండో వార్డులో గెలుపు బాటలో సమ్రీన్ గఫార్

**సూర్య, హుజురాబాద్**

అందరితో కలివిడిగా ఉంటూ, పేదల పక్షపాతిగా ఉండే హుజురాబాద్ మున్సిపాలిటీలోని రెండో వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సమ్రీన్ - గఫార్ ల పట్ల వార్డు ప్రజలు చూపుతున్న అభిమానంతో ఆమె గెలుపు బాటలో ఉందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. సహజంగా ఒక నాయకుడి పట్ల ప్రజలకు సదాభిప్రాయం కలగాలంటే ఎన్నికల సమయంలో మాత్రమే అందరితో మాట్లాడితే మంచి అభిప్రాయం కలగదని, వారు గతంలో ప్రజలతో ఉండే విధానం, సమస్యల పట్ల స్పందించే గుణం పరిశీలిస్తారు. కేవలం ఎన్నికల సమయంలో వచ్చి పలకరిస్తూ ఇది చేస్తే అది చేస్తా అంటే ప్రజలు నమ్మరని మామిండ్లవాడలోని పలువురు నిరుపేదలకు ఉంటాడన్న పేరు గఫార్ కు ఉంది. ఈ ఎన్నికల్లో ఆయన సతీమణి సమ్రీన్ పోటీలో ఉండడంతో ఆయనపై ఉన్న మంచి అభిప్రాయం వారి కుటుంబం పట్ల ఆ వీధిలో ఉండే ప్రజలకు విశ్వాసం వారి పట్ల మంచి అభిప్రాయానికి కారణమైంది. పలువురు ముస్లిం నిరుపేదలకు ఒక స్వచ్ఛంద సంస్థ ద్వారా సేవలను అందిస్తున్న గఫార్ ఆయన తండ్రి జబ్బర్ మామిండ్లవాడలో ప్రతి ఒక్కరికి సుపరిచితులు. ఈ నేపథ్యంలో ఎన్నికల్లో వారు ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తుండగా సమ్రీన్ - గఫార్ లను ఓటర్లు తమ అభిమానాన్ని చూపుతున్నారు. రెండో వార్డులో ప్రజల అభిమానాన్ని చూరుకుంటున్న బిఆర్ఎస్ అభ్యర్థి సమ్రీన్ - గఫార్ లు కారు గుర్తు కే ఓటు వేయాలని ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను కలుస్తున్నారు. ప్రజలు సైతం తమకు అండగా ఉండే సమ్రీన్ - గఫార్లకు ఓటు ద్వారా మద్దతి స్తామని చెబుతున్నారు.



# విద్యుత్ ఫెన్సింగ్ ప్రాణాంతకం

## - ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ హెచ్చరిక

**సూర్య కరీంనగర్ టౌన్**



అడవి జంతువుల నుంచి పంటల రక్షణ పేరుతో వరి పొలాలు, వ్యవసాయ భూముల చుట్టూ అక్రమంగా విద్యుత్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం ప్రాణాంతకమని కరీంనగర్ సర్కిల్ ఎన్‌పీడీసీఎల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ వి. గంగాధర్ హెచ్చరించారు. గతంలో విద్యుత్ ఫెన్సింగ్ కారణంగా రైతులు, వ్యవసాయ కూలీలు, పశువులు మృతి చెందిన ఘటనలు చోటు చేసుకున్నాయని తెలిపారు.విద్యుత్ లైన్లకు నేరుగా ఫెన్సింగ్ అనుసంధానం చేయడం చట్టవిరుద్ధమని, రాత్రి వేళలు, వర్షాకాలంలో ఇవి మరింత ప్రమాదకరమవుతాయని పేర్కొన్నారు. అక్రమంగా ఫెన్సింగ్ ఏర్పాటు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యుత్ ఫెన్సింగ్ చేయరాదని, పంటల రక్షణకు సోలార్ ఆధారిత ఫెన్సింగ్ వంటి సురక్షిత ప్రత్యామ్నాయ మార్గాలు అనుసరించాలని సూచించారు. అక్రమ ఫెన్సింగ్ కనిపిస్తే వెంటనే విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఈ విజ్ఞప్తి చేశారు.

# పబ్ జీ టేస్ట్ దాబా -ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**సూర్య తిమ్మాపూర్**


తిమ్మాపూర్ మండలం అలుగునూరులో జాతీయ రహదారిలో నూతనంగా ఏర్పాటు చేసిన పబ్ జీ టేస్ట్ దాబా - ఫ్యామిలీ రెస్టారెంట్‌ను మానకొండూర్ ఎమ్మెల్యే,టీపీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి అంకిత్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఎండీ డా.కవ్వంపల్లి అనురాధ, మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు కుంట రాజేందర్ రెడ్డి, దాబా యజమానులు కనపర్తి వెంకటసాయి, అంతగిరి అవినాష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల కోసం ప్రజలతోనే ఉన్నాం ఆదరించండి

## - 25వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి బచ్చు మాధవి శివశంకర్

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట పట్టణంలోని 26వ వార్డులో పోటీ చేస్తున్న బచ్చు మాధవి-శివశంకర్ దంపతులు నాలుగోసారి ప్రజాసేవ కోసం ముందుకు వస్తున్నారు. జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ప్రజలకు మెరుగైన సేవలు అందించిన శివశంకర్ వార్డు అభివృద్ధికి అన్ని విధాల పని చేశానని తెలిపారు. రెండుసార్లు తన సతీమణి బచ్చు మాధవి వార్డు ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం పనిచేస్తూ వార్డులో అందరి కుటుంబాలలో సభ్యులుగా మారమని తెలిపారు. సీసీ రోడ్లు డ్రైనేజీలు వీధిదీపాలు పారిశుద్ధ్యం లాంటి అభివృద్ధి కార్యక్రమాలే కాకుండా ప్రజల వ్యక్తిగత ప్రయోజనం కల్పించే సామాజిక పించన్లను అన్ని వర్గాల వారికి ఇప్పించామని తెలిపారు. అధికారంలో ఏ పార్టీ ఉన్న ప్రజల కోసం ప్రజల్లోనే ఉంటామని తెలిపారు. ప్రజా సేవలో మరోసారి మీ ముందుకు వస్తున్నామని ఆశీర్వదించాలని బచ్చు మాధవి శివ శంకరులు వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# అలుగునూరు అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

## - బొంతల కళ్యాణ్ చంద్ర

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ అలు గునూరులో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర బీజేపీ కార్పొరేటర్ అభ్యర్థి తూర్తి సంతోష్‌తో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ అలుగునూరు సమగ్ర అభివృద్ధి, మార్పు బీజేపీతోనే సాధ్యమని, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. మానేరు డ్యాం పక్కనే ఉన్నా తాగునీటి సమస్యలు పరిష్కారం కాలేదని విమర్శించారు. డివిజన్‌కు 24 గంటల తాగునీరు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధిదీపాలు, స్మశాన వాటిక, నూతన బస్ స్టాప్‌లు, హెల్త్ కేర్ సెంటర్, సీసీ కెమెరాల ఏర్పాటు, మహిళలు-యువ తకు ఉపాధి కల్పన వంటి పది ప్రధాన అంశాలతో బీజేపీ ఎన్నికల్లో పోటీ చేస్తోందని తెలిపారు.కమలం పువ్వు గుర్తుకు ఓటేసి 8వ డివిజన్ బీజేపీ కార్పొరేటర్ అభ్యర్థి తూర్తి సంతోష్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిరిసిల్ల నరసయ్య, వినయ్, చిందం అంజి, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 7 వార్డులో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా పని చేస్తా

## - కాంగ్రెస్ అభ్యర్థి పొనగంటి మధు

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట మున్సిపాలిటీలో ఏడవ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పొనగంటి మధు ఏడో వార్డు ను అన్ని విధాల అభివృద్ధి చేస్తానని తెలిపారు. గతంలో వార్డులో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామని కరోనా కాలంలో ఎందరికో సహాయ సహకారాలు అందించినట్లు తెలిపారు ప్రస్తుతం మరింతగా వార్డు ప్రజల సేవ చేసే అవకాశం వచ్చిందని కౌన్సిలర్‌గా గెలిపిస్తే ప్రతి ఇంటిలో కుటుంబ సభ్యునిగా మసిలి వారి సమస్యల పరిష్కారానికి ముందుంటానని తెలిపారు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా 7వ వార్డులో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా మార్చుకొని వార్డు రూపురేఖలు మారుస్తానని తెలిపారు సిసి రోడ్లు డ్రైనేజీలు వీధిదీపాలతోపాటు ప్రత్యేకంగా పారిశుధ్యంపై దృష్టి సారిస్తానని తెలిపారు తనకు అవకాశం ఇస్తే ఏడవ వార్డును జమ్మికుంట పట్టణంలోనే మోడల్ వార్డుగా తీర్చిదిద్దుతానని పొన్నగంటి మధు తెలిపారు.

# డిసిసి అధ్యక్షుడి ఫోటో లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం గుమ్లాపూర్‌లో శుక్రవారం జరగనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీలో ఫ్లెక్సీల వివాదం చెలరేగింది. కరీంనగర్ అసెంబ్లీ, పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల్లో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఫోటోకు చోటు దక్కకపోవడం తీవ్ర చర్చకు దారి తీసింది. ఈ వ్యవహారంపై స్థానిక కాంగ్రెస్ నాయకులతో పాటు జిల్లా స్థాయి నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సీఎం బహిరంగ సభ వంటి కీలక కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే,




డీసీసీ అధ్యక్షుడి చిత్రాన్ని విస్మరించడం పార్టీ ప్రోటోకాల్‌కు విరుద్ధమని వారు ఆరోపిస్తున్నారు. వెలిచాల రాజేందర్ రావు వర్గీయులు కావాలనే ఈ చర్యకు పాల్పడ్డారని పలువురు నేతలు బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనతో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్‌లో వర్గ విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. ఇప్పటికే జిల్లాలో నెలకొన్న ఆధిపత్య పోరు ఈ ఫ్లెక్సీల వివాదంతో మరింత బహిర్గతమైందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. సీఎం పర్యటన సందర్భంగా పార్టీ ఐక్యతను చాటాల్సిన సమయంలో ఇలాంటి పరిణామాలు చోటు చేసుకోవడం కాంగ్రెస్‌కు ఇబ్బందికరంగా మారిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఫ్లెక్సీల వ్యవహారంపై ఉన్నత నాయకత్వం స్పందించి స్పష్టత ఇవ్వాలని, పార్టీ క్రమశిక్షణకు భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని పలువురు సీనియర్ నేతలు డిమాండ్ చేస్తున్నారు.



# అంగన్వాడీ కేంద్రానికి పిల్లల ఆటవస్తువుల పంపిణీ

**సూర్య తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ లోని అంగన్వాడీ కేంద్రానికి సూర్య దినపత్రిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో ఇన్చార్జి బోనాల వెంకటేష్ పిల్లలఆటవస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల్లోని చిన్నారులు ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. పిల్లల అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అంగన్వాడీ టీచర్లు పేర్కొంటూ, వెంకటేష్ కు కృతజ్ఞతలుతెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కవితతో పాటు చిన్నారులు, తల్లులు పాల్గొన్నారు.

# పురపాలిక ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

**- రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని**

**- మున్సిపల్ ఎన్నికల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమిషనర్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పురపాలిక ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు. మున్సిపల్ ఎన్నికల పై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్ లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కరీంనగర్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి ఈ కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ పురపాలక ఎన్నికలను షెడ్యూల్ ప్రకారం కట్టుదిట్టంగా నిర్వహించాలని కలెక్టర్ లకు ఆదేశాలు జారీ చేశారు. పోలింగ్ కు అవసరమైన మేర బ్యాలెట్ బాక్సులు బ్యాలెట్ పత్రాలు సిద్ధం చేసుకోవాలని, పోలింగ్ బృందాలు , డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని అన్నారు.






కౌంటింగ్ కేంద్రాల వద్ద స్ట్రాంగ్ రూమ్ లలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. కౌంటింగ్ ముగిసిన తర్వాత మున్సిపాలిటీలలో చైర్ పర్సన్, కార్పొరేషన్లలో మేయర్ ఎన్నిక కోసం ఫారం 2 లను సిద్ధం చేసి సంసిద్ధం కావాలని, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఇతర ప్రజాప్రతినిధులకు ముందుగానే సమాచారం అందించాలని అన్నారు. ఈ కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలోని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్, చొప్పదండి, హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలలో జరుగుతున్న ఎన్నికలకు సంసిద్ధంగా ఉన్నామని తెలిపారు. మొత్తం 140 వార్డుల్లో 625 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తయిందని, 20 శాతం సిబ్బందిని అదనంగా రిజర్వులో ఉంచామని తెలిపారు. 90 మంది మైక్రో అబ్జర్వర్లు విధులు నిర్వహించనున్నారని, వెబ్ కాస్టింగ్ కి ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లు ఏర్పాటు చేశామని వివరించారు. బ్యాలెట్ బాక్సులు, సిబ్బంది రవాణా కోసం తగినన్ని వాహనాలు ఏర్పాటు చేస్తున్నామని, కౌంటింగ్ ప్రక్రియకు సిబ్బంది నియామకం తదితర ఏర్పాట్లు పూర్తయినట్లు తెలిపారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ అనంతరం మున్సిపల్ చైర్మన్, మేయర్ పరోక్ష ఎన్నికకు సిద్ధమవుతున్నామని తెలిపారు.

# గల్ఫ్ ఏజెంట్ పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు..

**- ఎస్సై రమాకాంత్..**

**సూర్య బోయినపల్లి**



మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన కమటం కాంతవ్వ అను ఆమె కుమారుడు కమటం వెంకటేష్‌ను, కొడిమ్యాల మండలం తిప్పాయిపల్లి గ్రామానికి చెందిన తునికి శేఖర్ అనే వ్యక్తి తాను గల్ఫ్ ఏజెంట్‌నని చెప్పి మోసం చేసి మూడు లక్షల రూపాయలు తీసుకొని సౌదీ అరేబియాకు పంపించాడు. అక్కడ అతనికి సక్రమమైన ఉద్యోగం చూపించకుండా అక్రమంగా మద్యం విక్రయాలు జరిగే ప్రదేశంలో విడిచిపెట్టడంతో, అక్కడ పోలీసులు దాడి చేసి కేసు నమోదు చేసి జైలుకు పంపించారు. ఈ విషయమై కమటం కాంతవ తునికి శేఖర్‌ను కలిసి అడగగా, తునికి శేఖర్ ఆమెను కులం పేరుతో దూషించాడు. అలాగే తిప్పాయిపల్లి గ్రామానికి చెందిన మేకల మల్లేశం, గంటల మల్లారెడ్డి, ఊకంటి రమణారెడ్డి, పంగ రవి, తునికి శారదలు మధ్యవర్తులమని చెప్పి సమస్య పరిష్కరిస్తామని మాట ఇచ్చి కమటం కాంతవ్వను పంపించి, ఉద్దేశ్యపూర్వకంగా తునికి శేఖర్‌ను విదేశాలకు పంపించారు. కావున కమటం కాంతవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పై వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమాకాంత్ తెలిపారు.

# బిజెపిని గెలిపిస్తే వరదల్లా నిధులు

**- రెండేళ్లలో మున్సిపాలిటీలకు కాంగ్రెస్ ఇచ్చింది గాడిద గుడ్డే**

**- అభివృద్ధితో హుజురాబాద్ రూపురేఖలు మారుస్తా**

**- కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్**



**సూర్య హుజురాబాద్**

అలవి కాని వాగ్దానాలు చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీలకు నిధులు ఇవ్వక మోసం చేసిందని, ఈ ఎన్నికల్లో బీజెపిని గెలిపిస్తే వరదల కేంద్రం నిధులు తెప్పిస్తానని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని పాత సూపర్ బజార్ లో బిజెపి ఆధ్వర్యంలో విజయ సంకల్ప సభ జరిగింది. ఈ సభలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఎన్నో వాగ్దానాలు చేసి ప్రజలను ఆకట్టుకొని గద్దెనెక్కిందని అన్నారు. కానీ చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన చేయలేని సిఎం రేవంత్ రెడ్డి వల్ల రాష్ట్రం అధోగతి పాలైందని అన్నారు. పదేళ్ల పాలనపై విమర్శలు చేసిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రెండున్నర సంవత్సరాలుగా ఏ ఒక్క పని పూర్తి చేసిన పాపాన పోలేదని అన్నారు. 420 వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేయడంలో మాత్రం ఒక్కటి కూడా పూర్తి చేయలేక చతికిల పడిందన్నారు. కానీ మాటలు కోటలు దాటుతాయని అని ఎద్దేవా చేశారు. నిధులు ఇవ్వలేని కాంగ్రెస్ ప్రభుత్వం నిస్సిగ్గుగా కేంద్ర ప్రభుత్వం పై నిందలు వేస్తుందన్నారు. నన్ను కోసిన రూపాయి రాదు అన్న సిఎం రేవంత్ రెడ్డి ఎన్నికల తర్వాత మున్సిపాలిటీలకు నిధులు ఎలా ఇస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు.

**- కాంగ్రెస్ నాయకులను నిలదీయండి...**

ఎన్నికల ప్రచారం కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను నిధులు ఎందుకు ఇవ్వడం లేదని, ఎలా ఇస్తారో ప్రజలకు చెప్పాలని నిలదీయాలని ఆయన సూచించారు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా స్థానిక సంస్థలకు రాష్ట్రమిచ్చింది గాడిద గుడ్డేనని అన్నారు. పని చేసే వాడికి పట్టం కడితే ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని, అందుకే కరీంనగర్, హుజురాబాద్, జమ్మికుంట, వేములవాడ, సిరిసిల్లలో కాషాయం ఎగురుతుందనే నమ్మకం తమకు ఉందని అన్నారు. ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను ఖర్చు చేస్తున్నారు తప్ప రాష్ట్ర ప్రభుత్వం రూపాయి ఇచ్చిన పాపాన పోలేదని ఆయన అన్నారు. గ్రామపంచాయతీలకు గాని మండల పరిషత్ లకు గాని మున్సిపాలిటీల గాని కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతోనే పనులు జరుగుతున్నాయి తప్ప రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదని అన్నారు. కేంద్రం కనుక నిధులు ఇవ్వకపోతే రాష్ట్రం అధోగతి పాలవుతుందని అన్నారు.

**- బిజెపి ని గెలిపించిన వెంటనే రూ. 500 కోట్లు తెస్తా...**

హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలలో కాషాయం జెండాయే ఎగురుతే తాను కేంద్ర ప్రభుత్వాన్ని 500 కోట్లు నిధులు తెప్పిస్తానని ఆయన హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ చొరవతోనే పంచాయతీలకు రూ. 250 కోట్లు విడుదల అయ్యాయని అన్నారు. మున్సిపల్ పీఠం అప్పగించిన వెంటనే హుజురాబాద్ లో స్టేడియం నిర్మించే బాధ్యత నాది అని అన్నారు. సీఎస్సార్, ఎంపి లాడ్స్ నిధులతో సౌకర్యాలు కల్పిస్తానని, మినీ ట్యాంక్ పనులు పూర్తి చేయించడం ద్వారా హుజురాబాద్ రూపు రేఖలు మారుస్తా అని ఆయన అన్నారు. 14,15వ ఆర్థిక సంఘం ద్వారా 19 కోట్ల 57 లక్షలు... స్వచ్ఛ భారత్ ద్వారా 1 కోటి 10 లక్షలు.... అమ్రుత్ 16 కోట్ల 25 లక్షలు... స్వనిధి ద్వారా 4 వేల 377 మందికి 7 కోట్ల 63 లక్షలు... పట్టణ మౌళిక సదుపాయాల (యూఐడీఎఫ్) ద్వారా 36 కోట్లు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఇచ్చిందని, వీధి దీపాల మొదలు, రోడ్లు, డ్రైనేజీ, స్మశాన వాటిక నిర్మాణం దాకా అన్ని కేంద్ర నిధులే అని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న పిల్లలందరి పరీక్ష ఫీజులు తానే చెల్లించానని, హుజురాబాద్, జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో అనేక సౌకర్యాలు కల్పించాలని అన్నారు. హుజురాబాద్ లో బిజెపి గెలిస్తే నిధులు తెప్పిస్తానని తనను నమ్మాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా అభ్యర్థుల తో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మున్సిపల్ ఇంచార్జి ఎర్రబెల్లి మహేష్, నాయకులు కేసరి శేషయ్య, మెరుగు రాజిరెడ్డి, రావుల వేణు, రాముల కుమార్, తూర్పాటి రాజు, గంగిశెట్టి రాజు, అభ్యర్థులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి శ్వేతపత్రం విడుదల చేయాలి

**- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ - రూ.1400 కోట్లు ఇచ్చానని చెప్పడం పెద్ద జోక్**

**- కాంగ్రెస్ పాలనలో కరీంనగర్‌కు నయాపైసా రాలేదు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీ రెండేళ్ల పాలనలో కరీంనగర్‌కు రూ.1400 కోట్లు విడుదల చేశామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడం పచ్చి అబద్ధమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. సీఎంకు నిజంగా దమ్ముంటే ఆ నిధులు ఎప్పుడు ఇచ్చారు? ఏయే అభివృద్ధి పనులకు ఖర్చు పెట్టారు? అనే పూర్తి వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన సవాల్ విసిరారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బొమ్మకల్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో బండి సంజయ్ మాట్లాడారు. ఈ సమావేశంలో 6, 34 డివిజన్ల బీజేపీ అభ్యర్థుల పక్షాన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గతంలో "నన్ను కోసినా నయాపైసా లేదని" అన్న రేవంత్ రెడ్డి ఇప్పుడు ఎన్నికలు దగ్గరపడడంతో నిధుల మాటలు చెబుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో కరీంనగర్



అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ అభివృద్ధికి తాను రూ.1500 కోట్ల నిధులు తీసుకువచ్చి, చేసిన పనుల వివరాలతో బుక్‌లెట్ ముద్రించి ఇంటింటికీ పంపిస్తున్నానని తెలిపారు. తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.134 కోట్లు, అదనంగా మరో రూ.50 కోట్లు తీసుకువచ్చామని గుర్తుచేశారు. అయినప్పటికీ బండి సంజయ్ ఏమీ చేయలేదని సీఎం ప్రశ్నించడం హాస్యాస్పదమన్నారు. కరీంనగర్--వరంగల్‌ను జంట నగరాలుగా మారుస్తానని, డంపింగ్ యార్డును తరలిస్తానని సీఎం చెప్పడం పెద్ద జోక్ అని ఎద్దేవా చేశారు. డంపింగ్ యార్డు తరలింపునకు కేంద్రం రూ.50 కోట్లు, చెత్త బయో మైనింగ్‌కు మరో రూ.18 కోట్లు మంజూరు చేసినా, ప్రత్యామ్నాయ స్థలం చూపకుండా కాంగ్రెస్ ప్రభుత్వమే అడ్డుకుంటోందని ఆరోపించారు. అవినీతి కేసుల్లో కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్ట్ చేయడం లేదని కేంద్రాన్ని ప్రశ్నించడం విచిత్రమని అన్నారు. "మా భుజం మీద తుపాకీ పెట్టి కాల్చాలని చూస్తే ఆ ట్రాప్‌లో పడేందుకు మేం సిద్ధంగా లేం. సీఎం చేతకాదని ఒప్పుకుంటే కేసీఆర్ కుటుంబం సంగతి మేం చూస్తాం" అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. మున్సిపల్ ఎన్నికల అనంతరం ఇంటి పన్నులు, నల్లా ఛార్జీలు పెంపు తథ్యమని హెచ్చరించారు. పొరపాటున కాంగ్రెస్‌ను గెలిపిస్తే రోడ్డు మీద నడిచినా పన్ను వేస్తారని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. చివరగా "కమలం లక్ష్మీదేవి పువ్వు, స్వస్తిక్ శుభసూచికం. బ్యాలెట్ పేపర్‌పై స్వస్తిక్ గుర్తుపై ఓటేస్తే శుభాలే శుభాలు" అంటూ బీజేపీకి మద్దతు ఇవ్వాలని ప్రజలను కోరారు.

# వరుస చోరీలలో నిందితుల అరెస్ట్

**- 15 తులాల బంగారం, 32 తులాల వెండి స్వాధీనం.. - వివరాలు వెల్లడించిన ఎస్పీ అశోక్ కుమార్.**

**సూర్య మెట్‌పల్లి:-**

మెట్‌పల్లి పరిసర ప్రాంతాల్లో వరసగా దొంగతనాలకు పాల్పడుతున్న ఏడుగురు నిందితులను మెట్‌పల్లి పోలీసులు గురువారం అరెస్ట్ చేసి 15 తులాల బంగారం, 32 తులాల వెండి స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు గురువారం డీఎస్పీ కార్యాలయంలో ఎస్పీ అశోక్ కుమార్ వివరాలను వెల్లడించారు. గత జనవరి 20వ తేదీన పట్టణంలోని ఫిల్టర్ బెడ్ దోబీఘాట్ వద్ద వన్నెల గంగు, ఆమె కుమారుడి పై దాడి చేసి వారి వద్ద ఉన్న బంగారు నగలను ఎత్తుకెళ్లారని తెలిపారు. అలాగే జనవరి 25 న దుబ్బవాడకు చెందిన కోరే లక్ష్మి అనే మహిళ పై ఆమె ఇంటి ముందే దాడి చేసి, ఆమె మెడలో ఉన్న బంగారు గొలుసును ఎత్తుకెళ్లిన ఘటనలో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు చెప్పారు.




మెట్‌పల్లి డీఎస్పీ రాములు, సీఐ అనిల్ కుమార్, ఎస్సైలు కిరణ్ కుమార్, అనిల్, నవీన్ లతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టగా, గురువారం మెట్‌పల్లి బస్టాండ్ వద్ద వారిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నిజామాబాద్ కు చెందిన పందుగ రమేష్, పల్లెపు రమేష్ లను అదుపులోకి తీసుకుని విచారించగా, గుంజే గంగాధర్, ఒర్సు గంగమణి, గైని కిరణ్, పెద్దూరి మల్లేశ్వరి లు ఉన్నట్లు తెలిపారని వారిని కూడా అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. విచారణలో దొంగిలించిన బంగారంలో నాలుగు తులాల బంగారు సొత్తును పట్టణానికి చెందిన ఇందూరి రాకేష్ కు అమ్మినట్లు తేలిందన్నారు. మొత్తం ఏడుగురు నిందితులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 15 తులాల బంగారం, 32 తులాల వెండి, ఒక ఇనుప రాడు, గొడ్డలి స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. చోరీ కేసు ఛేదనలో సీసీ కెమెరాలు, డాగ్ స్క్వాడ్ ద్వారా కీలక ఆధారాలు సేకరించామని, వాటి ఆధారంగానే కేసును ఛేదించగలిగామని తెలిపారు. చోరీ కేసును ఛేదించిన పోలీసులకు జిల్లా ఎస్పీ రివార్డులు అందించారు. జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నివాస గృహాలు, వ్యాపార సముదాయాల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే 100 కు కాల్ చేయాలని జిల్లా ఎస్పీ కోరారు.

## అందరికీ న్యాయం చేస్తాం, కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయండి

**- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు - పోటీలో ఉన్న రెబల్స్ కు విత్ డ్రా చేసుకున్న నాయకులకు భరోసా**

**సూర్య కరీంనగర్**

వివిధ డివిజన్లలో పార్టీ టికెట్ ఆశించి టికెట్ రాక పోవడంతో రెబల్స్ గా పోటీ లో ఉన్న అభ్యర్థులు మరియు నామినేషన్ వేసి ఉపసంహరించుకున్న నాయకులకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని అందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ లో మంత్రి శ్రీధర్ బాబు ను కలిసారు. ఈ సందర్భంగా పలువురు మంత్రి శ్రీధర్ బాబుతో నాయకులు మాట్లాడుతూ కష్ట కాలంలో పార్టీ కోసం పని చేసినం మాకు పార్టీ టికెట్ రాకపోవడం బాధాకరమని అని అన్నారు. ఏదో విధంగా అందరికీ అవకాశం కల్పించి అందరికీ న్యాయం చేస్తామని పార్టీ నిర్ణయానికి కట్టుబడి



పనిచేయాలని మీమీ డివిజన్లలో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని పార్టీ అందరికీ న్యాయం చేస్తుందని శ్రీధర్ బాబు సూచించారు. ఈ సమావేశంలో ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. వివిధ డివిజన్ల నుండి నాయకులు షబానా మహమ్మద్, కుదురత్ ఉన్నీసా బేగం, ఖంరోద్దీన్ చర్ల పద్మ, గడమల్ల శ్రీనివాస్, ముల్కల కవిత, అస్తాపురం రమేష్, యనమల మంజుల, జిడి రమేష్, చాంద్ పాషా ఉప్పరి అజయ్, గంగుల దిలీప్, సుదర్శన్, హనీఫ్, యోనా తదితరులు పాల్గొన్నారు.

## హామీల అమలులో విఫలమైన కాంగ్రెస్, బిజెపిలను ఓడించండి

**- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**సూర్య, హుజురాబాద్**



ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని బుట్ట దాఖలు చేశాయని, ప్రజలను వంచించిన కాంగ్రెస్, బిజెపి లను ఈ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని బోర్నపల్లిలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. 12,14,24వ వార్డుల బిఆర్ఎస్ అభ్యర్థులు వర్దినేని రవీందర్ రావు, కేశబోయిన స్వామి, కేశబోయిన ఒదెలు గెలుపు కోసం ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలు ఒకటీ నెరవేర్చలేదని అన్నారు. మాజీ సిఎం కేసీఆర్ రైతును రాజు చేస్తే కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుకు రైతుబంధు ఇవ్వకుండా అష్ట కష్టాలు పెడుతున్నాడని అన్నారు. ఇచ్చిన 420 హామీలలో ఒకటి అమలు పరచక కాంగ్రెస్ పార్టీ 420 లాగా ప్రవర్తిస్తుందని ఎద్దేవా చేశారు. పరిపాలన చేతగాక రేవంత్ రెడ్డి పూర్తిగా రాష్ట్రాన్ని గాలి కొదిలేశారని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఇచ్చిన హామీలను మరిచిపోయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతికి కేంద్రం పరోక్షంగా మద్దతు వస్తుందన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి లను చిత్తుగా ఓడించాలని ఆయన కోరారు. హుజురాబాద్ అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ అభ్యర్థులనే గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇంచార్జి పన్యాల భూపతి రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, కట్కూరి మల్లారెడ్డి, పోల్సాని రామారావు, ఎడవెల్లి కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతుల భవిష్యత్తుకు ప్రకృతి వ్యవసాయమే మార్గం

**- జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్ సూచన**

**సూర్య కొడిమ్యాల**



రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని విస్తృతంగా స్వీకరించాలని జిల్లా వ్యవసాయ ధికారి భాస్కర్ పిలుపునిచ్చారు. కొడిమ్యాల మండలం శ్రీరాములపల్లి గ్రామంలో నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫార్మిం గ్ (NMNF) పథకం కింద రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గోగూరి గోపాల్ రెడ్డి ఫారాన్ని జిల్లా వ్యవసాయాధికారి సందర్శించి, అక్కడ చేపడుతున్న ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ, మండలంలో ఒక క్లస్టర్‌ను ఎంపిక చేసి రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. సేంద్రీయ కూరగాయల సాగు, డ్రాగన్ ఫ్రూట్, ఆయిల్ పామ్ తోటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ప్రకృతి వ్యవసాయం వల్ల భూసారాన్ని కాపాడుకోవడంతో పాటు తక్కువ పెట్టుబడితో నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని ఆయన వివరించారు. రసాయన ఎరువులపై ఆధారపడకుండా పర్యావరణహిత సాగు విధానాలను అనుసరి ంచాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ రాజుల నాయు డు, టెక్నికల్ ఏవో శ్రీనివాస్, ఏఈఓ రాజేష్, పలువురు రైతులు పాల్గొన్నారు.

## అంత్యక్రియల్లో....మంత్రి శ్రీధర్ బాబు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం కలవచర్ల గ్రామానికి చెందిన బాదం రవి కిరణ్ అంత్యక్రియలు గురువారం జరిగాయి. రాష్ట్ర ఐటీ శాఖ మాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఈ అంత్యక్రియల్లో పాల్గొన్నారు. యువకుని మరణం తీరని లోటు అన్నారు. ప్రభుత్వం పరంగా యువకుడి కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి, కాంగ్రెస్ నాయకులు ఒర్రె సదయ్య, బుద్దుల రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



# అభ్యర్థులకు అవగాహన సదస్సు

## - నియమావళి తప్పనిసరి - మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 36 వార్డులకు పోటీ చేస్తున్న అభ్యర్థులకు గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల జనరల్ అబ్జర్వర్ పద్మజ రాణి, ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్ సుజాత పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎన్నికల అధికారి, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ పాల్గొని అభ్యర్థులకు కీలక సూచనలు చేశారు. కమిషనర్ మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలోని 36 వార్డులకు గాను మొత్తం 157 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారని తెలిపారు. ఈ నెల 11న ఉదయం 7:00 గంటల నుండి సాయం



త్రం 5:00 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, అభ్యర్థులందరూ ఎన్నికల నియమావళిని (వీశీఎవశ్రీ జశీఎవ శీట జశీఎఅబషేఎ) కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. అభ్యర్థులు తాము చేసే ఎన్నికల ఖర్చు వివరాలను ఎప్పటికప్పుడు ఎన్నికల అబ్జర్వర్లకు లేదా వారి అసిస్టెంట్లకు సమర్పించాల్సి తెలిపారు. ఎన్నికల ప్రచారం కోసం ఉపయోగించే వాహనాలకు మున్సిపల్ కార్యాలయం నుండి ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. పోటీ చేసే అభ్యర్థులు, వారి ఏజెంట్లు తమ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించి గుర్తింపు కార్డులు (ID Cards) పొందాలి. ఓటింగ్ రోజున రిటర్నింగ్ అధికారి అనుమతి ఉన్న వారు మాత్రమే పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లడానికి అనుమతి ఉంటుందని కమిషనర్ స్పష్టం చేశారు. 36 వార్డులకు సంబంధించిన ఓటర్ చిట్టీలను వార్డ్ ఆఫీసర్లు, మెప్మా ఆర్పీలు మరియు బూత్ లెవల్ ఆఫీసర్ల (BLO) ద్వారా ఇంటింటికీ పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. ఎన్నికల విధుల్లో ఉండే ఉద్యోగుల కోసం పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించినట్లు కమిషనర్ తెలిపారు.

# భూములు ఇవ్వం...ఇండ్లు ఇవ్వం

## - అధికారులను నిలదీసిన బుధవారంపేట గ్రామస్థులు - మిస్ అయిన గృహాల దరఖాస్తులు అందించండి...మాలోత్ శ్రీరామ్

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి ఆర్జీ–3 యాజమాన్యం ఓసీపీ–2 విస్తరణ కొరకు తొలగిస్తున్న బుధవారంపేట గ్రామంలోని గృహాలన్నిటికి పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. గురువారం బుధవారంపేట గ్రామంలో సింగరేణి భూసేకరణ అధికారి మాలోత్ శ్రీరామ్ ఆధ్వర్యంలో గ్రామ సభ జరిగింది. గ్రామంలో నిర్మించుకున్న పాత, కొత్త ఇండ్లకు పూర్తి స్థాయిలో పరిహారం చెల్లించాలని భూ నిర్వాసితులు డిమాండ్ చేశారు. ఆర్జీ--3 డివిజన్ ఓసీ--2 విస్తరణలో భాగంగా జరుగుతున్న భూ సేకరణకు సంబంధించి తమ నివాసాలు కోల్పోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారంపేట పరిధిలోని తెనుగు వాడ లో 30.30 ఎకరాల భూమికి జనవరి నెలలో భూసేకరణకు ప్రిలిమినరీ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ క్రమంలో మిస్ అయిన గృహాలకు దరఖాస్తులు ఇవ్వాలని, విచారణ జరిపి పరిశీలిస్తామని భూసేకరణ అధికారి మాలోత్ శ్రీరామ్ అన్నారు. 171 దరఖాస్తులు అందాయి. ఈ సమావేశంలో మండల తహసీల్దార్ పర్వంది సుమన్, ఎస్టేటు జీఎం మొలంగూరి రామ్మోహన్, ఆర్జీ--3 ఎస్టేట్ అధికారి కనవేన ఐలయ్య, ఎంపిడిఓ బద్రి శైలజారాణి, ఎస్ఐ శ్రీనివాస్, సర్పంచ్ కన్నూరి రవీందర్, ఉపసర్పంచ్ బుద్దార్తి విజయ-



బుచ్చయ్య, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబీరుద్దీన్, జూనియర్ ఎస్టేట్ ఆఫీసర్ ఆకుల శ్యామల, డిప్యూటీ తహసీల్దార్ సుదాటి కోటేశ్వరరావు, ఆర్ఐ పోషన్న, తదితరులు పాల్గొన్నారు.

**- వినతి పత్రం అందించిన గ్రామస్థులు:-**

రామగిరి మండలం తెనుగుపల్లి (బుధవారం పేట) రెవెన్యూ గ్రామంలో గల భూములు, 350 నివాసాల సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారి కి వినతిపత్రం అందించి కలెక్టర్ కి అందజేయాలని కోరారు. తెనుగుపల్లి (బుధవారం పేట) రెవెన్యూ గ్రామానికి సింగరేణి సంస్థ వారు తమరికి రిక్విజేషన్ లెటర్ పెట్టడం జరిగిందని, అట్టి రిక్విజేషన్ అనుసరించి ఎల్ఏఆర్ఆర్ యాక్ట్–2013 లో సెక్షన్–4, సెక్షన్–9ను అనుసరించకుండా చట్ట విరుద్ధంగా 34 ఇండ్లకు మాత్రమే సెక్షన్–11(1) ప్రకారం నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. అట్టి నోటిఫికేషన్ జారీచేసిన తదనంతరము గ్రామ సభ నిర్వహించడం చట్ట విరుద్ధమని, మా 350 ఇండ్లను నోటిఫికేషన్ లో చూపకుండా ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని, దీనికి ముందు 708.16 ఎకరాల భూమికి No.07/2015 vide proc. No. LR No.B2/189/2010, తేది: 26-09-2015 న. WP NO.22619 & 2142 OF 2018, 3960 OF 2016, 12822 & 15844 OF 2018, 28556 ఆఫ్ 2016 & 33571 OF 2015 ద్వారా హైకోర్టు న్యాయమూర్తి రద్దుపరచడమైనదని తెలిపారు. తెనుగుపల్లి గ్రామం లో వెనుకబడిన కులాలు, షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలు ఇండ్లు కట్టుకొని నివసిస్తున్నారని, ఇట్టి వ్యవసాయ భూమిలో కొందరు రైతులు అవసర నిమిత్తం అమ్ముకాలు, కొనుగోలు జరిగాయన్నారు. కాని హైకోర్టు ఆదేశాలు దిక్కరిస్తూ రెవెన్యూ మరియు సింగరేణి అధికారులు మా యొక్క భూములు సింగరేణి పేరుమీద ఉన్న వాటిని మా పేర్ల మీద రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయకుండా,మాకు ఇంటి పర్మిషన్స్, ఇంటి కరెంటు మీటరు సాంక్షను ఇవ్వకుండా మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తూ, కోర్టు ఆదేశాలను దిక్కరిస్తూ మా యొక్క వ్యవసాయ భూములను, ఇండ్లను, ఖాళీ స్థలాలను స్వాధీనపరచుకోవాలని చూస్తున్నారని తెలిపారు.

# పుష్కరాలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

## - సమ్మక్క సారలమ్మ జాతర, గోదావరి పుష్కరాల స్థలాలు పరిశీలన - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**సూర్య, సెంటినరీ కాలనీ**

పుష్కరాలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అంతర్గాం మండలంలోని గోలివాడ, రామగుండం, గోదావరిఖని సమ్మక్క-సారలమ్మ టెంపుల్, రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలోని లక్ష్మీ నరసింహాస్వామి టెంపుల్ , మంథని గౌతమేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గోలివాడ సమ్మక్క సారలమ్మ జాతర వద్ద రోజుకు 30 వేల భక్తులు వస్తారని అంచనా తో శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. గోదావరిఖని



సమ్మక్క సారలమ్మ జాతర వద్ద 50 శాతం వరకు శాశ్వత పనులు పూర్తయ్యాయని, అక్కడ స్నానాల ఘాట్, ఘాట్ నిర్మాణం పనులు ఉన్నాయని,స్థలం ఏర్పాటు మొదలగు పనులు రోజుకు లక్ష భక్తులు వచ్చిన తట్టుకునేలా చేపట్టాలన్నారు. సుందిళ్ల గ్రామంలోని లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం వద్ద రోడ్ల మరమ్మత్తు పనులు, బ్యారేజీ వద్ద రోడ్డు డబుల్ లైన్ చేయాలన్నారు. మంథని గౌతమేశ్వర ఆలయం వద్ద గోదావరి పుష్కరాల సమయంలో రోజుకు రెండు లక్షల వరకు భక్తులు వచ్చే అవకాశం ఉందని , ఇక్కడ సురబండేశ్వర్ స్వామి టెంపుల్ నుండి శివాలయం వరకు ఉన్న ఘాట్ వద్ద ఇన్ ఽ ఔట్ ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీవోలు బి.గంగయ్య, సురేష్, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ, ఇ.వై.టీం. తఃరీ ఖాన్, జైదీప్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సారు ఇటుకేసి చుడండి.!

### - వంతెన మూల మలుపుల వద్ద సైన్ బోర్డులు ఎక్కడ..?
### - వంతెన మూల అంచు కోతకు గురి..
### - గతంలో ప్రమాదాలకు గురైన పట్టింపు లేదా..

**సూర్య వీర్లపల్లి**



వీర్లపల్లి మండల కేంద్రంలో గత ప్రభుత్వ ఆయాంలో వంతెన నిర్మించారు.అయితే నిత్యం వందలాదిమంది ప్రయాణికులు వంతెనగుండ ప్రయాణిస్తూ ఉంటారు.వంతెన పైనుంచి మూల మలుపు వద్ద ఏర్పాటు చేసిన వంతెన రక్షణ గోడలు చిన్నపాటిగా ఉండడం,సైన్ బోర్డులు ఏర్పాటు చేయకపోవడం, వంతెన మూల అంచు కోతకు గురి అవడంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయి.రోడ్డుకు ఇటువైపు,అటువైపు సుమారు 50 మీటర్ల కిందికి ఉంటుంది.రక్షణ గోడలు చిన్నగా ఏర్పాటు చేయడంతో గతంలో ఓ ప్రయాణికుడు రాత్రివేళ ప్రమాదవశాత్తు కింద పడి ప్రమాదంకు గురికావడం జరిగింది. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు స్పందించి వెంటనే వంతెన వద్ద సూచన బోర్డులు, వంతెన గోడలను పెద్దదిగా ఏర్పాటు చేయాలని ప్రయాణికులు,గ్రామస్తులు కోరుతున్నారు.

### ముంపు గ్రామాల సమస్యలపై.. సీఎం మాట్లాడకపోవడం హాస్యాస్పదం..

**- బిఆర్ఎస్ నాయకులు అనుమల భాస్కర్..**

**సూర్య, బోయినపల్లి..**



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం చొప్పదండి నియోజకవర్గం గుమలాపూర్ కు వస్తున్నారంటే చొప్పదండి నియోజకవర్గంలోని మిడ్ మానేరు ముంపు గ్రామాల ప్రజలకు ఐదు లక్షల 4 వేల రూపాయలు ఇస్తా అని చెప్తాడేమో అని ముంపు గ్రామాల ప్రజలందరూ ఆశపడ్డారని బోయినపల్లి మండలం నిలోజిపల్లి బిఆర్ఎస్ నాయకులు సర్పంచ్ అనుముల భాస్కర్ అన్నారు. ముంపు గ్రామాల సమస్యలపై మాట్లాడకపోవడం హాస్యాస్పదంగా ఉంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నేను సీఎం అయిన వెంటనే ఐదు లక్షల నాలుగు వేలు ఇప్పిస్తా అని చెప్పినాడు.ఇప్పుడు కనీసం ముంపు గ్రామాలను పట్టించుకునే నాథుడు కూడా లేడు మిడ్ మానేరు సమస్యలు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు దాటింది ఒక్క రూపాయి కూడా మిడ్ మానేర్ ప్రజలకు ఇవ్వలేదు. ఏదో తప్పుడు సమాచారం ఇస్తే దాన్ని పట్టుకొని మాట్లాడరూ. ఇప్పటికైనా ముఖ్యమంత్రి మిడ్ మానేరు సమస్యలు నెరవేర్చాలని లేని ఎడల ఆందోళన చేస్తామన్నారు.

## మామిడి తోటల్లో సస్య రక్షణ చర్యలను చేపట్టాలి.

**సూర్య, రాయికల్**



మామిడి తోటల్లో సస్య రక్షణ చర్యలను చేపట్టాలనినియోజకవర్గం ఉద్యాన వన శాఖ అధికారి కందుకూరి స్వాతి అన్నారు.రాయికల్ మండలంలోని పలు గ్రామాల్లోని మామిడి తోటలను పరిశీలించి, ప్రస్తుతం చేపట్టే సస్య రక్షణ చర్యలను రైతులకు వివరించారు.ప్రస్తుతం మామిడి తోటలు పిందె కట్టే దశలో ఉన్నాయని,ఈ సమయంలో నీటి ఎద్దడికి గురిచేయకుండా సక్రమంగా నీటి తడులు అందించాలన్నారు.లేనిచో కట్టిన పిందె రాలిపోయే అవకాశం ఉంటుందని, తేనెమంచు పురుగు,తామర పురుగు వంటి రసం పీల్చు పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్న తోటల్లో ఇమిడాక్లోప్రిడ్ 4ఎం.ఎల్ లేదా తయోమెథక్సిమ్ 4గ్రాములు,వేపనూనె, 20 ఏం. ఎల్ 10 లీటర్ల నీటికి కల్పి స్ప్రే చేయాలి.బూడిద తెగులు ఆశించిన తోటలకు హెగ్జాకోనాజోల్ 20 ఎం.ఎల్ 10 లీటర్ల నీటికి కల్పి స్ప్రే చేయాలన్నారు.పిందె బఠాణి సైజు దశలో పిందె రాలడాన్ని నివారించుటకు ప్లానోఫిక్స్ అనే హార్మోనును 2.5ఎ్రఖ 10 లీటర్ల నీటికి కల్పి స్ప్రే చేయాలి. పిందెలు నిమ్మకాయ సైజు దశలో ఉన్నప్పుడు కాయ సైజు త్వరగా పెరగడానికి 13–0–45 100 గ్రాములు 10 లీటర్ల నీటికి కల్పి స్ప్రే చేయాలని తెలిపారు.వీరి వెంట రాయికల్ ఉద్యాన విస్తరణ అధికారి రాజేష్,రైతులు పాల్గొన్నారు.

## కోతుల దాడిలో గృహిణికి తీవ్ర గాయాలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలో గురువారం రాత్రి ప్రతాప వాడకు చెందిన ప్రతాప చంద్రకళ అనే గృహిణి పై ఒక్కసారిగా పది కోతులు దాడి చేసి గాయపరిచాయి. ఈ సంఘటనలో చంద్రకళకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆమెను ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్లి చికిత్స చేయించారు. కోతుల బెడద తీవ్రంగా ఉందని ప్రతిరోజు ఏదో ఒక వీధిలో కోతుల దాడిలో గాయపడ్డ వారు ఉంటున్నారని, ప్రజల రక్షణ కోసం మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# భూ భారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి....

**- అదనపు కలెక్టర్ బి.ఎస్ లత**

**సూర్య, గొల్లపెల్లి**

భూ భారతికి సంబంధించిన పెండింగ్ అంశాలను వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ బి ఎసు లత అన్నారు.గురువారం రోజున జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం తహసిల్దార్ కార్యాలయంను జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్ లత ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓటరు జాబితా సవరణ మరియు ఇరిగేషన్ ట్యాంక్స్ సెన్సెక్స్ సంబంధించిన అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి. ఎస్ లత మాట్లాడుతూ నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. మీసేవ సర్టిఫికెట్లను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సర్టిఫికెట్ల ప్రజలకు అందించవలసిందిగా అధికారులకు ఆదేశించారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం జరిగిన బిఏలువో, జిపివోలా సమావేశంలో మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో బి.ఎల్.ఓల పాత్ర కీలకమని, ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన 18 సంవత్సరాలు నిండిన



ప్రతి ఒక్కరి ఓటరు నమోదు చేయాలని మరియు వివరాలు సరిచూడాలన్నారు.అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చూడాలన్నారు. అనర్హుల పేర్లను నిబంధనల మేరకు తొలగించాలని సూచించారు. వయస్సు, చిరునామా వంటి వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలన్నారు. ఫోటోలు మరియు ఆధార పత్రాలను పరిశీలించాలని తెలిపారు. ఫారమ్ 6, 7, 8లను సక్రమంగా స్వీకరించా లన్నారు.స్వీకరించిన దరఖాస్తులను సకాలంలో ప్రాసెస్ చేయాలన్నారు.డూప్లికేట్ నమోదులు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఓటర్లకు అవసరమైన అవగాహన కల్పించాలని సూచించారు.ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలన్నారు. మొబైల్ యాప్‌ల ద్వారా డేటా అప్‌లోడ్ చేయాలన్నారు. పారదర్శకతతో విధులు నిర్వర్తించాలని సూచించారు. అందరు సమన్వయంతో పని చేస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. పట్టణ,గ్రామ మరియు వార్డు స్థాయిలో పర్యవేక్షణ పెంచాలన్నారు. ప్రత్యేక డ్రైవ్‌లను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు విలువైనదని గుర్తు చేశారు.ఎన్నికల స్వచ్ఛతకు అందరూ సహకరించాలని కోరారు.బాధ్యతాయుతమైన పని విధానం అవసరమన్నారు.లక్ష్యాల సాధనకు కృషి చేయాలన్నారు.అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించాలని చెప్పారు.నివేదికలను సమయానికి సమర్పించాలన్నారు.ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు.తదనంతరం గ్రామాల్లోని చెరువుల యొక్క గణాంకాలు నీటి పారుదల శాఖ తో సమన్వయం చేసుకుంటూ పారదర్శకంగా ఉండేలా చూడాలని జిపివోలను ఆదేశించారు.ఈ సమావేశంలో గొల్లపెల్లి తహసీల్దార్ అబ్దుల్ మాజిద్, రెవెన్యూ సిబ్బంది, జీపివోలు, బి ఎల్ వో లు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ దే పైచేయి

**- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించబోతుందని, పెద్దపల్లి పట్టణాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతామని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ధీమా వ్యక్తం చేశారు. గురువారం పట్టణంలోని పలు వార్డుల్లో ఆయన ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని 23,4 వ వార్డు లలో పర్యటించి కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల అభ్యర్థులు తాడూరి శ్రీమన్ నారాయణ, కొమ్ము సుధాకర్ లకు మద్దతుగా ఆయన ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన స్వల్ప కాలంలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహాలక్ష్మి పథకం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ వంటి విప్లవాత్మక నిర్ణయాలను అమలు చేసిందని గుర్తుచేశారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, సంక్షేమం మరియు అభివృద్ధిని రెండు కళ్లలా చూసుకుంటూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని కొనియాడారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులు, పేదలు తీవ్ర అన్యాయానికి గురయ్యారని మండిపడ్డారు. ఎన్నికలు రాగానే బిఆర్ఎస్, బిజెపి నాయకులు మాయమాటలతో ప్రజల ముందుకు వస్తున్నారని, వారిని నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి కౌన్సిల్‌కు పంపాలని ఆయన పిలుపునిచ్చారు. 11న జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ 'చేతి' గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు , వార్డు ఇంచార్జులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు చేసిందేమి లేదు

**- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**సూర్య ధర్మపురి**

గడిచిన రెండేళ్ల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ధర్మపురికి ప్రజలకు చేసిందేమిలేదని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం పట్టణంలోని 11 వార్డు అభ్యర్థి ఎల్లాల వెన్నెల-శ్రీకాంత్ రెడ్డి, 12 వార్డు అభ్యర్థి అనూష-అశోక్ అభ్యర్థుల తరఫున మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఇంచార్జి రఘువీర్ సింగ్ లు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ ధర్మపురి పట్టణంలో రెండు సంవత్సరాల క్రితం బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిలిచిన పనులు ఎక్కడ ఆగిపోయాయో అక్కడే ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న మంత్రి ఇక్కడ తట్టెడు మట్టి కూడా పోయలేదన్నారు.గురుకులాలను పూర్తిగా నిర్వీర్యం చేసి, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పేరుతో శంకుస్థాపన చేశారనీ అన్నారు. రాష్ట్రంలో గురుకుల పాఠశాలల్లో ఇప్పటికీ 110 మంది విద్యార్థులు పలు కారణాలతో చనిపోతే ఒక్క రివ్యూ కూడా చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో రాష్ట్ర ప్రజలను ఆశ పెట్టి ఓట్లు వేయించుకుని గద్దెనెక్కిందని అన్నారుప్రజలు ఆశపడి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారన్నారు. .ప్రజలు ఆశపడడం తప్పు కాదు కాంగ్రెస్ పార్టీ మోసం చేయడం తప్పని తెలిపారు.ప్రస్తుతము రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం కాదు రాక్షస పాలన నడుస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ప్రజలకు



చేసింది ఏమీ లేదని, రాష్ట్రంలో ఏవర్గం కూడా సంతోషంగా లేదని అన్నారు. ఈ ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు వేస్తే వారి పరిపాలన బాగుందని, ఒప్పుకున్నట్లేనని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే ఇదే మంచి సమయమని ఆయన అన్నారు. వీరి వెంట టిఆర్ఎస్ నాయకులు అయ్యోరి రాజేష్ వడ్నాల మల్లేశం స్తంభంకాడి మహేష్, ఆయా వార్డు కౌన్సిలర్ సభ్యులు పాల్గొన్నారు.

# రాజాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి పై డిఎల్పీఓ విచారణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలోని రాజాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం డిఎల్పీఓ కొమురయ్య విచారణ చేపట్టారు. డిసెంబర్ 30వ తేదీ, జనవరి 1వ తేదిన పంచాయతీ కార్యదర్శిపై గ్రామ సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య కలెక్టర్ కు, డీపీఓకు ఫిర్యాదు చేశారు. కార్యదర్శి ఇంటి పన్నులు వసూలు చేసి గ్రామ అభివృద్ధి కోసం కాకుండా సొంత అవసరాలకు వాడుకున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో డిఎల్పీఓ విచారణ చేపట్టారు. గ్రామ సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య మాట్లాడుతూ గత సర్పంచుల పదవీకాలం ముగిసిన తర్వాత పంచాయతీ సెక్రటరీ కనీస అభివృద్ధి పనులు చేపట్టకుండా బిల్లులు సొంతంగా వాడుకున్నారన్నారు. అంతేకాకుండా పంచాయతీ సిబ్బందిని బెదిరింపులకు గురి చేస్తూ వారిపై పలుమార్లు చేయి కూడా చేసుకున్నాడని అధికారికి వివరించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బంది కూడా పంచాయతీ కార్యదర్శి తమపై చేయి చేసుకున్నాడని డిఎల్పీఓ కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. రాజాపూర్ గ్రామంలో కలెక్టర్ పర్యటన ఉన్న కనీస ఏర్పాట్లు చేయకుండా చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కార్యాలయానికి ఆలస్యంగా వచ్చాడని వివరించారు. ప్రోటోకాల్ విస్మరిస్తూ సర్పంచ్ కు గానీ సర్పంచ్ పేరుతో కానీ కనీస సమాచారం ఇవ్వకుండా ఇష్టారీతిన వ్యవహరిస్తున్న పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని అన్ని ఆధారాలతో డిఎల్పీఓ కు సర్పంచ్ విజ్ఞప్తి చేశారు. గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, సిబ్బంది సమాధానాలు విన్న డీఎల్పీఓ దీనిపై కలెక్టర్ కు నివేదిక అందజేస్తానని వెల్లడించినట్లు సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ పుల్లెల సతీష్,ఉప సర్పంచ్ శ్రీకాంత్ ,వార్డు మెంబర్ లు:సుజాత శేషి కుమార్, హఫీజ్,కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు :కల్వ శ్రీనివాస్ వెంకటిసంతోష్, (సంతు)కొమురయ్య,కుమార్, సుమన్, రాజమల్లు,అభి,అశోక్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో ముగ్గురికి జీవిత ఖైదు. ఒక్కొక్కరికి 4,500 జరిమానా.

**- కీలక తీర్పును వెలువరించిన ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ జడ్జి రత్న పద్మావతి. - నేరం చేసిన వారు శిక్ష నుండి తప్పించుకోలేరు.**

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్.**

**సూర్య జగిత్యాల**

యువకుడి హత్య కేసులో ముగ్గురు నిందితులకు ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ జడ్జి రత్న పద్మావతి జీవిత ఖైదు శిక్షతో పాటు ఒక్కొక్కరికి 4,500 రూపాయల జరిమానా విధిస్తూ కీలక తీర్పు వెలువరించారు.ఈ కేసుకు సంబంధించి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం గొల్లపల్లి మండలం అగ్గిమల్ల గ్రామానికి చెందిన లక్ష్మి తన కుమారుడు తరువేని వెంకటేష్ (26) హత్యకు గురైన విషయమై గొల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వెంకటేష్ ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తూ మల్కాపురం ప్రాంతంలో నివాసం ఉండేవాడు.2021 అక్టోబర్ 18న మధ్యాహ్నం వెంకటేష్ ఫోన్ మాట్లాడుకుంటూ ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. అనంతరం కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేయగా, గ్రామ శివారులోని పొలం సమీపంలో వెంకటేష్ గొంతు కోసి హత్య చేయబడిన స్థితిలో శవం కనిపించింది. పోలీసుల దర్యాప్తులో, మృతుడు వెంకటేష్‌కు గ్రామానికి చెందిన కొలగాని రాజేందర్‌తో గతంలో వివాదం ఉన్నట్లు గుర్తించారు. ఆ ద్వేషంతోనే రాజేందర్ తన సహచరులు కస్తూరి మల్లేష్, అవుల కిరణ్ కుమార్‌లతో కలిసి వెంకటేష్‌ను హత్య చేసినట్లు నిర్ధారించారు.మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు గొల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయగా, ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ కోటేశ్వర్ కేసును సమగ్రంగా దర్యాప్తు చేసి నిందితులు కొలగాని రాజేందర్, కస్తూరి మల్లేష్ , అవుల కిరణ్ కుమార్ లను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు.ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ మల్లికార్జున్, కోర్ట్ డ్యూటీ అధికారులు సాక్షులను ప్రవేశపెట్టి, కీలకమైన సాక్ష్యాధారాలను కోర్టుకు సమర్పించారు. వాటిని సమగ్రంగా పరిశీలించిన కోర్టు, ముగ్గురు



నిందితులపై నేరం రుజువైనట్లు నిర్ధారించి జీవిత ఖైదు శిక్షతో పాటు, జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరని, పోలీసులు, ప్రాసిక్యూషన్ సమన్వయంతో పటిష్టమైన దర్యాప్తు, న్యాయ నిరూపణ ద్వారా తప్పనిసరిగా నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు.ఈ కేసులో నిందితులకు శిక్ష పడటంలో కృషి చేసిన పీపీ మల్లికార్జున్, దర్యాప్తు అధికారి ఇన్స్పెక్టర్ కోటేశ్వర్, సి ఎం ఎస్ ఎస్.ఐ శ్రీకాంత్, కానిస్టేబుల్ ఎం. కిరణ్ కుమార్, కోర్టు కానిస్టేబుల్ శ్రీధర్‌లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

# ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య కోనరావుపేట**



ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ జలగం అరవింద్ రావు అన్నారు . మండలంలోని కొలనూర్ గ్రామంలో ఉపాధి హామీ పనులను గురువారం ఆయన ప్రారంభించారు. ప్రభుత్వం ఉపాధి కూలీలకు పని కల్పిస్తూ వారికి చేదోడుగా నిలుస్తుందన్నారు. ఇక్కడ ఉపసర్పంచ్ బాబు, ఫీల్ అసిస్టెంట్ చందు తదితరులు ఉన్నారు.

# యమ లోకానికి 'కేర్ ఆఫ్ అడ్రస్'గా మారిన వీణవంక రహదారులు

## - ఇసుక లారీలే యమదూతలుగా మారిన వైనం - యమ లోకానికి ప్రత్యక్ష ద్వారం





**సూర్య, వీణవంక**

వీణవంక మండలం ప్రజల జీవనం నిత్యం ప్రాణాల గండంలో సాగుతోంది. కారణం... నియంత్రణలేని ఇసుక లారీలు. రోడ్లన్ని లారీలతో నిండిపోయి, సాధారణ వాహనాలు ప్రయాణించాలంటే భయం తప్పడం లేదు. ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని రోడ్డెక్కాల్సిన పరిస్థితి నెలకొంది.రోడ్డు పక్కన ఉన్న ఇళ్లు పూర్తిగా దుమ్ము, దూళితో కప్పివేయబడ్డాయి. తలుపులు మూసుకున్నా దుమ్ము లోపలికి వస్తోందని, పిల్లలు, వృద్ధులు శ్వాస సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అత్యవసర వాహనాలు, అంబులెన్సులు, ఫైర్ వాహనాలు వెళ్లాలన్నా కనీసం రోడ్డు ఖాళీ లేకుండా ఇసుక లారీ డ్రైవర్లు ఇష్టానుసారంగా వాహనాలు నిలుపుతున్నారు.పార్కింగ్ సూచికలు లేకుండా, రోడ్డు మీదే లారీలు నిలిపివేయడం వల్ల ఇప్పటికే అనేక ప్రమాదాలు జరిగాయి. అయినా సంబంధిత అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టే వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇసుక లారీలు రోడ్డు మీద కనిపించకుండా నిలిచిపోవడం వల్ల రాత్రి వేళల్లో ప్రమాదాల ముప్పు మరింత పెరుగుతోంది.“ ఇది రోడ్ భద్రతా...? లేక ప్రజల ప్రాణాలతో చెలగాటమా...?” అని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇసుక లారీలపై పర్యవేక్షణ ఎవరి బాధ్యత...? రోడ్డును గోదాములా మార్చిన లారీ యజమానులపై చర్యలు ఎప్పుడు...? ప్రమాదం జరిగాకే అధికారులు స్పందిస్తారా...? వీణవంక మండలం యమలోకానికి కేర్ ఆఫ్ అడ్రస్ గా మారకుండా ఉండాలంటే తక్షణ చర్యలు, లారీ నియంత్రణ, రోడ్ భద్రత అమలు తప్పనిసరి అని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## తెలంగాణాలో రాజాకార్ల పాలన కొనసాగుతుంది

### చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

**సూర్య గంగాధర**



తెలంగాణాలో రాజాకార్ల పాలన కొనసాగుతుందని చొప్పదండి మాజీ శాసనసభ్యుడు సుంకె రవిశంకర్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొప్పదండి నియోజకవర్గ పర్యటనలో భాగంగా పోలీసులు మాజీ ఎమ్మెల్యేసుంకె రవిశంకర్ గృహ నిర్బంధించిన సందర్భంగా మాట్లాడుతు ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ భ్రష్టు పట్టిస్తున్నారన్నారని అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రతిపక్షనేతలను అరెస్టులు చెపిస్తే తప్పా బయట తిరగలేని పరిస్థితిలో కాంగ్రెస్ సీఎం, ఎమ్మెల్యేలదని అన్నారు.ప్రజలను మోసగించి అబధపు హామీలతో అందలం ఎక్కితే ఇదే పరిస్థితి పడుతోంది అని ఆయన అన్నారు.ఎన్నికల సమయం లో కానిసం ప్రతిపక్ష నేతలకు ప్రచారం చేసుకునే అధికారం లేదు తెలంగాణలో ఇంతటి ధౌర్భాగ్య పరిస్తితి తెలంగాణలో దాపురించిందని అన్నారు.ఇధే పనిగా హౌస్ అరెస్టు చేస్తే ఊరుకునేది లేదు అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు.

## ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లతో మండల విద్యాధికారులు సమావేశం

**సూర్య మేడిపల్లి/ భీమారం**



స్థానిక మేడిపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం రోజు మేడిపల్లి భీమారం రెండు మండలాల ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు, గణితం, ఇంగ్లీష్ బోధించే ఉపాధ్యాయుల తో రాబోయే 26 వ తేదీ దేశవ్యాప్తంగా మూడవ తరగతి విద్యార్థులకు జరిగే సర్వే ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ ఉంటుందని, దీని కొరకు మూడవ తరగతి విద్యార్థులను ఇప్పటినుండే సన్నద్ధం చేయాల ని కోరుతూ ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీస్ లో శిక్షణ పొందిన రిసోర్స్ పర్సన్ లు ఆంగ్లము, గణితము లో విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా ఏ విధంగా బోధించాలో వివరించారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి, భీమారం రెండు మండలాల మండల విద్యాధికారులు ఆకుల లక్ష్మి నర్స య్య, మధుసూదన్ రెడ్డి, లు కాంప్లెక్స్ హెడ్మాస్టర్ హమీద్, రెండు మండ లాల ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్ లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గణేష్ యూత్ ఆధ్వర్యంలోపిచ్చి మొక్కల తొలగింపు

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండలంలోని సూరారం గ్రామంలో 6వార్డులో గ్రామపంచాయతీ వెళ్లే,దారికి ఇరువైపు మూల మలుపు కొడాలి వద్ద పిచ్చి మొక్కలు పెరిగి రోడ్డుపైకి రావడంతో ప్రయాణికులకు, గ్రామ ప్రజలకు ఇబ్బంది కలుగుతుందనీ రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉందని గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రోడ్డుకి ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను తమ సొంత ఖర్చులతో తొలగించారు. గణేష్ యూత్ ను గ్రామ ప్రజలు ప్రయాణికులు అభినందించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కట్కూరి గణేష్, చెల్పురి రమేష్,కట్కూరి శేఖర్,బండారి రాకేష్,బండారి సంతోష్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## అధ్యాత్మికతను పెంపోందించేందుకే స్వరాభిషేకం

### - అయ్యప్ప గురుస్వామి బండారు లక్ష్మీనారాయణ

**సూర్య జగిత్యాల అర్బన్**



అధ్యాత్మికతను పెంపోందించేందుకు భక్తులు ఆలయాలు సందర్శించి సనాతన ధర్మాన్ని పరిరక్షించాలని అయ్యప్ప గురుస్వామి బండారు లక్ష్మీనారాయణ అన్నారు.జగిత్యాల అయ్యప్ప సేవా సంఘం ట్రస్ట్ సౌజన్యంతో మహాశివరాత్రి పండుగ పురస్కరించుకొని ప్రతి ఏటా బుగ్గారాం కు చెందిన నక్క రాజు నిర్వహించే 24 గంటల స్వరాభిషేకం ఈసారీ అయ్యప్ప దేవాలయంలో నిర్వహించనుండగా దానికి సంబందించిన కరపత్రాన్ని గురువారం లక్ష్మీనారాయణ, పూజారి లక్ష్మీపతి లు ఆవిష్కరంచారు. ఈ సందర్బంగా లక్ష్మీనారాయణ గురుస్వామి, నక్క రాజు లు మాట్లాడుతూ 8వ సారీ చేయబోతున్నా 24 గంటల స్వరాభిషేకం కార్యక్రమం ద్వారా సనాతన ధర్మం అంతరించి పోకుండా కాపాడడమేనని పేర్కొన్నారు. ఈనెల 15 ఉదయం ప్రారంభమై మరుసటి రోజు ఉదయం వరకు అన్నీ రకాల భక్తి పాటలతో 24 గంటలు నిర్వీరామంగా స్వరాభిషేకం కొనసాగుతుందని నక్క రాజు తెలిపారు. కార్యక్రమంలో జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి,ఆధ్యాత్మికపరులు బోయినపెల్లి శ్రీధర్ రావు,చుక్క గంగారెడ్డి,కొండ్ర రాంచంద్రారెడ్డి, మార కైలాసం, కంచి కిషన్, గడ్డం రమేష్, నక్క గశీగారం, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

### గనుల పైన అమ్మవారి విగ్రహాలు

## కావాల్సిన వారికి ఇవ్వడానికి నిర్ణయం

**సూర్య సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ జీడీకే-10,10ఏ గనుల్లో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయిన కారణంగా ఓసీపీ-1 (ఆర్జీ కోల్ మైన్) క్వారీ విస్తరణలో భాగంగా జీడీకే 10వ, 10ఏ గనుల్లో ఉన్న మైసమ్మ అమ్మవారి ఆలయాలను తొలగించవలసి వస్తుందని, కావున మీ యొక్క గ్రామం లో కానీ, ఇతర గనులలో/ ప్రాంతాల్లో కాని అవసరం ఉన్నవారికి ఈ ఆలయాల్లో ఉన్న అమ్మవారి విగ్రహాలు ఇచ్చుటకు నిర్ణయించడం జరిగింది.కావున, అమ్మవారి విగ్రహాలు తీసుకొనుటకు ఆసక్తి గలవారు సెల్ నెంబర్ : 8332974480కు ఫోన్ చేసి మేనేజర్ ని సంప్రదించాలని తెలిపారు.

## ప్రశాంత ఎన్నికల నిర్వహణకు పోలీస్ శాఖ అవగాహన చర్యలు

**సూర్య యైటింక్లయిన్ కాలనీ.**



2026 కార్పొరేషన్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుమార స్వామి నగర్‌లో మోడల్ ప్రవర్తనా నియమావళిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ గోదావరిఖని 2 టౌన్ సీఐ ఎన్. ప్రసాదరావు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో పాటించాల్సిన నియమాలు, నిబంధనలు, అనుమతులు, శాంతిభద్రతల పరిరక్షణ, అక్రమ కార్యకలాపాల నివారణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ప్రజలు ఎన్నికల నియమాలను కచ్చితంగా పాటిస్తూ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.

## 9 లోగా పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకోవాలి

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మున్సిపాలిటీకి జరిగే రెండవ సాధారణ ఎన్నికల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు ఈనెల 9వ తేదీలోగా పోస్టల్ బ్యాలెట్‌ను ఉపయోగించుకోవాలని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్ అన్నారు. గురువారం హుజురాబాద్ మున్సిపాలిటి కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని ఇతర అధికారులతో కలిసి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహిస్తున్న హుజురాబాద్ మున్సిపాలిటీకి సంబంధించిన (30 వార్డులలో ఓటు హక్కు కలిగి ఉండి, వేరే ప్రాంతములో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు ఈనెల ఐదు నుండి తొమ్మిదిలోగా పోస్టల్ బ్యాలెట్ వాడుకోవచ్చని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తు కొరకు ప్రభుత్వ ఉద్యోగులు స్వయంగా హాజరై వారి ఎన్నికల గుర్తింపు కార్డు, వేరే ప్రాంతము నందు ఎన్నికల విధులు కేటాయించిన ఉత్తర్వుల ప్రతులను సమర్పించి దరఖాస్తు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఖర్చుల నియంత్రణ పరిశీలకులు ఎండి. జలాలుద్దీన్ అక్బర్, మున్సిపాలిటీ మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ నాయిని అశ్వినీ గాంధీ, అధికారులు పాల్గొన్నారు.

## 8 నుండి నియోజకవర్గ స్థాయి సిఎం కప్ క్రీడలు

**సూర్య, హుజురాబాద్**

ఈనెల 8,9వ తేదీలలో హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ సిఎం కప్ క్రీడలు నిర్వహించడం జరుగుతుందని హుజురాబాద్ ఎంపీడీవో తూర్పాటి సునీత, ఎంఈఓ బి. శ్రీనివాస్‌లు తెలిపారు. గురువారం హుజురాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో వారు క్రీడల నిర్వహణ పై సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ హుజురాబాద్ మండలం చెల్పూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఈ క్రీడలు నిర్వహించడం జరుగుతుందని, ఈ క్రీడల్లో ఇటీవల జరిగిన పోటీల్లో నియోజకవర్గ స్థాయి కోసం ఎంపికైన వారు పాల్గొంటారని అన్నారు. 8న కబడ్డి, ఖో – ఖో, యోగ, 9 న వాలీబాల్, ఫుట్ బాల్, అథ్లెటిక్స్ నిర్వహిస్తారన్నారు. ఈ సమావేశంలో డిప్యూటి తహశీల్దార్ పి. సాయి కృష్ణ, ఎస్జిఎఫ్ మండల కార్యదర్శి చిరుత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల బార్ అసోసియేషన్ అభివృద్ధికి నిధులు కేటాయిస్తా

### - ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్.

**సూర్య జగిత్యాల**



జగిత్యాల బార్ అసోసియేషన్ కు అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు కోసం కావలసిన నిధులను కేటాయించి అభివృద్ధి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు.జగిత్యాల జిల్లా బార్ అసోసియేషన్ ఆహ్వానం మేరకు గురువారం ఆయన బార్ అసోసియేషన్ ను సందర్శించారు. జిల్లా కోర్టులో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులను కలిసి,కోర్టు ను సందర్శించి బార్ అసోసియేషన్ వినతి మేరకు కోర్టు కు, అసోసియేషన్ కి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పనకు నిధులు మంజూరు చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాచకొండ శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి అందే మారుతి, సీనియర్ న్యాయవాదులు జనార్దన్ రెడ్డి, కొలుగురి దామోదర్ రావు, బండ భాస్కర్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, మహేందర్, సురేందర్ కుమార్, ఇతర న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ

**సూర్య మేడిపల్లి**



మండలంలోని వల్లంపల్లి గ్రామపంచాయతీలో అభివృద్ధి పనులు వేగవంతమయ్యాయి. మండలంలోనే తొలిసారి మంజూరైన మహిళా సమైక్య భవన నిర్మాణానికి గురువారం రోజు అధికారులు, ప్రజా ప్రతినిధులు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం ఎంపీడీవో అంజుమ, ఎం పి ఓ నీరజ, గ్రామ సర్పంచ్ నట్ట భూమేష్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తొర్తి రమ్య, పాలక వర్గ సభ్యులు, పంచాయితీ రాజ్ ఏ ఈ విజయకుమార్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఐకెపిసిసి విద్యాసాగర్, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మహా శివరాత్రి వేడుకలు విజయవంతం చేయాలి

**సూర్య,రాయికల్**

మండలంలోని కొత్తపేట శ్రీ రాజరాజేశ్వర నాగాలయం లో నిర్వహించే శివరాత్రి జాతర ఉత్సవాలపై ఆలయ కమిటీ నిర్వాహకులు,మండల అధికారులతో కలిసి ఆలయ ప్రాంగణంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తహసిల్దార్ నాగార్జున,ఎస్సై సుధీర్ రావు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ముఖ్యంగా తాగునీరు,టాయిలెట్లు,మెడికల్ కిట్లు, బస్సు రవాణా సౌకర్యాలు,అంబులెన్స్ సౌకర్యాలు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని



అన్నారు. అనంతరం ఎస్సై సుధీర్ రావు మాట్లాడుతూ ఉత్సవాలను నిర్ణీత సమయానికే నిర్వహించేలా ఆలయ కమిటీ చర్యలు తీసుకోవాలని అన్నారు. జాతర ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఉత్సవాల్లో అందరూ పోలీసు వారికి సహకరించాలని,జాతర ఉత్సవాలకు ఆటంకం కలిగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొత్తపేట సర్పంచ్ మీసుగు అంజయ్య మాట్లాడుతూ జాతర ఉత్సవాలకు అధికారులతో పాటు గ్రామ ప్రజలందరూ సహకరించి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. అలాగే రాత్రిపూట నడిచే కొత్తపేట – జగిత్యాల బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలని ఆర్టీసీ అధికారి ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సుష్మ,ఆలయ ఈవో విక్రమ్,వైద్యాధికారి సతీష్,ఆర్టీసీ అధికారి రవీందర్,ఆలయ కమిటీ చైర్మన్ దానవేని రాము,డైరెక్టర్లు వెంకట్, సత్తన్న, సత్యనారాయణ, ముత్యం,కొత్తపేట సర్పంచ్ రాజగంగు – అంజయ్య, ఒడ్డెర కాలనీ సర్పంచ్ చంద్రశేఖర్ లతో పాటు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పథకం పేదలకు భరోసా.

**- పత్తికుంటపల్లె సర్పంచ్ జుట్టు శేఖర్.**

**సూర్య,ఇల్లంతకుంట.**



గ్రామంలోనే ఉపాధిని కల్పిస్తూ,గ్రామాభివృద్ధి కోసం చేపడుతున్న ఉపాధిపథకం పనులు పేదలకు ఓ భరోసా అని పత్తికుంట పల్లె సర్పంచ్ జుట్టు శేఖర్ పేర్కొన్నారు. గురువారం మండలంలోనిపత్తికుంటపల్లె గ్రామంలో అమలవుతున్న గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను గ్రామ సర్పంచ్,టెక్నికల్ అసిస్టెంట్ ప్రత్యక్షంగా పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపాధి కూలీలకు అవసరమైన మౌలిక సదుపాయాలు ,పని ప్రదేశంలో కూలీలకు కచ్చితంగా సౌకర్యాలు కల్పించాల్సిందిగా ఫీల్డ్ అసిస్టెంట్ కు సూచించారు. పనులు కూలీలకు పూర్తి స్థాయిలో ఉపయోగపడేలా బాధ్యతగా వ్యవహరించాలని టీఏ పుష్పలత పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి దిశగా చేపడుతున్న ఉపాధి హామీ పనులు సకాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు.

## గన్నేరువరం సీనియర్ జర్నలిస్టు అకాల మరణం

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం మండలంలోని చీమలకుంటపల్లి గ్రామానికి చెందిన విభూతి వీరకుమార్ వయస్సు (53) గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ గురువారం తెల్లవారుజామున అకాల మరణం చెందాడు.. ఉమ్మడి బెజ్జంకి మండలం మరియు గన్నేరువరం మండలానికి జర్నలిస్టుగా విధులు నిర్వహించాడు. ఆంధ్రప్రభ, సూర్య, ప్రజాశక్తి, ఆంధ్రభూమి, వివిధ పత్రికలలో పనిచేసి మంచి గుర్తింపు పొందాడు.. గ్రామంలో రేషన్ డీలర్ గా సేవలందించాడు.. నిరంతరం మండలంలోని ప్రజా సమస్యలపై ప్రజాప్రతినిధుల అధికారుల దృష్టికి తీసుకెళ్లాడు. తన వంతుగా మండల సమస్యల పరిష్కారం కోసం కృషి చేశాడు.. భార్య,ఇద్దరు కుమారులు ఉన్నారు.. వీరకుమార్ ఆత్మకు శాంతి కలగాలని చీమలకుంటపల్లి గ్రామ సర్పంచ్ జంగిటి ప్రకాష్, గన్నేరువరం టియుడబ్ల్యూజె (ఐజేయు) మండల అధ్యక్షుడు మాదరి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బుర్ర రాజ్ కోటి గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎలుక రాజు,మండల మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తెల్ల రవీందర్, సభ్యులు బూట్ల శ్రీనివాస్, బుర్ర కోటేశ్వర్ గౌడ్, తుమ్మ సతీష్,ఇనుకొండ లక్ష్మణ్, డీలర్ల సంఘం మండల అధ్యక్షులు బోడ ప్రతాప్ రెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి చొక్కల శ్రీశైలం, కుసుంబా అంజయ్య, ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబానికి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఎన్నికల నియమావళిని అందరు పాటించాలి

**- ఎన్నికల అబ్జర్వర్ శ్రీనివాస్**

**సూర్య,రాయికల్**



మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని ఎన్నికల జిల్లా అబ్జర్వర్ శ్రీనివాస్ తెలిపారు. రాయికల్ మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఎన్నికల నియమావళిపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే వార్డు అభ్యర్థులు ఎన్నికల్లో 1లక్ష రూపాయల వరకు మాత్రమే ఖర్చు చేయాలని, ఇట్టి ఖర్చులను సైతం నూతన బ్యాంక్ ఖాతా తెరిచి దాని ద్వారానే లావాదేవీలు కొనసాగించాలని సూచించారు. ప్రచారం కోసం వాహన అనుమతి మున్సిపల్ కమిషనర్ నుండి తీసుకోవాలని,అలాగే సౌండ్ సిస్టం అనుమతి కోసం డిఎస్పి అనుమతి తీసుకోవాలని అభ్యర్థులకు సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు,ఎంపీడీవో చిరంజీవి, జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్,అసిస్టెంట్ అబ్జర్వర్ మల్లేశం,వేణుమాధవ్,మున్సిపల్ మేనేజర్ వెంకటి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**- సర్పంచ్ కుంటాల వనజ శ్రీనివాస్**

**సూర్య పెగడపల్లి**



ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సేవలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కుంటాల వనజ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని నంచర్ల గ్రామంలో గురువారం ఆరోగ్య ఉప కేంద్రంలో వివిధ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్ష సమావేశంలో సర్పంచ్ వనజ శ్రీనివాస్, మండల వైద్యాధికారి నరేష్ లతో కలిసి మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రి సేవలను పేద ప్రజలకు అందుబాటులో ఉంచాలని, సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలని అన్నారు. ప్రభుత్వ వైద్య సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆరోగ్య ఉపకేంద్రంలోని ఓపి రిజిస్టర్లు, మందులు రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్ర శ్యాంసుందర్ రెడ్డి, వైద్య సిబ్బంది డాక్టర్ శ్రీలక్ష్మి, సందీప్, జయశీల తదితరులు పాల్గొన్నారు.

## రెండు గ్రామాల్లో పశువైద్య శిబిరాలు

**సూర్య - ఎలిగేడు**



జాతీయ సేవా పథకం (ఎన్ఎస్–ఎస్)లో భాగంగా ముప్పిరి తోట, సుల్తాన్‌పూర్ గ్రామాల్లో గురువారం ప్రత్యేక పశువైద్య శిబిరాలు నిర్వహించినట్లు పశువైద్యాధికారి రూప్సీ తెలిపారు. ఈ శిబిరాల్లో నిపుణులైన పశు వైద్యులచే పశువులకు వైద్య సేవలు అందజేశారు. మొత్తం 77 పశువులకు గర్భకోశ వ్యాధుల నిర్ధారణ, 128 పశువులకు సాధారణ చికిత్సలు, 51 పశువులకు నట్టల నివారణ చికిత్సలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముప్పిరి తోట గ్రామ సర్పంచ్ రామిడి శైలజ, సుల్తాన్‌పూర్ గ్రామ సర్పంచ్ కవ్వంపల్లి బాపయ్య, ఉప సర్పంచ్ రమేష్ రావు, గోపాల మిత్రులు సమ్మయ్య, మల్లేష్, అసిస్టెంట్ శంకర్, పీవీ నరసింహారావు, తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం నిపుణులు, రైతులు, పశువుల పెంపకదారులు పాల్గొన్నారు.

## రైతులు యాసంగి పంట వివరాలను నమోదు చేసుకోవాలి

**- ఏవో సూర్యనారాయణ**

**సూర్య, ఇల్లందకుంట**



రైతులు యాసంగి పంట వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సూర్యనారాయణ ప్రకటన ద్వారా తెలియజేశారు. ఫిబ్రవరి 5 నుండి యాసంగి /రబీ పంటల నమోదు కార్యక్రమం జరుగుతుందని, వరి మొక్కజొన్న మరే ఇతర పంటలు అయినా సరే, మీ సంబంధిత క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓ) లను సంప్రదించి నమోదు చేసుకోవాలన్నారు. బూజునూరు క్లస్టర్ ఏఈఓ మొబైల్ నెంబర్ 9618184943, సిరిసేడు క్లస్టర్ ఏఈఓ మొబైల్ నెంబర్ 9247549629, ఇల్లందకుంట క్లస్టర్ మొబైల్ నెంబర్ 9247549630, మల్యాల క్లస్టర్ మొబైల్ నెంబర్ 99895994804 లను సంప్రదించి పంట వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. అలాగే యూరియా యాప్ బుకింగ్ లో ఏమైనా ఇబ్బందులు ఉన్న లేక మొబైల్ నెంబర్ చేంజ్ గాని మొబైల్ నెంబర్ ఆప్షన్ కొరకు మండల వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించగలరని కోరుచున్నారు.

## మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో ఐబీఎం స్కిల్ బిల్డ్ ఇన్ ఏఐ జనరేటివ్ అను అంశంపై వర్క్ షాప్...

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో ఐబీఎం స్కిల్ బిల్డ్ ఇన్ ఏఐ జనరేటివ్ అంశంపై వర్క్ షాప్ నిర్వహించారు. ఇందులో భాగంగా మెటం ఐటీ సొల్యూషన్స్ సంస్థ యొక్క రిసోర్స్ పర్సన్ విశాల్ మాట్లాడుతూ కళాశాలలో అత్యున్నతమైన సౌకర్యాలు కల్పించబడ్డాయని కొనియాడారు. ఇటువంటి సౌకర్యాలు విద్యార్థులు పూర్తిస్థాయిలో వినియోగించుకోవడం వల్ల వారి భవిష్యత్తు చాలా అత్యున్నతంగా ఉంటుందని కొనియాడారు. ఇందులో భాగంగా కళాశాల చైర్మన్ ఏ.నవీన్ కుమార్ , డైరెక్టర్ నవత , ప్రిన్సిపల్ డాక్టర్ టి శ్రీనివాస్ , అకౌంట్స్ ఆఫీసర్ పి పవన్ కుమార్ , ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ కె. వెంకటేశ్వర్లు, డాక్టర్ ఆడిచర్ల రమేష్, వంశీ రాజ్, రమ్యశ్రీ, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు పట్ల ఓటర్ల కు అవగాహన కల్పించాలి

**సూర్య రాయికల్**



రాయికల్ పట్టణంలో ఓటు హక్కు పట్ల టోటల్ అందరికీ అవగాహన కల్పించాలని మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు తాసిల్దార్ నాగార్జున తెలిపారు రాయికల్ మున్సిపల్ కార్యాలయంలో బూత్ లెవల్ అధికారులు,అంగన్వాడి ఉపాధ్యాయులు, సీఆర్పీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటర్లందరూ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించాలని 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదో ఒక కార్డు తీసుకువచ్చి ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా ఓటర్లకు చైతన్యం కల్పించాలని సూచించారు. ప్రతి ఓటర్కు ఓటర్ స్లిప్పు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ వెంకటి,ఎస్ఓటీలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భూమి పూజ

**సూర్య, గొల్లపల్లి**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామ పంచాయతీ పరిధిలో మహిళా గ్రామ సంఘ భవన నిర్మాణం కోసం సర్పంచ్ కాసరపు భవాని అరవింద్ భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఈ జీ ఎస్ నిధుల ద్వారా 10 లక్షల మంజూరు కావడం జరిగిందన్నారు. గ్రామ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిరవేణి రవి వార్డ్ సభ్యులు బొమ్మెల మధు, బుర్ర తిరుపతి, శ్రీపతుల లత, కాశ్య జామున, ఎండ్రికాయల గంగాధర్ , కోమల్ల హనుమంతు, గ్రామ సంఘాల అధ్యక్షులు, పంచాయతీ కార్యదర్శి నరేష్, కమ్యూనిటీ కో ఆర్డినేటర్ శ్రీనివాస్,వివో ఏ లు నీరజ, జీవన్, మల్లీశ్వరి, ఎఫ్ ఏ మహేందర్ రెడ్డి, టి ఏ రాజేందర్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి గ్రామస్తుల ఆర్థిక సహాయం.

**సూర్య, ఇల్లంతకుంట.**



మండలంలోని రహీంఖాన్ పేట గ్రామానికి చెందిన కుడుముల పరుశు రాం మృతి చెందగా వారి కుటుంబానికి గ్రామస్తులు పోగుచేసి రూ. 28 వేల ఐదువందలు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కముటం సంధ్య రాములు, పంచాయతీ కార్యదర్శి సంధ్య, గడ్డమీది శ్రీనివాస్,కూస రవి, కుశాల్ అంజయ్య, నాగుల సాయి,పెద్ది మారుతి, దొంతి అశోక్, దొంతి రవీందర్, కంకటి ప్రభాకర్, దామ అంజయ్య,కొమ్ము కనకయ్య, రాగుల నరేష్,గాజె కనకయ్య, దొంతి శంకర్,దొంతి స్వామి, కట్ట లచ్చయ్య,సంగెం ఉప్పయ్య, దొంతి కిరణ్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల క్రమబద్ధీకరణ జీవో 25 ను సవరించాలి

## - తపస్ రాష్ట్ర అధ్యక్షులు వొడ్నాల రాజశేఖర్



సూర్య ధర్మారం

ఉపాధ్యాయుల క్రమబద్ధీకరణ జీవో నెంబర్ 25 ను సవరించి ప్రాథమిక స్థాయిలో తరగతికి ఒక ఉపాధ్యాయున్ని ఉండేలా చూడాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వొద్నాల రాజశేఖర్ ప్రభుత్వాన్ని కోరారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలకేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో గురువారం మధ్యాహ్నం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన రాజశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశలో ప్రభుత్వం ఆలోచించి రేషనలైజేషన్ ప్రక్రియలో విద్యార్థుల ఉపాధ్యాయుల నిష్పత్తి తో సంబంధం లేకుండా ప్రాథమిక స్థాయిలో తరగతికి ఒక్క ఉపాధ్యాయుడిని కేటాయించేలా చేసి విద్యార్థుల తల్లిదండ్రులకుప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకం కలిగించి ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావడానికి చర్యలు తీసుకోవాలన్నారు.ఈ దిశలో అడుగులు వేస్తూ ఉపాధ్యాయుల్లో నూతన ఉత్సాహాన్ని కలిగించి ప్రభుత్వ పాఠశాలలకు పూర్వ వైభవం వచ్చేలా కృషి చేయాల్సిందిగా ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. అలాగే పి ఆర్ సి ని వెంటనే ప్రకటించి ఉద్యోగ, ఉపాధ్యాయులకు సహకరించాలని అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్ సమక్షంలో మండలంలోని వివిధ ఉపాధ్యాయ సంఘాలకు చెందిన నాయకులు ఇరవై మంది తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘంలో చేరగా వారికి సభ్యత్వ నమోదు పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో తపస్ ఉపాధ్యాయ సంఘ మండల అధ్యక్షులు గుర్రాల గంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి గడ్డం దశరథ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గుండేవేని జగన్, రాష్ట్ర బాధ్యులు వనపర్తి అంజయ్య, జిల్లా నాయకులు నూతి మల్లన్న, వ్యాల్ల రాజేందర్ రెడ్డి,గంర్రాతి శ్రీలత, జక్కుల శ్రీదేవి,బందారు జలపతి, అడిశర్ల సతీష్ కుమార్,చిదురాల భాగ్యలక్ష్మి, టి.స్వప్న, ఎల్. సిద్దిరాములు, వెంకటేశ్వర్లు,మూల రమాదేవి, జి. ప్రసన్న కుమారి,గుండా ప్రభాకర్, బద్దం ప్రకాష్ రెడ్డి,ముద్దసాని సతీష్, కోట శశి,గుండ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో 'ప్లేడే' రద్దు ప్రతిపాదనపై వస్తున్న ప్రచారం అసత్యం




సూర్య, సెంటినరీ కాలనీ

సింగరేణిలో 'ప్లేడే' రద్దు ప్రతిపాదనపై వస్తున్న ప్రచారం అసత్యమని బిఏంఎస్ ఆర్జీ–3 ఉపాధ్యక్షులు అరుకాల ప్రసాద్ అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత నెల జనవరి 24, 25 తేదీల్లో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి సింగరేణిలో సమీక్ష సమావేశం నిమిత్తం కొత్తగూడెంలో పర్యటించారన్నారు. సింగరేణి సంస్థలో టెండర్ల ప్రక్రియలో జరుగుతున్న అనేక అవకతవకలపై వచ్చిన కథనాలు, అలాగే సింగరేణికి రావలసిన వేల కోట్ల రూపాయల బకాయిలు చెల్లించకపోవడం వల్ల సంస్థ తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటుండటం, దీనివల్ల కార్మికుల భవిష్యత్తు అనిశ్చితంగా మారడం వంటి అంశాలపై సమగ్రంగా సమీక్షించేందుకు కేంద్ర మంత్రి ఈ పర్యటన చేపట్టారన్నారు. ఈ సందర్భంగా వారు కార్మికుల్లో సింగరేణి భవిష్యత్తుపై విశ్వాసాన్ని పెంపొందిస్తూ, సంస్థ మనుగడకు, అభివృద్ధికి అవసరమైన పలు కీలక సూచనలు చేశారు. అయితే ప్లే–డే లను తగ్గించాలన్న, లేదా ఆర్టీసీ––రైల్వే తరహాలో రొటేషన్ విధానంలో పనిచేస్తే ఆర్థిక భారం తగ్గుతుందని వారు ఎక్కడ ప్రస్తావించలేదని స్పష్టంగా తెలియజేస్తున్నాము. మంత్రి కిషన్ రెడ్డి పర్యటనలో భాగంగా పద్మావతి ఖనిని సందర్శించగా ఆ రోజు సుమారు 300 మందికి పైగా కార్మికులు ప్లే–డే అలవెన్సులతో విధులు నిర్వహించిన విషయం కార్మికులు గమనించగలరన్నారు. ఇది ప్లే–డే రద్దు అనే ప్రచారం పూర్తిగా అవాస్తవమని నిరూపిస్తుందన్నారు. మంత్రి కిషన్ రెడ్డి సింగరేణికి రావలసిన సుమారు రూ. 51 వేల కోట్ల బకాయిలను (ప్రధానంగా ట్రాన్స్కో, జెన్కో వంటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంస్థల నుండి) వెంటనే వసూలు చేస్తే, సింగరేణి ఆర్థికంగా బలోపేతం అవుతుందని సూచించారు. అదేవిధంగా, సింగరేణికి శాశ్వత సిఅండ్ఎండి నియామకం, నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి, కార్మికుల సంక్షేమం కోసం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వంటి వైద్య సౌకర్యాలు, రాజకీయ ఒత్తిళ్లకు లోబడి అధికారులు పనిచేయకూడదని, టెండర్లలో పారదర్శకత పాటించాలని, కార్మికులు, కార్మిక సంఘాలు, అధికారులు, డైరెక్టర్లు అందరూ ఒక కుటుంబంలా కలిసి సింగరేణి భవిష్యత్తు కోసం ఐక్యంగా పని చేయాలని స్పష్టంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ–3 బ్రాంచ్ కార్యదర్శి రౌతు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

సూర్య, సెంటినరీ కాలనీ



దేశవ్యాప్తంగా ఈ నెల 12వ తేదీన నిర్వహించే సమ్మెను విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న పిలుపునిచ్చారు. ఆర్జీ–3 డివిజన్ ఓసీపీ–1 ప్రాజెక్ట్ లో కాంట్రాక్టు కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం–2025 విబిజి రాంజీ చట్టం, విత్తన సవరణ బిల్లు, ఎల్ఐసిలో 100 శాతం విదేశీ పెట్టుబడులను అనుమతించడం లాంటి ప్రమాదకర నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ కార్మిక, ప్రజా, రైతు ,వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని కోరుతూ 12వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం మొత్తం పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక సంఘాలు, కార్మిక చట్టాలు లేని దేశంగా మార్చాలని కార్మికులను నిరాయుధలను చేసి పెట్టుబడుదారులు పారిశ్రామికవేత్తలు కార్పొరేటర్లకు అనుగుణంగా మార్పులు తీసుకొచ్చారని అన్నారు. వీరోచితంగా పోరాడి ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడులను తీసుకువస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక కార్పొరేట్ అనుకూల విధానాలను ఉపసంహరించుకునేలా కార్మిక వర్గం ప్రతిఘటనకు పూనుకోవాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ సమ్మె ప్రచార కార్యక్రమంలో ఐఎఫ్టీయూ నాయకులు పి.రమేష్, పి.రాజనర్సు, జి.నర్సయ్య, పి.మొండయ్య, వెంకటస్వామి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సరైన ప్రణాళికతో చదువుతే విజయం సులభమే

సూర్య కోనరావుపేట

కోనరావుపేట మండలం కనగర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల భయాన్ని తొలగించి ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ప్రత్యేక మోటివేషన్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఎదుర్కొనే ఒత్తిడిని ఎలా తగ్గించుకోవాలి, చదువులో ఏ విధమైన ప్రణాళిక అవలంబించాలి అనే అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ విద్యావేత్త, రిటైర్డ్ ఎస్ఆర్ఆర్ కాలేజ్ ప్రిన్సిపల్, మనోవికాస నిపుణులు, లీడ్ ఇండియా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, రసాయన శాస్త్ర పాఠ్యపుస్తక రచయిత, రాష్ట్రపతి అవార్డు గ్రహీత డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. సరైన ప్రణాళికతో, క్రమబద్ధమైన అధ్యయనం చేస్తే విజయం సులభంగా సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. కఠినమైన పాఠ్యాంశాలను భయపడకుండా పునరావృతంగా అభ్యాసం చేయాలని, సాత్విక ఆహారం తీసుకుంటూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. పరీక్షలను జీవితం ముగిసినట్టుగా కాకుండా ఒక దశగా మాత్రమే చూడాలని, ఆత్మవిశ్వాసంతో చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని విద్యార్థులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ గోల్డెన్ శాతవాహన రాజఖీ కోఆర్డినేటర్ మనువాడ శంకర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. వినోద్ కుమార్, ఉపాధ్యాయులు సయీదుద్దీన్, బాల్ రెడ్డి, రాధా కిషన్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# రాయికల్ మండలం ఉపసర్పంచ్‌ల ఫోరమ్ ఎన్నిక

సూర్య,రాయికల్



రాయికల్ మండల ఉపసర్పంచ్‌ల ఫోరమ్ కొత్త కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా, మూగల సంజీవ చారి, ఉపాధ్యక్షులుగా, భూక్యా శంకర్ నాయక్,అల్లెపు గంగాధర్,ప్రధాన కార్యదర్శిగా ఎండీ చంద్ పాషా,కోశాధికారిగా, మధుపాక నారాయణ,సలహాదారులుగా మాలోతు సూర్య,కాయితీ సంజీవ్,అర్మురి లక్ష్మీనారాయణ, గుగ్లవత్ శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులుగా బోడ రాజకుమార్,బానవత్ రవి,కొంపెల్లి ప్రియాంక,అల్లెపు నర్సయ్య,కుర్ర మల్లయ్యలను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ప్రతినిధులు మాట్లాడుతూ ఉపసర్పంచ్‌ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని,మండల స్థాయి అభివృద్ధికి ఐక్యంగా పనిచేస్తామని తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాం పంపిణీ

సూర్య ఎండపల్లి



శేరె మహేష్–జ్యోతి దంపతులు వారి పెండ్లి రోజు సందర్భంగా ఎండపల్లి మండలం చర్లపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలలో చదువుకునే విద్యార్థులకు యూనిఫాం పంపిణి చేశారు. విద్యార్థులందరికీ యూనిఫాం అందజేసి వారి పెండ్లి రోజు వేడుకలను పిల్లలతో జరుపుకున్నారు అనంతరం పిల్లలకు భోజనాలు ఏర్పాటు చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రదాన ఉపాద్యాయులు సత్యం,కర్నకర్ గ్రామ సర్పంచ్,పడిదం మోగిలి, ఉపసర్పంచ్ అలుగం తిరుపతి,వార్డు మెంబరు జెల్ల శ్రీనివాస్, అదే రమన్న, అలుగం శ్రీనివాస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అవగాహనా రాహిత్యంతోనే జీర్ణకోశ సమస్యలు

## - యశోద హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ మెడికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ కిరణ్

సూర్య జగిత్యాల ప్రతినిధి




అవగాహన లేకపోవడం వలననే ప్రజలకు జీర్ణకోశ సమస్యలు అధికమవుతున్నాయని సోమాజిగూడ యశోద ఆసుపత్రి సీనియర్ కన్సల్టెంట్ మెడికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ కిరణ్ పెద్ది అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో గురువారం నిరుపేదలకు సోమాజిగూడ యశోద ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జీర్ణకోశ సమస్యలపై డాక్టర్ కిరణ్ పెద్ది అవగాహన కల్పించారు. జీర్ణకోశ సమస్య ఉన్న రోగులకు కడుపు నొప్పితో మొదలయి కాలేయం వరకు వెళ్తుందన్నారు. ఇలాంటి సమస్య ఉన్న వారికి యశోద ఆసుపత్రి ఆధ్వర్యంలో అదునాతన సాంకేతిక అనుభవజ్ఞులైన నిపుణుల ఆధ్వర్యంలో చికిత్స అందిస్తున్నట్లు వివరించారు. తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల రోగులకు సమగ్ర జీర్ణకోశ సంరక్షణలో సరికొత్త ప్రమాణాలతో సేవలందించామని వివరించారు. ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్ సీనియర్ మేనేజర్ సుధీర్ రెడ్డి, మేనేజర్ హరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి నిత్యవసర వస్తువుల పంపిణీ

సూర్య మేడిపల్లి

మండలంలోని కట్లకుంట గ్రామానికి చెందిన దూదేకుల మసూం కొద్ది రోజుల క్రితం చనిపోగా వారి కుటుంబాన్ని గురువారం రోజు గ్రామంలోని బీసీ సంక్షేమ సంఘం సభ్యులు పరామర్శించి నిత్యావసర వస్తువులను అందించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ శ్రీపతి దామోదర్ మాట్లాడుతూ అందరూ కలిసి సంఘీభావంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు బెజ్జారపు అనిల్, కార్యవర్గ సభ్యులు కట్ట రమేష్, మాదాసు రవి, ఎలిగేటి అంజయ్య, వద్ద పెద్ద రాజన్న, గాజోజి హనుమంత ఆచారి, శ్రీరాముల విజయ్, పిప్పెర అశోక్, మరిపెల్లి సత్తయ్య, సజ్జు, దూదేకుల సంఘం పెద్దమనుషులు మొహమ్మద్, రహీం, నౌశిక్, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.



# ప్రభుత్వానికి మద్దతు ఇచ్చే అభ్యర్థులను గెలిపించాలి.

**- సీనియర్ నాయకులకు అండగా ఉంటా వారికి తగు న్యాయం చేస్తా**

**- జగిత్యాల పట్టణం లో 8వేల నూతన రేషన్ కార్డులు మంజూరు.- ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల**

మున్సిపల్ ఎన్నికలలో ప్రభుత్వంతో కలిసి పనిచేసే వారినే గెలిపించాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రజలను కోరారు. గురువారం ఆయనజగిత్యాల పట్టణ 1,2,14,36వ వార్డులలో కౌన్సిలర్ అభ్యర్థులు కుసరి అనిల్ ,బద్దం లత జగన్ మోహన్ రెడ్డి,బాలే లత శంకర్ ,కోరే జయ గంగమల్లు లకు మద్దతుగా ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల అభివృద్ధి కోసం ప్రభుత్వం తో కలిసి పనిచేస్తున్నానని, జగిత్యాల పట్టణానికి 62.5 కోట్లు మంజూరు తో అన్ని వార్డుల్లో అభివృద్ధి



పనులు జరుగుతున్నాయన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు తో సొంతింటి కల సాకారం అయిందని ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని, పట్టణంలో 8 కొత్త రేషన్ కార్డులను మంజూరు చేశామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్నసీనియర్ నాయకులకు అండగా ఉంటానని, వారికి తగు న్యాయం చేస్తానన్నారు. ప్రభుత్వంవిద్య వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని, ధర్మపురి రోడ్డులో గంగపుత్రులకు వెండింగ్ జోన్ ఏర్పాటు చేస్తానన్నారు. కుల మతాలకు అతీతంగా జగిత్యాల పట్టణ ప్రజల సంక్షేమం అభివృద్ధి కి కృషి చేస్తున్నాను అన్నారు. తనకు పదవులు ముఖ్యం కాదనీ, పనులు చేసి జగిత్యాల ప్రజల అభివృద్ధి ముఖ్యం అన్నారు ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు, ప్రజలు, యూత్ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ స్థాయి పర్యవేక్షణ -సహాయ కమిటీ సమావేశం

**- అంగన్వాడి కేంద్రంలో ఏ ఎల్ ఎం సి ఏర్పాటు - చైర్ పర్సన్ గా సర్పంచ్**

**సూర్య - ఎలిగేడు**

ఎలిగేడు మండలంలోని ర్యాకల్ దేవ్ పల్లి గ్రామంలోని గురువారం అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి స్థాయి పర్యవేక్షణ, సహాయ కమిటీ (ఏఎల్ఎంసీ) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఎల్ఎంసీ కమిటీ ఏర్పాటు అంశంపై చర్చించడంతో పాటు ఆరోగ్య లక్ష్మి కార్యక్రమం గురించి సభ్యులకు అవగాహన కల్పించారు. అలాగే కొత్త కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులందరూ ప్రతి నెల జరిగే ఏఎల్ఎంసీ సమావేశాలకు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. అంగన్వాడి కేంద్రంలో ప్రతి నెల గర్భిణీ మహిళలు,



బాలింతలు, అలాగే 0--5 సంవత్సరాల లోపు పిల్లలకు బరువు, ఎత్తు, జబ్బ కొలతలు తీసి ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించాలనే అంశంపై చర్చించారు. సమావేశంలో తీసుకున్న తీర్మానం ప్రకారం డెలివరీ అయిన బాలింతలకు ఒక నెల పాటు ఇంటికి భోజనం అందించేలా కమిటీ ద్వారా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. కొత్తగా ఏర్పాటు చేసిన ఏఎల్ఎంసీ కమిటీలో గ్రామ సర్పంచ్‌ను చైర్‌పర్సన్‌గా ఎన్నుకున్నారు. ప్రతి నెల కమిటీ సమావేశాలు నిర్వహించి సభ్యులందరూ పాల్గొనాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మద్దెల రమాదేవి--సంపత్, ఉప సర్పంచ్ బోడిగ శివకృష్ణ గౌడ్, పంచాయతీ సెక్రెటరీ హరిబాబు, అంగన్వాడి సూపర్వైజర్ సూర్యకళ, అంగన్వాడి టీచర్ ఓదేశ్వరి, ఆశ వర్కర్లు, ఆయాలు, తల్లులు, వారి పిల్లలు, గర్భిణీ స్త్రీలు ,గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

## విద్యార్థులకు మట్టి ఆరోగ్య ప్రాధాన్యత పై అవగాహన

**సూర్య పెగడపల్లి**

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో గురువారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు మట్టి ఆరోగ్య ప్రాధాన్యత పై



అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులకు వ్యవసాయం పట్ల ఆసక్తి పెరిగేందుకు ఈ అవగాహన సదస్సు తోడ్పడుతుందని అన్నారు. మట్టి నమూనాలను ఎలా సేకరించాలి అనే అంశాలపై ప్రదర్శన ద్వారా వివరించారు. మట్టిలో పోషకాలు సమతుల్యంగా ఉండటం వల్ల పంటల దిగుబడి పెరుగుతుందని, రసాయన ఎరువులను సమతుల్యంగా వినియోగించాల్సిన అవసరాన్ని వివరించారు. సేంద్రీయ ఎరువుల వినియోగం, పంటల మార్పిడి ప్రాధాన్యతపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి, ఏఈఓ లు అక్షయ్, పవన్ సైన్స్ టీచర్ మధు తదితరులు పాల్గొన్నారు.

## 20వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి మాసుల ప్రవీణ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి

**- కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు..**

**సూర్య మెట్‌పల్లి:-**

పట్టణంలోని 20 వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి మాసుల ప్రవీణ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. గురువారం 20 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాసుల ప్రవీణ్



ప్రచారం నిర్వహించారు. జువ్వాడి నర్సింగరావు,ఆకుల లింగరెడ్డి ప్రచారంలో పాల్గొని అధికార పార్టీ అభ్యర్థి మాసుల ప్రవీణ్ చేతి గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించి అన్ని విధాల లబ్ది పొందాలని మధ్యతరగతి కుటుంబానికి తోడుగా నిలిచే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాలని కోరారు వారితోపాటు ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ

**సూర్య,రాయికల్**

మండలం లోని మైతాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సౌకర్యం కొరకు నూతనంగా మంజూరైన ఒక్కో యూనిట్ 2 లక్షల చొప్పున రెండు యూనిట్లు



కలిపి 4 లక్షల నిధుల తో బాల బాలికలకు వేర్వేరు మూత్రశాలల నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ తలారి నాగమణి రాజేష్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ ప్రణయ్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ గోపి రాజరెడ్డి,వార్డ్ సభ్యులు బొమ్మెన లక్ష్మీ బాబు,బూస గంగామల్లయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వేణు,ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రంను ఏర్పాటు చేయాలి

**- తాసిల్దార్ కు వినతి పత్రం అందజేత**

**సూర్య,ముస్తాబాద్**

ముస్తాబాద్ మండలం సేవాలాల్ తండాలో వడ్ల కొనుగోలు కేంద్రం(ఐకేపి) ఏర్పాటు చేయాలని మండల తహసీల్దార్కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వడ్ల కొనుగోలు కేంద్రం లేకపోవడం వల్ల,పండించిన పంటను దూర ప్రాంతాలకు తరలించడానికి రవాణా ఖర్చు లు భారమవుతున్నాయి. అలాగే దళారుల చేతిలో మోసపోయే ప్రమాదం ఉందని,తండాలోని 161 సర్వే నంబర్ లో గల ప్రభుత్వ భూమిలో ప్రభుత్వం ద్వారా నిర్ణయించిన మద్దతు ధరతో వడ్లను కొనుగోలు చేసేందుకు ఒక కేంద్రాన్ని వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. సర్పంచ్ భూక్యా సరిత రవి,ఉపసర్పంచ్ కట్ల వేణు,లకావత్ శ్రీనునాయక్, ఏఎంసి డైరెక్టర్ మునియా నాయక్, తదితరులు అందజేశారు.



## పలు అభివృద్ధి పనులను పూర్తి చేయాలని ముఖ్యమంత్రిని కోరిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్.

**సూర్య జగిత్యాల**

జగిత్యాల మున్సిపల్ పరిధిలో చాలా కాలంగా పెండింగ్లో ఉన్న యావర్ రోడ్డు విస్తరణ, ఇతర అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతూ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ముఖ్యమంత్రికి



వినతిపత్రం అందించారు. కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం గూమ్లాపూర్ గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన-ప్రగతి బాట బహిరంగ సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన ఎమ్మెల్యే జగిత్యాల అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి జగిత్యాల అభివృద్ధిపై కీలక హామీలు ఇచ్చారు. సభలో ప్రసంగించిన సీఎం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మున్సిపాలిటీ అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు అందజేశారని తెలిపారు. జగిత్యాల యావర్ రోడ్డు విస్తరణకు వినతి అందిందని, ఆ రోడ్డును తప్పకుండా విస్తరిస్తామని హామీ ఇచ్చారు. వాలంటరీ ల్యాండ్‌లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్,కేంద్రీయ విద్యాలయం ,మినీ స్టేడియం ఏర్పాటు ప్రతిపాదనను అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి జగిత్యాల ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు

## కాంగ్రెస్ గెలిస్తేనే అభివృద్ధి

**- వి. ప్రణవ్ బాబు**

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ద్వారా నిధులు వస్తాయని, కాంగ్రెస్ ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని హుజురాబాద్ నియోజకవర్గం



కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. గురువారం రాత్రి హుజురాబాద్ మామిండ్లవాడ సెంటర్ లో కార్నర్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత ప్రభుత్వ హయాంలో హుజురాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి చెందలేదని, కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన తర్వాత హుజురాబాద్ అభివృద్ధి కోసం సిఎం రేవంత్ రెడ్డి నిధులు ఇవ్వడం వల్ల అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఆయన అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన కౌన్సిలర్లను గెలిపిస్తే హుజురాబాద్ మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చేయిస్తానని ఆయన అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, సన్నబియ్యం, రేషన్ కార్డులు, ఉచిత కరెంటు, ఇలా అనేక పథకాలను ప్రవేశపెట్టిందని, ఇందిరమ్మ ఇండ్ల ద్వారా నిరుపేదలకు ఇండ్లు కట్టించిందని అన్నారు. అభివృద్ధి చేసే వాడిని గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి. ఖాలిక్ హుస్సేన్, అలీశీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత క్రీడా దుస్తులు పంపిణీ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి మండలం మూలసాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కమల ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం ఉచితంగా క్రీడా దుస్తులు పంపిణీ



చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన డీఈవో జి శారద మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడాల్లో రాణించాలని సూచించారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలలో ఉన్నత విద్యావంతులు, సుశిక్షితులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని, ప్రభుత్వం అన్ని రకాలైన మౌలిక సదుపాయాలను కల్పించి, అందిస్తున్న ఉచిత విద్యను ప్రజలు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్స్, మధ్యాహ్న భోజనానికి నిత్యావసర సరుకులు, వంద శాతం హాజరున్న పిల్లలకు బహుమతులను కమల ఫౌండేషన్ అధ్యక్షుడు, పాఠశాల ఆంగ్లోపాధ్యాయుడు సాదుల వెంకటేశ్వర్లు సమకూర్చగా డీఈవో శారద, ఏఎంవో డాక్టర్ పి.ఎం. షేక్ చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సర్దార్ అబ్దుల్ హైజావీద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దెబ్బట రాములు, కూకట్ల తిరుపతి, లోకిని సదానందం, అంకతి సంజీవ్, మానుపాటి రాజయ్య, బాదం జ్యోతి, గర్రెపల్లి రమ, జూపాక రజిత, కాంపెల్లి కొమురయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడ నైపుణ్యంను వెలికితీసేందుకే ఆటల పోటీలు

## - ఎంపిడిఓ వై. శశికళ - గాలిపల్లి లో ముగిసిన సిఎం కప్ క్రీడలు

**సూర్య, ఇల్లంతకుంట**

పల్లేల నుండీ ప్రపంచస్థాయి విజేతలకై మండల, నియోజకవర్గ స్థాయిలో క్రీడలో నైపుణ్యంను వెలికితీసెందుకే సిఎం కప్ 2025-26 కు గాను ప్రభుత్వం క్రీడలు నిర్వహించిందని ఎంపిడిఓ వై.శశికళ పేర్కొన్నారు.మండలం లోని గాలిపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం నిర్వహించిన సిఎం కప్ 2025-26 క్రీడ పోటీలు రెండు రోజులుగా కొనసాగి శుక్రవారంతో ముగిశాయి.ఈ సందర్భంగా ముగింపు సమావేశం జరిగింది.కబడ్డీ లో ప్రథమ స్థానంలో గాలిపల్లి, ద్వితీయ స్థానంలో ఇల్లంతకుంటలు నిలిచాయి. ఖోఖో బాలుర



విభాగంలో ప్రథమ రేపాక, ఇల్లంతకుంట ద్వితీయ, బాలికల విభాగంలో ప్రథమ గాలిపల్లి, ద్వితీయ కందికట్కూరు, ఇల్లంతకుంటలు, వాలీబాల్ లో బాలుర విభాగంలో ప్రథమ కందికట్కూరు, ద్వితీయ గాలిపల్లి, బాలికల విభాగంలో ప్రథమ గాలిపల్లి, ద్వితీయ ఇల్లంతకుంట జట్లు నిలిచాయి. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను నియోజక వర్గ,జిల్లా స్థాయికి పంపబడునని పిడి లు సంపత్ రావు,సానా బాబు లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బద్దం శేఖర్ రెడ్డి,ఎం ఇ ఓ సి హెచ్ శ్రీనివాస్ గౌడ్,ప్రధానోపాధ్యాయులు మేకల పావని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బట్టు పద్మ శ్రీనివాస్, ఉప సర్పంచ్ రావుల శ్రీకాంత్ గౌడ్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వార్డు సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జెసిబి, ట్రాక్టర్, డ్రైవర్స్ రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

**సూర్య ఓదెల**

ఓదెల మండలం పోత్కపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో సోమవారం ఎస్సై దీకొండ రమేష్ ఆధ్వర్యంలో జెసిబి, ట్రాక్టర్, డ్రైవర్స్ కు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన జెసిబి, ట్రాక్టర్, డ్రైవర్స్ కు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలపై కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల కారణంగా అనేక మంది అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారని, వాటిని తగ్గించడంలో వాహనదారుల పాత్ర కీలకమన్నారు. మద్యం సేవించి వాహనం నడపకూడదని, ఓవర్ లోడింగ్ చేయరాదని, వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని చెప్పారు.అలాగే వేగ నియంత్రణ, సిగ్నల్ నియమాల పాటింపు వంటి అంశాలపై విపులంగా వివరించారు. చిన్నపాటి నిర్లక్ష్యమే పెద్ద ప్రమాదానికి దారితీస్తుందని హెచ్చరించారు. రోడ్డు భద్రతపై అవగాహన పెంచుకుంటే ప్రమాదాలను చాలా వరకు నివారించవచ్చన్నారు.పొలాలకు నాట్లు వేసే సమయంలో కేజీ వీల్స్ కాకుండా రోటవేటర్ వాడాలని కేజీ వీల్స్ వాడడం వలన రహదారులు చెడిపోతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జెసిబి, ట్రాక్టర్, డ్రైవర్స్ చురుకుగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తామని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, జెసిబి, ట్రాక్టర్, డ్రైవర్స్ పాల్గొన్నారు.

## ఉచిత విద్యుత్ ఎడిట్ ఆప్షన్ ను సద్వినియోగం చేసుకోవాలి

### - నర్మాల సర్పంచ్ రాజబోయిన అర్చన -ఆంజనేయులు

**సూర్య గంభీరావుపేట**



గృహ జ్యోతి ఉచిత విద్యుత్ మీటర్ ఆన్లైన్లో పేర్లు తప్పు ఉంటే సవరించేందుకు ఎడిట్ ఆప్షన్ ను సద్వినియోగం చేసుకోవాలని నర్మాల గ్రామ సర్పంచ్ రాజబోయిన అర్చన-ఆంజనేయులు తెలిపారు. ఉచిత విధ్యుత్ మీటర్ ల పేర్లు ఆన్ లైన్ లో తప్పులు ఉంటే మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ఎడిట్ ఆప్షన్ తో సరి చేస్తున్నారని ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ సూచించారు.

## వంతడుపులలో పశు వైద్య శిభిరం

**సూర్య, ఇల్లంతకుంట**



మండలంలోని వంతడుపుల గ్రామంలో డిఎల్ డిఏ ఆధ్వర్యంలో పాడి పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ వైద్య శిభిరాన్ని గాలిపల్లి పశు వైద్యాధికారిణి లు డా. ఇందిరా తెలిపారు.డా. పూర్ణచంద్రిక కూడా పాల్గొని సుమారు 80 పశువులకు చికిత్స అందించి,ఉచితంగా మందుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లావణ్య రవి, ఉపసర్పంచ్ గంగా చారి, డైరీ ప్రెసిడెంట్ మధుసూదన్ రెడ్డి, సూపర్వైజర్ రాములు, గోపాలమిత్రలు రంజాన్, రైతులు పాల్గొన్నారు.

## సబ్సిడీ వ్యవసాయ పనిముట్ల పంపిణీ

**సూర్య పెగడపల్లి**



మండలంలోని రైతులకు సబ్సిడీ వ్యవసాయ పనిముట్లను గురువారం రైతు వేదికలో లబ్ధిదారులకు మార్కెట్ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ తో కలిసి పంపిణీ చేశారు. వ్యవసాయ యాంత్రీకరణ ఉపమిషన్ కింద 2025--26 సంవత్సరానికి ఫార్మ్ మెకనైజేషన్ పథకం ద్వారా రైతులకు ఆధునిక వ్యవసాయ యంత్రాలు సబ్సిడీపై లబ్ధిదారులకు 2 రోటావేటర్లు, 2 కల్టివేటర్లు,పంపిణీ సందర్భంగా మాట్లాడుతూ ఈ యంత్రాల ద్వారా భూమి సిద్ధం, పనులు వేగంగా పూర్తవుతాయని,వ్యవసాయ ఖర్చులు తగ్గి, శ్రమ ఆదా, పంటల దిగుబడికి యంత్రాలు సహాయపడతాయని అన్నారు.రైతులు శాస్త్రీయ పద్ధతులను అవలంబించాలని అధికారులు సూచించారు.ఇలాంటి పథకాల ద్వారా రైతుల ఆదాయం పెరగడం లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఒరగల అరుణ శ్రీనివాస్ బతకపల్లి సర్పంచ్ ముంజ మహేశ్వరి మధుకర్, ఏడు మోట్లపల్లి సర్పంచ్ మ్యాక శ్రీవాణి సుధాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ కస్తూరి పద్మ మల్లేశం రజిత, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల తనిఖీ

### - ఏసిపి మడత రమేష్, ఇన్స్పెక్టర్ ప్రసాదరావు

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**



కార్పొరేషన్ ఎలక్షన్స్-2026ను దృష్టిలో ఉంచుకుని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గోదావరిఖని సబ్ డివిజన్ అధికారి ఏసిపి మడత రమేష్ గోదావరిఖని 2 టౌన్ ఇన్స్పెక్టర్ ఎన్. ప్రసాదరావు పరిశీలించారు.ఈ సందర్భంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాల ఏర్పాటు, బందోబస్తు, ఎన్నికల నిర్వహణ విధానం, లా అండ్ ఆర్డర్ అంశాలపై సమగ్రంగా చర్చించారు.

## ఓదెల మండలంలో ముగిసిన సీఎం కప్ పోటీలు

**సూర్య ఓదెల**



ఓదెల మండలంలో సీఎం కప్ పోటీలు గురువారం రోజుతో ముగిసాయి. ఇందులో కబడ్డీ ,కోకో, వాలీబాల్ గేమ్స్ అథ్లెటిక్స్ నిర్వహించారు. క్రీడా పోటీలను ఎంపీడీవో ఎంఆర్ఓ ఎంఈఓ స్థానిక ఎస్సై పర్యవేక్షించారు. ఇందులో భాగంగా క్రీడాకారులందరికి భోజనము ఏర్పాట్లు చేశారు. ఇందులో ఎంపికైన క్రీడాకారులు కాన్స్టెన్సీ స్థాయిలో పాల్గొనడం జరుగుతుందని, ఓదెల మండలం యొక్క పేరు ప్రఖ్యాతలను కాన్స్టెన్సీ స్థాయిలో తీసుకురావాలని ఎంపీడీవో ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోఓదెల మండలం ఫిజికల్ డైరెక్టర్స్ కనగర్తి పాఠశాలలో ఉన్నటువంటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు ఆన్లైన్ నమోద్ లో సంతృప్తి

### - జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత

**సూర్య సారంగాపూర్**



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వైద్య సిబ్బంది ఆన్లైన్ నమోదులో పట్ల జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత సంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం సారంగా పూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రోజు ఆసుప త్రిలో వైద్య సేవలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో నమోదు చేయడ ంలో ఆరోగ్య సిబ్బంది పని తీరును అభినందించారు.అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రికార్డ్స్ పరిశీలించారు. లాబ్ సేవలు,ఫార్మసీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత ను మండల వైద్యాధికారి రాధారెడ్డి శాలువ కప్పి సన్మాని ంచారు.దుబ్బరాజన్న ఆలయంలో మహాశివరాత్రి జాతర సందర్భంగా వైద్య సేవల గురించి జిల్లా ఎన్ సి డి అధికారి రాజేందర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ రాధారెడ్డి,డిపిఓ రవీందర్, డీపీఎచ్ఎన్ జ్యోతి,సి ఎచ్ఓ కుద్దుసు,నర్సింగ్ అధికారి హెప్సీ, దామోదర్, సూపర్వైజర్ కిషోర్,తార భారతి,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ముడిపాలతో విలువ ఆధారిత ఉత్పత్తులుగా మార్చడం ద్వారా మరింత ఆర్థిక అభివృద్ధి

### - మైక్రో ఎంటర్ప్రైజ్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో మహిళలకు శిక్షణ

**సూర్య పెగడపల్లి**



మైక్రో ఎంటర్ప్రైజ్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ద్వారా ముడి పాల నుండి విలువ ఆధారిత ఉత్పత్తులుగా మార్చడం ద్వారా మహిళా రైతులు మరింత ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చని యూనివర్సిటీ వెటర్నరీ డాక్టర్ సతీష్ కుమార్ తెలిపారు.గురువారం నాబార్డ్ వారి సౌజన్యంతో జనవికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లాలోని పెగడపల్లి మండలంలో గల రాజారాంపల్లి గ్రామంలోని పొన్నగుట్ట మల్లికార్జున స్వామి డెయిరీ రైతు ఉత్పత్తిదారుల సంఘంలోని 30మంది మహిళ రైతులకు డెయిరీ మేనేజ్మెంట్,డైరీ ప్రాసెసింగ్ పాల ద్వారా విలువ ఆధారిత ఉత్పత్తులను తయారీ విధానాలను వెటర్నరీ యూనివర్సిటీ నుండి విచ్చేసిన డాక్టర్ సతీష్ కుమార్,పాలకోవా, పన్నీరు నెయ్యి కోవా బాసుంది కలకంద లస్సీ సదాకోవా గులాబ్ జామ్ మొదలైన వాటిని నేర్పించారు.అలాగే డాక్టర్ పురుషోత్తం మాట్లాడుతూ రైతులకు పశువుల యజమాన్య పద్ధతులను,దాన పశుపోషణ పశుగ్రాసాలలో బౌవర్సికాలు ఏకవర్సికాలు పప్పు జాతి,కాయ జాతి గ్రాసాల గురించి వివరించారు.వీటిలో ఏంటి సూపర్ నేపియర్ బీఎన్హెచ్ 11పూలే గున్వంత్ హైబ్రిడ్ నేపియర్ రెడ్ నేపియర్ బుల్లెట్ నేపియర్ తైవాన్ గ్రాస్ ఇవి బౌవార్షిక కాయ జాతి గ్రాసాల గురించి తెలిపారు.పప్పు జాతి గ్రాసాలు ఎడ్జ్ లోషన్ అలసంద, పిల్లి పెసర,లూసర్ దర్నీ,అవిషా వీటిని ఏక వార్షిక పప్పు జాతి పశుగ్రాసాలు ఉపయోగించడం ద్వారా పశువులలో పాల ఉత్పత్తి పెంచడంతోపాటు పశువుల ఆరోగ్యంగా ఉంటాయని తెలిపారు.వీటి ద్వారా ఫ్యాట్ కూడా ఎక్కువగా వస్తుందని,ఉత్పత్తి వ్యయం తగ్గుతుందని వివరించారు.జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యదర్శి పెండ్లి సంపత్ కుమార్ మాట్లాడుతూ ముడి పాలధార విలువ ఆధారిత ఉత్పత్తులుగా తయారుచేసి బయటి మార్కెట్లో పొన్నగుట్ట డైరీ ఎఫ్పీ ఓ ద్వారా మార్కెటింగ్ చేయడంతోపాటు వాటికి బ్రాండింగ్ ప్యాకింగ్ కూడా ఉండాలని,అలాగే ఫస్సయ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు.ఉత్పత్తులను క్వాలిటీగా మంచి నాణ్యత ప్రమాణాలతో తయారీ విధానాలను ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా ఎక్స్పర్ట్స్ వివరించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ రజితతోపాటు జనవికాస కోఆర్డినేటర్ రాజు పొన్నగుట్ట పిఓ చైర్మన్,బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు వీరితో పాటు 30మంది స్వశక్తి మహిళలు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి మహోత్సవ కరపత్రం ఆవిష్కరణ

## - మృత్యుంజయ మహాదేవాలయంలో ఘనంగా వేడుకలు

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్.ఎం.డి కాలనీలోని శ్రీ మృత్యుంజయ మహాదేవాలయం-గిరిజా గోశాల ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహాశివరాత్రి మహోత్సవ కరపత్రాన్ని దేవాలయ ముఖ్య సలహాదారులు, గిరిజా గోశాల వ్యవస్థాపక చైర్మన్, శృంగేరి పీఠ ఆశీస్సులతో పేరుగాంచిన బ్రహ్మశ్రీ పురాణం మహేశ్వర శర్మ గారు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫిబ్రవరి 15, 2026 (ఆదివారం) మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 4 గంటలకు సుప్రభాతం, ప్రాతఃకాల



పూజలు, ఉదయం 5 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అభిషేకములు నిర్వహించబడతాయని తెలిపారు. సాయంత్రం 6 గంటలకు ప్రదోషకాల పూజలు, సర్వదర్శనం, 6:30 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు భస్మాభిషేకం నిర్వహించనున్నట్లు తెలిపారు. రాత్రి 10 గంటల నుండి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, లింగోద్భవ కాల నిశీ మహాపూజ, అర్ధరాత్రి 12 గంటలకు మహాహారతి, బిల్వదళ సమర్పణ భక్తులచే జరగనున్నట్లు వివరించారు. అలాగే ఫిబ్రవరి 18, 2026 (బుధవారం) ఉదయం 11 గంటల నుండి శ్రీ గిరిజా మృత్యుంజయ మహాదేవుల కళ్యాణ మహోత్సవం బ్రహ్మశ్రీ పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ, మధ్యాహ్నం 1:30 గంటల నుండి మహా అన్నప్రసాద వితరణ జరుగుతుందని పేర్కొన్నారు. ఈ మహోత్సవాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గిరిజా మృత్యుంజయ మహాదేవుని అనుగ్రహానికి పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

# సిరిసిల్లలో జోరుగా మున్సిపల్ ప్రచారం

## - ఓటరు దేవుళ్లను ప్రసన్నం చేసుకునే పనిలో అభ్యర్థులు

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంతో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ప్రధాన పార్టీల అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా సర్వశక్తులూ ఒడ్డుతున్నారు. ఇంటింటి ప్రచారంతో వీధులన్నీ సందడిగా మారాయి. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అభ్యర్థులు కాళ్లు వేళ్ల పడుతూ, తాము చేయబోయే అభివృద్ధిని వివరిస్తూ ముందుకు సాగుతున్నారు.

**- ప్రచారంలో దూసుకుపోతున్న మాజీ మున్సిపల్ చైర్మన్ జిందం కళా చక్రపాణి**

పట్టణంలోని 3వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి, మాజీ మున్సిపల్ చైర్మన్ జిందం కళా చక్రపాణి తన అనుచర గణంతో భారీ ఎత్తున ప్రచారం నిర్వహిస్తున్నారు. గత పదేళ్లలో కేటీఆర్ మార్గదర్శకత్వంలో సిరిసిల్లలో జరిగిన అభివృద్ధిని ఆమె ప్రజలకు వివరిస్తున్నారు. తనకు మరోసారి అవకాశం ఇస్తే వార్డులోని పెండింగ్ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రచారంలో ఆమెకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ప్రచారంలో భాగంగా ప్రతి ఓటరు తన ఓటు నీకేం అంటూ ఆశీర్వదిస్తున్నారని ఆమె వెల్లడించారు. మరోసారి వార్డులో సత్తా చాటుతానని జిందం కళా చక్రపాణి ధీమా వ్యక్తం చేశారు.

**- కాంగ్రెస్ ఎన్నికల కార్యాలయాల ప్రారంభం**

వార్డుల్లో పట్టు సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా ముందుకు వెళ్తోంది. ఇందులో భాగంగా 35వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి దుబాల వెంకటేశం ఎన్నికల కార్యాలయాన్ని పార్టీ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ తో కలిసి ప్రారంభించారు. ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలని వారు పిలుపునిచ్చారు. పట్టణంలోని 30వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దుంపేటి లాస్య కార్యాలయాన్ని కూడా కేకే మహేందర్ రెడ్డి ప్రారంభించి, ఆమెను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

**- బీజేపీ అభ్యర్థి హామీల వర్షం**

30వ వార్డులో బీజేపీ అభ్యర్థి కర్నే హరీష తన కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. తాను గెలిస్తే స్వంత ఖర్చులతో వార్డు ప్రజలకు మెరుగైన విద్యా, వైద్య వసతులు కల్పిస్తానని హామీ ఇచ్చారు. కమలం గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. విద్యావేత్తగా యువ నాయకురాలుగా ప్రజల కష్ట సుఖాల్లో కలిసి ఉంటానని వార్డు ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతానని ఆమె ప్రకటించారు.

# కలియుగ దైవం సైకత శిల్ప ప్రతిష్టారాధన

**- వాస్తూ పండితులు శ్రీ నంబి వేణుగోపాలా చార్యచే ప్రారంభం**

**- నెల రోజుల పాటు భక్తులకు దర్శనమివ్వనున్న వెంకటేశ్వరా స్వామి**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి 20 అడుగుల సైకత ఇసుక శిల్ప ప్రతిష్టారాధన కార్యక్రమాన్ని గురువారం ప్రముఖ జ్యోతి, వాస్తు శాస్త్ర పండితులు శ్రీ నంబి వేణుగోపాలా చార్య కౌశిక పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు నెల రోజుల పాటు దర్శనం కోసం అందుబాటులోకి తీసుకొచ్చారు. నేటి నుండి మార్చి 5 వరకు జగిత్యాల జిల్లా కేంద్రంలో ని ఎగ్జిభిషన్ గ్రౌండ్ లో నెలకొల్పిన సైకత ఇసుక శిల్ప వెంకటేశ్వర స్వామి ఆరాధన కార్యక్రమాన్ని నిర్వాహకులు వేముల ఉమారాణి, కొండ్ర రమాదేవి ల ఆధ్వర్యంలో రూపాకల్పన చేయగా గురువారం నుండి భక్తులు దర్శనం చేసుకొనున్నారు. కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్.రమణ సైకత శిల్ప ప్రతిష్టఆరాధన ప్రారంభ పూజ కార్యక్రమంలో పాల్గొనగా ప్రముఖులు ఎల్. చంద్రశేఖర్, ఎన్నం కిషన్ రెడ్డి, చీటీ శ్రీనివాస్ రావు, సిరిసిల్ల వేణుగోపాల్, బెజ్జంకి సంపూర్ణ చారి, పాంపట్టి రవీందర్, గాజుల మహేష్, సత్యం, రేపల్లె హరికృష్ణ, ప్రసాద్, మహేష్, తదితరులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# ఊపిరితిత్తుల వ్యాధితో ఆటో డ్రైవర్ మృతి

**- ఆదుకున్న గ్రామస్తులు, బస్టాండ్ యూత్**

**సూర్య వీణవంక**



వీణవంక మండలం ఎలబాక గ్రామానికి చెందిన పిల్లి కుమార్ (19) అనే యువకుడు ఊపిరితిత్తుల సమస్యతో పోరాడుతూ 11 రోజుల క్రితం కన్నుమూయడం ఆ గ్రామంలో విషాదాన్ని నింపింది. ఆరు సంవత్సరాల క్రితమే తండ్రి శ్రీనివాస్‌ను కోల్పోయిన ఆ కుటుంబానికి కుమారే పెద్ద దిక్కుగా మారి, ఆటో నడుపుతూ తల్లికి చేదోడువాదోడుగా ఉండేవాడు. కుమారుని ప్రాణాలు కాపాడుకోవడానికి ఆ తల్లి తన శక్తికి మించి సుమారు 8 లక్షల రూపాయల వరకు ఖర్చు చేసింది. అయినప్పటికీ ఫలితం దక్కలేదు. ఈ దీన స్థితిని చూసి చలించిన ఎలబాక గ్రామ పెద్దలు, బస్టాండ్ యూత్ సభ్యులు, మిత్రులు మానవత్వంతో ముందుకు వచ్చారు. పిల్లి రవి యాదవ్ (సిఐటియు) గ్రూపులలో చేసిన విన్నపానికి స్పందించి, గూగుల్ పే, ఫోన్ పే ద్వారా విరాళాలు సేకరించారు. మొత్తంగా సేకరించిన రూ. 66,000 బాధిత కుటుంబానికి అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా తమను ఆదుకున్న గ్రామ పెద్దలకు, యువతకు, ప్రతి ఒక్క దాతకు ఆ కుటుంబ సభ్యులు రవి యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తండ్రీ, కొడుకులను కోల్పోయి వీధిన పడ్డ ఆ నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం కూడా ఆర్థికంగా ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

# డాక్టర్ విజేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రి శ్రీధర్‌బాబు

**- సీఈఏ నిబంధనలు సరళతరం చేయాలని ఐఎంఏ విజ్ఞప్తి**

**సూర్య కరీంనగర్**



రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు గురువారం కరీంనగర్‌లోని డాక్టర్ ఎడవల్లి విజేందర్ రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ విజేందర్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబుతో తనకున్న దశాబ్దాల అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. గత 40 ఏళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రజలు ఆదరిస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కిషన్ మాట్లాడుతూ.. క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ (సీఈఏ) నిబంధనలను సరళతరం చేయాలని మంత్రికి విన్నవించారు. ఐఎంఏ జిల్లా అధ్యక్షురాలు ఆకుల శైలజ మాట్లాడుతూ.. కరీంనగర్‌లోని ప్రైవేటు ఆసుపత్రుల అనుమతులు ఏడాది కాలంగా పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే పరిష్కరించాలని కోరారు. తానా ప్రెసిడెంట్ డాక్టర్ నరేష్ మాట్లాడుతూ ఐఎంఏ భవన నిర్మాణం కోసం కొత్త స్థలాన్ని కేటాయించాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. నగరంలో మున్సిపాలిటీ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, త్వరలోనే డంపింగ్ యార్డును తరలించి డాక్టర్లకు, ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి, డాక్టర్ ఎల్. రామ్ రెడ్డి, డాక్టర్ జగన్ మోహన్ రావు, డాక్టర్ రామ్ కిరణ్, డాక్టర్ మహేష్ బాబు, డాక్టర్ నీలిమ, డాక్టర్ మోహన్ రెడ్డి, డాక్టర్ శ్రీలత రెడ్డి, డాక్టర్ నాయుడు, డాక్టర్ లక్ష్మణ్ కుమార్, డాక్టర్ రాజేందర్, డాక్టర్ రాజేశ్వర్, డాక్టర్ రమాదేవి, డాక్టర్ ఝాన్సీ, డాక్టర్ గీతారెడ్డి, డాక్టర్ రమేష్, డాక్టర్ శివకుమార్, డాక్టర్ సతీష్, డాక్టర్ సహాయ్ తదితరులు పాల్గొన్నారు.

# పలువురు బిజెపి నాయకులు బిఆర్ఎస్‌లో చేరిక

**సూర్య హుజురాబాద్.**

హుజురాబాద్ మున్సిపాలిటీ 11వ వార్డు, 8వ వార్డులకు చెందిన బీజేపీ నాయకులు మాజీ సర్పంచ్ పల్లె వీరయ్య, దండ దిలీప్ రెడ్డి తో పలువురు బిజెపి నాయకులు గురువారం రాత్రి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బి ఆర్ ఎస్ అభ్యర్థుల విజయం కోసం వారు కృషి చేస్తామని అన్నారు. చేరిన వారిలో నాయకులు సురేష్, నరేష్, బుర్ర కుమార్, మల్లారెడ్డి లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇంచార్జ్ భూపతి రెడ్డి, కొలిపాక శ్రీనివాస్, బండ శ్రీనివాస్, కొండల్ రెడ్డి పాల్గొన్నారు



# పలు సబ్ స్టేషన్‌లో విద్యుత్ అంతరాయం

**సూర్య బోయినపల్లి**

నేడు శుక్రవారం రోజున 33 కేవి వట్టేముల ఫీడెర్ మరమ్మత్తులు ఉన్నందున బోయినపల్లి మండలంలోని మల్కాపూర్, కోరేం, స్థంభం పల్లీ విద్యుత్ సబ్ స్టేషన్‌లో పరిధిలో గల గ్రామాలకు మల్కపూర్, తడగొండ, అనంత పల్లీ, నల్లగోండ, తిప్పయిపల్లి, కోరెం, బూరుగుపల్లి, దుండ్రపల్లి,స్థంభంపల్లీ, గుండన్నపల్లి గల గ్రామాల్లో ఉదయం 10 గంటల నుండి మధ్యహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపవేయడం జరుగుతుంది. వినియోగదారులు సహకరించగలరు విద్యుత్ శాఖ ఏఈ ప్రశాంత్ తెలిపారు.

# బిఆర్ఎస్ ఇంటింటా ప్రచారం

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల పట్టణంలోని 21వ వార్డులో బిఆర్ఎస్ ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. సిరిసిల్ల పట్టణంలోని 21వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి ఎలుక వెంకన్న వారి అనుచరులతో భారీ సంఖ్యలో గడపగడపకు వెళ్లి తమకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. వారు మాట్లాడుతూ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తామని, వార్డు ప్రజలందరికీ నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు.